# మై జర్నీ

తూళ్ల దేవేందర్ గౌడ్

నా మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో, నా వ్యక్తిగత జీవితంలోనూ జరిగిన కొన్ని సంఘటనల సంకలనం 'మై జర్నీ'. చిన్నతనం నుంచి అలవాటైన ప్రకృతి ఆరాధన, పుస్తక పఠనం నా జీవితాన్ని, ఆలోచనా విధానాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయి. తొలినాళ్లల్లో మతపరమైన గ్రంథాల పట్ల ఆసక్తి ఉండేది. ఆ తర్వాత సామాజిక, రాజకీయ గ్రంథాల వైపు నా దృష్టి మళ్లింది. అలాగే, ప్రపంచంలోని అనేక దేశాలను పర్యటించే అవకాశం నాకు లభించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల భిన్న సంస్కృతులు, జీవనశైలి, ఆలోచనా విధానం, వ్యవస్థల పనితీరు, వివిధ ప్రాంతాలలో వివిధ దృక్కోణాలలో అభివృద్ధికి ఇస్తున్న నిర్వచనాలు.. మొదలైన అంశాలను లోతుగా పరిశీలించగలిగాను. సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యం గలిగి, ఆర్థిక అంతరాలు గలిగిన భారతదేశ సమాజంలో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం తదుపరి దేశ భవిష్యత్ ముఖచిత్రం ఏవిధంగా ఉండగలదో నా అనుభవంలో స్పష్టంగా గోచరమవుతున్నది. భావి తరాలకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో నా ఆలోచనల్ని ఈ పుస్తకంలో పంచుకున్నాను.







# మై జర్నీ

తూళ్ల దేవేందర్ గౌడ్



# అంకితం

సమాజ శ్రేయస్సు కొరకు అన్ని రంగాలలో మంచి మార్పులు తెచ్చేందుకై..
ఎన్నో అవాంతరాలను, అడ్డంకులను ఎదుర్కొంటూ ముందుకుసాగి భావితరాలకు
స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన మహానుభావులకు.. ఈ పుస్తకం అంకితం.

– టి. దేవేందర్‌గౌడ్





### నేను ప్రత్యక్షంగా చూడగలిగిన దైవాలు...

ప్రకృతిలోని సమస్త జీవకోటికి ప్రాణాధారంగా నిలుస్తున్న సూర్య భగవానుడు మరియు నాకు జన్మనిచ్చి ఎంతో ప్రేమతో పెంచి పెద్ద చేసిన నా తల్లిదండ్రులు.



# అంశాలు


- మనసులో మాట
- ఆత్మీయ సందేశాలు
- బాల్యం – కుటుంబం – వేడుకలు
- రాజకీయ ప్రస్థానం

  ప్రజా జీవితంలో తొలి అడుగు

  జడ్పీ ఛైర్మన్‌గా అభివృద్ధికి అంకురార్పణ – జడ్పీ ఛైర్మన్ల కన్వీనర్‌గా..

  క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు – పరిపాలనా సంస్కరణలు

  తెలుగుదేశం పార్టీ సంస్థాగత వ్యవహారాలలో ప్రధాన భూమిక

  ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతగా ప్రజా ఉద్యమాలు – పోరాటాలు

  రాజకీయ అనివార్యత – ప్రజాభీష్టానికి అనుగుణంగా కలిన నిర్ణయాలు

  రాజ్యసభ సభ్యునిగా

  దేశాధినేతలు, ప్రముఖ వ్యక్తులతో..

  సామాజిక కార్యక్రమాలలో మమేకం

  మతం – ఆధ్యాత్మికత

- నా మాట

# మనసులో మాట



“మై జర్నీ” నా జీవితంలో జరిగిన కొన్ని ఘట్టాల సంకలనం మాత్రమే తప్ప జీవితచరిత్ర కాదు. జీవితచరిత్ర రాయడానికి ఇంకా సమయం ఉంది. నా బాల్యం నుండి ఇప్పటివరకు నా జీవితంలో జరిగిన కొన్ని ముఖ్యమైన ఘట్టాలు, సంఘటనలు కొన్ని ఫోటోల రూపంలో ఉన్నాయి. జీవితచరిత్ర రాసేలోపు ‘పిక్టోరియల్ బయోగ్రఫీ’ (ఛాయాచిత్రాలతో ఆత్మకథ) గా ఓ పుస్తకాన్ని వెలువరిస్తే భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుందని నా సన్నిహితులు, శ్రేయోభిలాషులు చేసిన సూచనలతో చేసిన ప్రయత్నం ‘మై జర్నీ’ గా మీ ముందుకు తెచ్చాము.

నా నేపథ్యం, నేను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆటంకాలు.. ముఖ్యంగా రాజకీయాల్లోకి వచ్చాక జరిగిన ప్రయాణం మొదలైన విశేషాలను అందరితో పంచుకోవాలన్నదే నా ఉద్దేశం. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గ్రామానికి చెందిన ఓ సామాన్య మధ్యతరగతి కుటుంబం నాది. నా తల్లిదండ్రులు అమాయకులు. కష్టపడి తమ బిడ్డల్ని పైకి తేవాలనే తపన తప్ప మరొక లోకం ఎరుగని వారు. ఆనాటి సామాజిక వాతావరణంలో వారెన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం నేను కళ్ళారా చూశాను. ప్రాథమిక విద్యనవలంబించడమే కష్టమైన రోజుల్లో.. మా చదువుల కొరకు సొంత ఊరు వదిలి మా తల్లిదండ్రులు ఆయా చోట్లకు ‘మకాం’ మార్చాల్సి వచ్చింది. ఆర్థికపరమైన ఇబ్బందులు పెద్దగా ఎదుర్కోనప్పటికీ బాల్యం మొదలుకొని భిన్న దశల్లో నేను అనేక సామాజిక అడ్డంకుల్ని, అవరోధాల్ని, అన్యాయాలను ఎదుర్కొన్నాను. వివిధ మనస్తత్వాలు కలిగిన వ్యక్తులు నాకు తారసపడ్డారు. అలాగే, నా చుట్టూ ఉన్న సమాజంలో కొన్ని వర్గాల ప్రజలు తాము చేయని తప్పులకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి నేను చలించిపోయిన సందర్భాలెన్నో ఉన్నాయి.

నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించడానికి బలీయమైన కారణాలు ఎన్నో దోహదం చేశాయి. నిజానికి, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే నన్ను ఆలోచింపజేసిన సంఘటనలు చాలానే జరిగాయి. చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న అన్యాయాలను చూసినప్పుడు.. వాటిని మౌనంగా భరించడం ఇష్టంలేక.. కొందరు వేసిన చిక్కుముడులను మనమే విప్పాలని, తోటివారికి ఆసరాగా నిలిచి వారికి న్యాయం జరిగేందుకు నావంతు కృషి చేయాలని, సామాన్య పేదప్రజల అభివృద్ధికి అవరోధంగా నిలిచిన మూఢ

విశ్వాసాలను పారద్రోలాలన్న పట్టుదల నాలో పెరిగింది. సమాజంలోని అన్ని అవకాశాలను కొందరే తన్నుకుపోతూ, అందర్నీ శాసిస్తున్న శక్తులను ధైర్యంగా ప్రశ్నించడాన్ని అలవాటు చేసుకోగలిగాను. భారతసమాజంలో 'కులం' పోషించే కీలకపాత్ర, సమాజాభివృద్ధికి కులం ఏవిధంగా అవరోధంగా నిలుస్తున్నదో క్రమేపీ నాకు అర్థం అయింది. అన్ని రంగాల్లో ప్రజాస్వామ్యం వెల్లివిరిస్తేనే అభివృద్ధి సజావుగా సాగగలదన్న వాస్తవం కూడా నాకు బోధపడింది. ఆ తర్వాత రాజకీయాలలో ప్రవేశించే అవకాశం లభించినప్పుడు తమ శక్తి సామర్థ్యాలను తక్కువ చేసుకుంటూ తమ నిజమైన శక్తిని విస్మరిస్తున్న వర్గాలకు నాయకత్వం అందించాలని, అందరికీ సమాన అవకాశాలు అందించగల మెరుగైన సమ సమాజ నిర్మాణం జరగాలని తపన పడ్డాను. చదువైనా, మరొక అవకాశమైనా అందరికీ అందుబాటులోకి రావాలని, స్వాతంత్ర్య ఫలాలు అందరికీ చెందాలన్న అభిప్రాయం నాలో బలంగా నాటుకుపోయింది. ఆ సమయంలోనే నందమూరి తారకరామారావుగారు ఉన్నత ఆశయాలతో స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి అందులో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఆయన ప్రోత్సాహంతో, ప్రజల మద్దతుతో జడ్పీ ఛైర్మన్ కాగలిగాను. ఆ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రి కావడం జరిగింది. ఆనాడు, ఎన్టీ రామారావు గారికి చేదోడువాదోడుగా ఉండి ఆయన నేతృత్వంలో తెలంగాణ సమాజానికి, మెజార్టీ ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్న పలు వ్యవస్థల ప్రక్షాళనకు నాంది పలకడం, అనేక ప్రభుత్వ నిర్ణయాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలుపంచుకోవడం జరిగింది.

చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన క్యాబినెట్‌లో కీలకమైన రెవెన్యూ, హెూం శాఖలను నిర్వహించాను. నాకొచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోగలిగాను. అధికారాన్ని ప్రజాసమస్యల పరిష్కారం కొరకే ఉపయోగించాను. నా జీవన ప్రయాణంలో ఆనాటి పరిస్థితుల దృష్ట్యా అనివార్యంగా కొన్ని వ్యాపార, రాజకీయ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అయితే, ఏ వ్యాపారమైనా, ఏ రాజకీయ కార్యక్రమమైనా అది సమాజహితానికి మేలు చేయదని గ్రహించగానే వాటిని దూరంగా ఉంచాను. ప్రారంభం నుంచే సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఓ కొత్త ఒరవడి సృష్టించడానికి కృషి చేశాను. ఏ బాధ్యత అప్పగించినా దానిని చిత్తశుద్ధితో నిర్వర్తించడం వల్లనే వాటిపై నాదైన ముద్ర వేయగలిగానని విశ్లేషకులు, విమర్శకులు అంటుంటారు. అయితే, ప్రశంసలకు, విమర్శలకు అతీతంగా ప్రజల అవసరాలను తెలుసుకుంటూ.. వారి అభిప్రాయాలను గౌరవిస్తూ అందుకు అనుగుణంగా నా వ్యవహారశైలిని, లక్ష్యాలను సవరించుకుంటూ పనిచేశాను. ఆ క్రమంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా ఎక్కడా రాజీపడలేదు. 2008లో తెలంగాణ ప్రాంతంలో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కొన్ని అంశాలపై ప్రజలు తీవ్రంగా స్పందించే పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలోనే నేను సుదీర్ఘ పాదయాత్ర చేశాను. వెళ్లిన ప్రతీచోటా ఈ ప్రాంతానికి వివక్ష జరుగుతోందన్న ఆగ్రహం ప్రజల్లో కనపడింది. 'తెలంగాణ' ఓ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేనే న్యాయం జరుగుతుందన్న భావన మెజార్టీ ప్రజల్లో వ్యక్తం కావడాన్ని గమనించాను. అంతిమంగా ప్రజలు కోరుకున్నదే జరిగింది.

ఈ ప్రాంతానికి సంబంధించి చరిత్రలో సజీవ సాక్ష్యాలుగా నిలిచే వివిధ చారిత్రక ఘట్టాలలో నేనూ ఒక భాగస్వామిని కనుక వాటిని ప్రజలతో పంచుకోవాలనుకుంటున్నాను. నా రాజకీయ జీవితంలో జడ్పీచైర్మన్‌గా, మంత్రిగా, శాసనసభలో ప్రధాన ప్రతిపక్షపార్టీ ఉపనేతగా, రాజ్యసభ సభ్యునిగా వివిధ సందర్భాలలో ప్రజలతో మమేకం కావడం, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం; ప్రజలతో, అధికారులతో కలవడం, వివిధ అంశాలపై చర్చించడం నిరంతర ప్రక్రియగా సాగింది. అలాగే, అధికారికంగా, అనధికారికంగా అనేక దేశాల్లో పర్యటించిన అనుభవాలు అక్కడి ఆర్థిక, సామాజిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాల్లో పాల్గొన్న ఉదంతాలున్నాయి. మూడున్నర దశాబ్దాలకు పైబడిన నా రాజకీయ జీవితంలో ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచే అనేక సంఘటనలు జరిగాయి. సమాజాన్ని మెరుగుపర్చడంలో సర్పంచ్‌స్థాయి నేతల నుంచి దేశాధినేతలు వెలిబుచ్చిన అభిప్రాయాలలో కొన్నింటిని స్వీకరించాను. వారివారి జీవితానుభవాల నుంచి నేనెంతో నేర్చుకొన్నాను. కొందరి అవగాహనారాహిత్యం, స్వార్థం, మితిమీరిన దురాశ వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వారి వల్ల దేశం సంక్షోభపరిస్థితులను ఎదుర్కొంటోంది. అయితే, వాటిని పరిష్కరించుకునే అవకాశం లేకపోలేదు. మంచి, చెడుల విచక్షణతో ప్రజాబాహుళ్యానికి మేలు చేసే కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది.

చిన్నతనం నుంచి అలవడిన పుస్తకపఠనం నా ఆలోచనలను ఎప్పటికప్పుడు పదును పెట్టడానికి ఉపయోగపడింది. దేశ పరిస్థితులతోపాటు వివిధ దేశాల చరిత్రలు, విప్లవాలు, సంఘర్షణలు, ఆర్థిక, సామాజిక స్థితిగతులు మొదలైన అంశాలను అనేక పుస్తకాలు, మత గ్రంథాల ద్వారా తెలుసుకోవడం, తులనాత్మకంగా

మై జర్నీ







విశ్లేషించుకోవడం అలవాటైంది. ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా 'అప్‌డేట్' కాగలుగుతారు. మానవ పరిణామ క్రమంలో 'మార్పు' ఒక్కటే శాశ్వతం అన్నది విశ్వవ్యాపితంగా రుజువు అవుతున్న సత్యం. మార్పును ఎవ్వరూ అడ్డుకోలేరు. మార్పును కోరుకోవాలి, ఆహ్వానించాలి. నేను చిత్తశుద్ధితో అంతరాత్మసాక్షిగా ఆ ప్రయత్నమే చేశాను. మానవ సమాజ మనుగడకు ఆధారమైన కుటుంబ వ్యవస్థ, సంఘ వ్యవస్థ, రాజ్య వ్యవస్థలు సజావుగా నడుస్తూ.. కొన్ని వర్గాలు సృష్టించుకున్న కుల, మత, లింగ వివక్షలేని సమ సమాజం ఏర్పడాలని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నా జీవితంలో అండగా నిలిచిన నా తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రజలకు నేను కృతజ్ఞుణ్ణి.




మీ

(టి. దేవేందర్ గౌడ్)









## శ్రీ ప్రణబ్ ముఖర్జీ

राष्ट्रपति
भारत गणतंत्र
PRESIDENT
REPUBLIC OF INDIA

March 15, 2017

Dear Shri Devender Goud,

On the occasion of your birthday on 18.03.2017, I send my warm greetings and good wishes to you. May you be blessed with good health and happiness.

With regards,

Yours sincerely,

(Pranab Mukherjee)

Shri Devender Goud T.
MP (Rajya Sabha)
15, Balwant Rai Mehta Lane
Kasturba Gandhi Marg
New Delhi – 110 001.



## శ్రీ నరేంద్ర మోదీ

प्रधान मंत्री

Prime Minister

**MESSAGE**

I am happy that a coffee table book is being released to mark the completion of thirty years of Shri T Devender Goud in public life.

Congratulations to Shri T Devender Goud on this momentous occasion. Three decades in public life is a noteworthy feat.

Shri T Devender Goud's long political career has seen him take on various roles and responsibilities, starting from the district level and thereafter in state and national politics. He has always been at the forefront of serving people.

My best wishes on the launch of the book and to Shri T Devender Goud. May he continue to serve people with the same diligence and hardwork.

**(Narendra Modi)**

New Delhi
21 March, 2017

**Shri T Devender Goud**
MP, Rajya Sabha
#15, Balwant Rai Mehta Lane
KG Marg
New Delhi - 110001



## శ్రీ వెంకయ్య నాయుడు

एम. वेंकैया नायडु
**M. VENKAIAH NAIDU**



शहरी विकास,
आवास और शहरी गरीबी उपशमन एवं
सूचना एवं प्रसारण मंत्री
भारत सरकार
MINISTER OF URBAN DEVELOPMENT,
HOUSING & URBAN POVERTY ALLEVIATION
AND INFORMATION AND BROADCASTING
GOVERNMENT OF INDIA

2nd February, 2017

**MESSAGE**

I am happy to note that a pictorial biography of Sri T. Devender Goud is being brought out on the occasion of his birthday on 18th March, 2017 to mark his 30 years career in politics.


Thirty years in active public life, a long journey committed to the service of people and the nation, is, indeed an occasion to celebrate. I have known Sri Devender Goud for a very long time as a personal friend and successful politician. His political career, as I recollect, started in 1988 from Zilla Parishad's chairmanship of Ranga Reddy district. From there on, there was no looking back and he went on to become MLA thrice, Minister for nearly a decade in the erstwhile state of Andhra Pradesh and now a Member of Parliament (Rajya Sabha). He has risen to where he is now by dint of and sheer hard work and strong commitment to serve the people.

I am sure Sri Goud will continue to serve the country for a long time to come. I pray for his good health and strength to engage himself in active public life and in service of the nation.

Mnaidu

(M. VENKAIAH NAIDU)

Office:- Room No. 104-C, Nirman Bhawan, New Delhi-110108; Phone: 011-23061166, 23061162, 23062089 (Fax)
Residence:- 30, Dr. APJ Abdul Kalam Road, New Delhi-110011; Phone: 011-23019387, 23019388 (Telefax)




## శ్రీ నారా చంద్రబాబునాయుడు

NARA CHANDRABABU NAIDU

AMARAVATHI

CHIEF MINISTER
ANDHRA PRADESH



### MESSAGE


I convey my heartiest congratulations to you, as you celebrate 30 years of a political career by releasing this book on your birthday.

Your political career covers a wide range of subjects, as you have served as Minister for three different portfolios, the Ministries of Backward Classes Welfare, Prohibition & Excise, Revenue & Rehabilitation and Home and Cinematography.

After getting elected to the Rajya Sabha, you have also served as Member of 12 different Committees. From Defence, Welfare, Home Affairs, Railways and Ethics to Water Conservation and Management, you have worked extensively in a variety of causes to help develop the state.

On this special occasion, I wish you great success, good health and prosperity to your family.

(NARA CHANDRA BABU NAIDU)



## శ్రీ హమీద్ అన్సారీ

उप-राष्ट्रपति, भारत

VICE-PRESIDENT OF INDIA

**MESSAGE**

I am happy to know that a pictorial biography of Hon'ble Shri T. Devender Goud, Member of Parliament is being published to mark his thirty years in public life.

In his long political innings Shri Goud has held prominent positions in national and regional politics. As a social activist he has taken immense interest in the empowerment of poor and downtrodden sections of the society. His continuing popularity is a testament to his leadership abilities and the deep connection he shares with the people.

I wish Shri T. Devender Goud good health and many more years in active public life.

(M. HAMID ANSARI)

New Delhi

06th February, 2017



## శ్రీమతి సుమిత్ర మహాజన్

अध्यक्ष, लोक सभा
SPEAKER, LOK SABHA

### MESSAGE

I am happy to know that a Coffee Table Book/Pictorial Biography is being brought out to highlight the life and work done by Shri T. Devender Goud, Member (Rajya Sabha) during his 30 years of active social and political career.

Shri Goud has made untiring efforts to serve and fulfill the people's aspirations at every level. His journey from Zilla Parishad to Member, Andhra Pradesh Legislative Assembly and then serving as a Minister in the State Govt. has been notable. On being elected to Rajya Sabha, he has proved his prowess through his active participation and diligence.

I congratulate him and extend my greetings on publication of "The Coffee Table Book/Pictorial Biography".

I wish him success in his future endeavours.

**(SUMITRA MAHAJAN)**



## శ్రీ పిజె కురియెన్

प्रो. पी. जे. कुरियन
Prof. P. J. Kurien

31, संसद भवन, नई दिल्ली
31, Parliament House, New Delhi
दूरभाष / Tel.: 23017371, 23034686
फैक्स / Fax : 23012559

उप सभापति, राज्य सभा
Deputy Chairman, Rajya Sabha

*13th March, 2017*

*Dear Shri Devender Goud*

*Please accept my heartiest congratulations and felicitations on your Birthday on 18th March, 2017.*

*May the God Almighty bestow upon you good health, long life and many more years of distinguished service to the people and the nation.*

*With warm regards,*


Best Regards.

*Yours sincerely,*

*(P.J. Kurien)*

*Shri Devender Goud. T.*
*Member of Parliament (RS)*
*15, Balwant Rai Mehta Lane*
*Kasturba Gandhi Marg*
*New Delhi*

Delhi Resi.: 14, Akbar Road, New Delhi-110 011 Ph.: 23010375, 23015377 Fax: 23013346
Kerala Resi.: Pallathu House, P.O. Puthuthodu, Vennikulam, Distt. Pathanamthitta, Kerala-689544 Ph.: 0468-2700008, 2700659 Telefax
E-mail: prof.pjkurien@yahoo.com



## శ్రీ రాజ్‌నాథ్ సింగ్

राजनाथ सिंह
RAJNATH SINGH

गृह मंत्री
भारत
नई दिल्ली-110001
HOME MINISTER
INDIA
NEW DELHI-110001

21 FEB 2017

**Dear Shri Goud ji,**

I am indeed delighted to know that you have completed three memorable decades in your political career. I appreciate the various positions you have held in your long span and I am sure you must have derived rich experience out of this.

I am happy to note that on the joyous occasion of your birthday on 18th March, you propose to publish a Coffee Table Book/Pictorial Biography, highlighting your achievements of these years.

I am confident this book will be truly inspiring and I convey my best wishes to you on your birthday and wish you a long and healthy life.

**With regards,**

Yours sincerely

20.02.17

**(Rajnath Singh)**

**Shri T. Devender Goud,**
Member of Parliament (Rajya Sabha),
No. 15, Balwant Rai Mehta Lane,
K.G. Marg,
**New Delhi-110001.**



శ్రీమతి వసుంధరా రాజే

VASUNDHARA RAJE

CHIEF MINISTER RAJASTHAN

CM/Rajasthan/2017
Jaipur, 7th March

Dear Shri Goud

I am glad to know that on completion of 30 years in politics you are bringing out a Pictorial Biography cum Coffee Table Book.

I hope that the publication shall be informative and shall carry vivid snapshots of the different phases of your life as a social worker and politician.

With Best Wishes,

Yours sincerely,

(Vasundhara Raje)

**Shri T. Devender Goud,**
Hon'ble MP, Rajya Sabha,
#8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad,
Telangana – 500 034



శ్రీ వి. నారాయణస్వామి

**V. NARAYANASAMY**
CHIEF MINISTER
GOVERNMENT OF PUDUCHERRY

MESSAGE

Date: 15.02.2017

I am happy to know that Shri T. Devender Goud, M.P. (Rajya Sabha) of Andhra Pradesh has completed 30 years of his political career. Being a veteran leader of Telugu Desam Party, he served the people of Andhra Pradesh right from his entry into politics. He started his career as President, Zilla Parishad and his services towards the poor and needy people, made him to win the assembly elections continuously. He is an able leader and held many key portfolios in the Andhra Pradesh Assembly. He was the one among the leaders who had contributed significantly towards the formation of the Telangana State. He worked hard for the formation of Telangana State through non-violent agitations and he is a popular leader among the students of Osmania University. His long experience, knowledge and dedicated service to the down trodden people have made him to become a member in many Parliamentary teams.

I wish him a long life and convey my best wishes for his continued social and political services for the welfare of the people of India.

With warm regards,

(V. NARAYANASAMY)



శ్రీ పినరయ్ విజయన్



శ్రీ తావార్‌చంద్ గెహ్లాట్

**PINARAYI VIJAYAN**
CHIEF MINISTER

GOVERNMENT OF KERALA

Secretariat
Thiruvananthapuram-695 001

D.O. No. 149/17/CM dated 17.02.2017

Dear Shri. Devender Goud Garu,

I am happy to know that you are bringing out a Coffee Table Book/ Pictorial Biography on the occasion of your birthday on 18th March, 2017.

I extend my birthday wishes to you and to the pictorial biography which is being brought out to mark this occasion.

Yours sincerely,

(PINARAYI VIJAYAN)

**Shri. T. Devender Goud, M.P,**
Leader, Telugu Desam Party in Rajya Sabha,
# 15, Balwant Rai Mehta Lane, KG Marg,
New Delhi - 110 001.

Tel: (0471) 2333812 & 2333682 Fax: (0471) 2333489 e-mail : chiefminister@kerala.gov.in
website : www.keralacm.gov.in

थावरचन्द गेहलोत
**THAAWARCHAND GEHLOT**
सामाजिक न्याय और अधिकारिता मंत्री
भारत सरकार
MINISTER OF
SOCIAL JUSTICE AND EMPOWERMENT
GOVERNMENT OF INDIA

कार्यालय: 202, सी विंग, शास्त्री भवन,
नई दिल्ली–110115
Office : 202, 'C' Wing, Shastri Bhawan,
New Delhi-110115
Tel. : 011-23381001, 23381390, Fax : 011-23381902
E-mail : min-sje@nic.in
दूरभाष: 011-23381001, 23381390, फैक्स: 011-23381902
ई-मेल: min-sje@nic.in

47 V
18/2/17

**Dear Shri T.Devender Goud ji,**

I acknowledge receipt of your letter dated 31.1.2017. I am happy to know that you are bringing out a coffee table book/pictorial biography on your 30 years political career on the occasion of your Birthday on 18th March, 2017.

Please accept my best wishes on this auspicious occasion and your efforts in bringing out this Biography. I hope this will motivate the younger generation in treading the path of service to the society at large. I send my good wishes to you for a long, healthy and purposeful life dedicated in the service of the nation.


With regards,

Yours sincerely,

17-2-17

(Thaawarchand Gehlot)

**Shri T.Devender Goud,**
MP (Rajya Sabha)
15, Balwant Rai Mehta Lane,
K.G.Marg,
New Delhi – 110001.



## శ్రీ బండారు దత్తాత్రేయ

बंडारू दत्तात्रेय
BANDARU DATTATREYA

श्रम एवं रोजगार राज्य मंत्री
(स्वतंत्र प्रभार)
भारत सरकार
श्रम शक्ति भवन, नई दिल्ली-110119
MINISTER OF STATE
(INDEPENDENT CHARGE)
LABOUR & EMPLOYMENT
GOVERNMENT OF INDIA
SHRAM SHAKTI BHAWAN
NEW DELHI - 110119

***MESSAGE***

I am pleased to know that a "Coffee Table Book/Pictorial Biography" of your 30 years' political career is being brought out on the occasion of your birthday on 18th March, 2017.

I express my best wishes on the occasion of your birthday and also wish you for successful bringing out of the Book.

***(Bandaru Dattatraya)***



## శ్రీ వినోద్ థావ్డే

**Vinod Tawde**
Minister
School Education, Higher and Technical Education, Minorities Development and Wakf, Sports and Youth Welfare, Cultural Affairs, Marathi Bhasha

18th March, 2017

To,
**Hon'ble Devender Goud T.,**

Each Birthday enriches our wealth of knowledge, experience and life Birthdays are occasions where one reflects upon the life lived thus far, while graciously accepting the gifts and blessings from the well wishers. It's a celebration of life and the world around us and how we can make a difference by being in it.

We would like to wish you on this wonderful day and pray that you continue with the good work and keep enlightening the lives of people around you as you have come to enlighten yours.

Have a great day and a gratifying year ahead.

Warm regards,

**(Vinod Tawde)**
**9821053178**

108, 1st Floor, Annex Building, Mantralaya, Mumbai - 400 032. Tel. / Fax : 022 - 22027174 / 22029742
www.vinodtawde.com vinodtawdeminister@gmail.com /tawdevinod



శ్రీ సీతారాం ఏచూరి



శ్రీ శరద్ యాదవ్

## Communist Party of India (Marxist)
## Central Committee

February 16, 2017

**Hearty Congratulations**

My hearty congratulations to Shri T. Devender Goud Garu on the occasion of his completion of 30 years in politics, for serving the people in various capacities. My double congratulations for the fact that this commemoration of his political and social commitment for 30 years is being observed on his 64th birthday.

During the span of these three decades, Devender Goud Garu has served the people in various capacities. From being the Chairman of the Zilla Parishad, elected to the united Andhra Pradesh Legislative Assembly on three consecutive occasions, having served as Minister holding various portfolios, including important responsibilities as the Home Minister, Revenue Minister, Minister for Backward Classes Welfare etc., Shri Devender Goud Garu has discharged these responsibilities admirably.

In 2012, Shri Devender Goud Garu joined us in the Rajya Sabha and has served on various Parliamentary Committees. Since July 2013, he has been on the panel of Vice Chairman of the Rajya Sabha. We have had the opportunity to address him as "Sir" when he sits in the Chair!

On this auspicious and happy occasion, I convey my best wishes for continued contributions of Shri Devender Goud Garu in public life.

With greetings,

(Sitaram Yechury)
General Secretary

A.K. Gopalan Bhawan, 27-29, Bhai Vir Singh Marg, New Delhi 110001
Tel. 23344918, 23364166, 23363692, 23747435, 23747436, Fax. 23747483
email: cc@cpim.org website: http://www.cpim.org

SHARAD YADAV, M.P. (Rajya Sabha)
CHAIRMAN
Department-related Parliamentary
Standing Committee on Industry
Rajya Sabha

Off. : 120, Parliament House Annexe,
New Delhi - 110001
Tele. : 011-23034120, 23017779 (tele-fax)

सत्यमेव जयते

04 February, 2017

## Message

Shri T. Devender Goud, MP, born on March 18, 1953 is a political and social worker who completed his education from Badruka College of Commerce, Hyderabad. After completing his education, he took interest in the social activities. He has been taking keen interest in uplifting the poor, downtrodden, under privileged and socially backward people of the society. He is always busy in organizing programs, seminars and debates in order to find solutions to bring equality in the suppressed sections with other people living in the society. He has been actively involved in running an educational rights society so as to bring awareness amongst weaker sections of the society about their legitimate rights. He is also active in strengthening panchayti raj institutions, and as such he successfully completed his first assignment in this arena as Chairman, Zila Parishad of District Ranga Reddy in Telangana. Before elected to Rajya Sabha in the year 2012, he served as Member of Legislative Assembly of Andhra Pradesh and also served as Minister for Backward Classess Welfare, and Minister for Revenue and Rehabilitation in the Government of Andhra Pradesh since 1994 to till 2004.

Actively involved in politics and welfare of the people of Andhra Pradesh, he became Dy. Leader, Telgu Desam Legislature Party in the Assembly of Andhra Pradesh when he was elected third time as Member. Now being Member of the Rajya Sabha, he has been wholeheartedly involved in the discussions on the floor of the House and as a Member of different Parliamentary Committees such as Defence, Welfare of Other Backward Classes, Home Affairs, Railways, Rules and Ethics. Apart from being one of the Vice Chairmen on the Panel of Rajya Sabha, he is Member of Parliamentary Forum of Water Conservation and Management, and Member of Select Committees constituted on different issues from time to time. It shows that wherever Shri Goud has entered, he has shown keen interest in his duties and towards the institutions.

I wish all success to Shri T. Devender Goud, MP in his endeavours and also healthy and long life.

( SHARAD YADAV )

Resi. : 7, Tughlak Road, New Delhi-110 011, Tel. 011-23017405, 23792738, Fax : 011-23015821
E-mail: sharadyadavmp@gmail.com, syadav@sansad.nic.in



## శ్రీ కె. వీరమణి



## శ్రీ యనమల రామకృష్ణుడు



# DRAVIDAR KAZHAGAM

Founder President
**Thanthai Periyar**

President
**K.Veeramani**

Date : 14 February 2017

### Message of Greetings

The stalwart of Social Justice, Thiru.T.Devender Goud Garu celebrates his 65th birthday on 18th March 2017.

Many public personalities have chosen the political path to assume the reign of power and authority. Only a few people, despite their choice of journey in politics, consider it not as end but as a way for destination. They carve out their ultimate destination as welfare of the mankind without any discrimination, thereby exploitation. Devender Goud Garu is one such political model. There may be many occasions for him to raise his voice as people's representative both in State Legislature and the Central Parliament for the cause of Social Justice, the journey of which is very long.

The initiatives for the establishment of Backward Classes Centre for Empowerment (BCCE) at Hyderabad and its current management by Devender Goud Garu are historic effort to inculcate, in the socially depressed sections in the society, the culture of emancipation and organized functioning to fight for their righteous cause.

Mere pronouncement of principle may be required to particular level. To enable the actual practice by the targeted, it requires lot of field level endeavours to consolidate the concerned masses. After tasting the political power, many leaders would not choose such arduous field level task. Devender Goud Garu is an exception among politicians! Devender Goud Garu balances the macro level participation in the democratic legislative proceedings as well the micro level endeavours that are fundamental to the cause of Social Justice.


Dravidar Kazhagam (DK), the Social Justice movement founded by Periyar E.V.R is vigilant on the front of Social Justice for the dispensation of equal opportunities to all, leading to the formation of egalitarian society. **'All is meant for All'** is the core philosophy of Social Justice. DK will continue to remain supportive to Devender Goud Garu in realising thought into action for the dispensation of Social Justice.

What our society requires urgently is not merely a transfer of political power, but a transformation of our society, particularly towards Social Justice.

Dravidar Kazhagam wishes Devender Goud Garu to live longer by taking care of his health, the concern of which is not the affair of an individual but is the asset of public, more of the socially oppressed masses of the country.

Long Live Devender Goud Garu! Wish him an active public life!

**(K.VEERAMANI)**



YANAMALA RAMAKRISHNUDU

CAMP OFFICE :



# నా బాల్యం..

## ఓ ఆకుపచ్చని జ్ఞాపకం

మనిషి జీవితంలో బాల్యాన్ని మించిన అద్భుత దశ ఏముంటుంది?

బాల్యాన్ని తలుచుకోవడం, బాల్యంలోకి వెనక్కి ప్రయాణించడం కంటే మించిన ఆనందం మనిషికి మరొకటి ఉండదేమో! నాకూ అంతే!

నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల్ని, తోబుట్టువుల్ని, నేను నడియాడిన నేలను ఏదో ఒక సమయంలో జ్ఞాపకం చేసుకోవాల్సిందే! బాల్యం నాటి జ్ఞాపకాలు, సొంతూరు ముచ్చట్లు మనల్ని హుషారు పరుస్తాయి. సంతోషపెడతాయి. సహచరులతో కలిసిమెలిసి పెరిగిన అనుభూతులు అనిర్వచనీయమైనవి. చిన్ననాటి మిత్రులతో ఆడిన ఆటపాటలు, పడిన తగువులు.. ఇలాంటివెన్నో గుర్తొచ్చి మనసును పులకరింపజేస్తాయి. ఆ జ్ఞాపకాలన్నీ ఆకుపచ్చగా నిన్నమొన్న జరిగినట్లుగా అనిపిస్తుంటాయి. ఊహ పెరిగేకొద్దీ, చుట్టూ ఉన్న పరిసరాలను గమనించేకొద్దీ.. ఆనందింపజేసే సంఘటనలతోపాటు నాటి సామాజిక స్థితిగతులననుసరించి మనకు సంబంధం లేకుండానే బాధపెట్టే ఉదంతాలూ కొన్ని జరుగుతుంటాయి. నిజానికటువంటివి భావిజీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఎటువంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేవిధంగా రాటుదేలుస్తాయి.


నాకు జన్మనిచ్చిన పుణ్యదంపతులు శ్రీమతి సత్తెమ్మ, శ్రీ సాయన్న.. మార్చి 18, 1953న తుక్కుగూడ గ్రామంలో పుట్టాను. నాకు ముందు ముగ్గురు అక్కలు ఒక అన్న. నా తర్వాత చెల్లి, తమ్ముడు. పెద్ద కుటుంబం. నిండైన సంసారం మాది.

మా ఊరు.. తుక్కుగూడ. చారిత్రక నగరం హైదరాబాద్‌కు కేవలం 18 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉన్నా కాని.. నా చిన్నప్పుడు మా ఊరు విద్య, వైద్యం, అభివృద్ధి అనేవాటికి చాలా దూరం. ఊళ్లో సరైన మట్టిరోడ్లు కూడా లేకుండె. వాగు  ఉంది. ఇళ్లకు కరెంట్ కూడా లేకుండె. ఇళ్లకు కిరోసిన్ దీపాలే ఆధారం. ఊళ్లో అందుబాటులో కనీస వైద్య సౌకర్యాలు లేకుండె. భూస్వాములు, ధనవంతులు, పేదవాళ్లు.. ప్రజల మధ్య ఇలాంటి భేదాలు కూడా ఉండేవి కావు. ఎందుకంటే మా ఊళ్లో అందరి బతుకులు దాదాపు ఒకేలా ఉండేవి. అందరికీ ఒకటే కష్టం, ఒకటే కులం.. అదే పేదరికం. ఒకటీ అరా వ్యవసాయ భూములు ఉన్నా ఎక్కువమంది తెల్లవారే సరికి చేతిలో కొడవళ్లు పట్టుకుని పక్కనే ఉన్న అడవికి బయలుదేరే వారు. సంచుల నిండా గడ్డి కోసుకొచ్చి ఇంటి దగ్గర గడ్డివాములు వేసుకునేవారు. రెండు రోజులకొకసారి గడ్డిని బండ్లకెక్కించి అమ్ముకోడానికి పట్నం వెళ్లేవారు. నాలుగు రూపాయలు వస్తే వాటితో ఇల్లు గడుపుకునేవారు. కొంత చదవడం రాయడం వచ్చు కనుక మా నాన్న గడ్డి కాంట్రాక్టర్‌గా మారాడు. అమ్మ సత్తెమ్మ ఇంటిపట్టునే ఉండేది. అన్నకి చదువంటే ప్రాణం. నాక్కూడా! కాని నాకు నాన్నతో అడవికి వెళ్ళాలని ఉండేది. నాన్న పెద్దగా చదువుకోలేదు గాని పేపర్ చదవడం వరకూవచ్చు. తన పిల్లలందరూ బాగా చదువుకొని పట్నంలో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని అందరితో అనేవాడు. అదే తన జీవితాశయం అనుకునేవాడు.

అప్పట్లో మా చుట్టుపక్కల గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉండేదో నాకు పూర్తిగా గుర్తులేదు గానీ.. మా ఊళ్లో మాత్రం ఏ ఒక్క మనిషీ చదువు మాట ఎత్తేవాడు కాదు. దానికి పేదరికం కంటే విద్య గురించి కనీస అవగాహన లేకపోవడమే కారణం. అందుకే పదిహేనువందల మంది జనాభా ఉన్న మా ఊళ్లో ఒక పాఠశాల ఉండాలని కూడా ఎవరూ అనుకునేవారు కాదు. ఊరందరిలో పిల్లల్ని చదివించాలన్న బలమైన కోరిక ఒక్క మా నాన్నలోనే చూశాను. మేమందరం ఊళ్లోని హనుమంతుని గుళ్లోనే చదువుకున్నాం. ఆ రోజులు నాకు ఇప్పటికీ బాగా గుర్తున్నాయి. “పొద్దున ఎనిమిదింటికల్లా నాతోటి పిల్లలందరూ రెడీ అయిపోయి ఊళ్లోని హనుమంతుని దేవాలయానికి వచ్చేసేవారు. నాలుగు స్తంభాల పైకప్పు ఇచ్చే నీడలో సగభాగం దేవుడికిచ్చేసి మిగతా స్థలంలో మేమందరం వరసగా కూర్చునేవాళ్లం. గుడి, బడి రెండూ హనుమంతుని వరండాలోనే. ఆ గుడి అరుగుపైనే! ఆనాడు మా సార్లు మా చదువుల కోసం శ్రద్ధ పెట్టకపోతే మా ఊరి గురించి ఎవ్వరికీ తెలిసేది కాదేమో. మా ఊళ్లో సంపన్నులు లేరు, సంపద లేదు, చైతన్యం లేదు. మా రోజుల్లో నానాపాట్లుపడి చదువుకున్నవారే మా ఊరికి గుర్తింపు తీసుకొచ్చారు. మా సార్లు పాఠాలతోపాటు, పురాణాలు, పిట్టకథలు, నీతికథలు ఎక్కువగా చెప్పేవారు.

ఊళ్లో బతుకమ్మ పండుగను అందరూ సంబరంగా చేసేవారు. పూలు తేవడానికి గుట్టలెక్కేవాళ్లం. పీర్ల పండగను కూడా బాగా జరుపుకునేవాళ్లం. ఇక, పతంగుల పండుగ వచ్చిందంటే.. పిల్లల ఆనందానికి అడ్డే ఉండేది కాదు. ఆ సెలవుల్లో, రోజులో ఎక్కువ సమయం మా ఊళ్లో ఉన్న వాగు దగ్గరకెళ్లి ఆటలాడుకొనే వాళ్లం. పెద్దవాళ్లు వచ్చి కేకలు వేసినా వాగులోంచి కదిలే వాళ్లం కాదు. ఆ విధంగా చాలా స్వేచ్ఛగా పెరిగాం.







కాలేజీ విద్యార్థి నాయకుడిగా

చిన్నతనంలో ఉదయాన్నే లేచి.. సూర్యోదయాన్ని పరికించడం, కిలకిలరావాలు చేస్తూ... ఆకాశంలో గుంపులు గుంపులుగా ఎగిరే పక్షుల్ని చూస్తుంటే నాలో ఏదో ఒక అలౌకిక ఆనందం కలిగేది. పక్షుల్లాగే.. మనుషులు కూడా ఎటువంటి భయాలు, ఆందోళనలు, బానిసత్వపు సంకెళ్లు లేకుండా స్వేచ్ఛగా సంచరించగలిగితే ఎంత బావుణ్ణోకదా.. అనే భావన నాకు అప్పట్నుంచే కలిగింది.

మేము పెద్దవాళ్లమయ్యేలోపు పరిసర ప్రాంతాల్లో ఎన్నో చేదు సంఘటనలు చూడాల్సివచ్చింది. ముఖ్యంగా ఊళ్లో వైద్య సదుపాయం లేకపోవడంతో అనారోగ్యాలకు ఎంతోమంది బలయ్యేవారు. నాకు పదేళ్ల వయసుండగా ఒకరోజు అమ్మకు జబ్బు చేసింది. ఎంతకూ తగ్గలేదు. రోజులు, వారాలు గడిచిపోయాయి. ఎవరో నాటువైద్యుడు వచ్చి చూసి జబ్బు బాగా ముదిరిపోయింది లాభం లేదన్నాడు. కుటుంబం అంతా బోరుమంది. కానీ ఆ వైద్యుడు తనవల్ల కాదని వదిలేసి వెళ్లిపోలేదు. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తీసికెళతానన్నాడు. మొట్టమొదటిసారి వైద్యం కోసం ఊరి దాటి వెళ్లిన వ్యక్తి మా అమ్మేనేమో. ఉస్మానియాలో చేరాక అమ్మ ఆరోగ్యం మెరుగుపడింది. ఆ నాటువైద్యుడే గనక ఆ రోజు మా అమ్మని హైదరాబాద్ తీసికెళ్లకపోతే అమ్మ మాకు దక్కేది కాదు. నేను పెద్దయ్యాక మాపాలిట దేవుడిగా వచ్చిన ఆ వైద్యుడి ఆచూకీ కోసం చాలా వెతికాను, కాని దురదృష్టవశాత్తు నా ప్రయత్నం ఫలించలేదు.



విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా కాలేజీ కార్యక్రమంలో


ప్రేమ చిహ్నం తాజ్‌మహల్ వద్ద.. సోదరుడు డా॥ యాదయ్యగౌడ్‌తో..


సహచరులతో అప్పటి భారత ఉప రాష్ట్రపతిగా శ్రీ బి.డి.జత్తితో

మూడవ తరగతి వరకూ తుక్కుగూడలోనే చదువుకున్న మేము పైచదువులకు హైదరాబాద్ పాత బస్తీకి వచ్చేశాము. పాఠశాల చదువు పూర్తయ్యాక చార్మినార్ సమీపంలో ఉన్న ధర్మవంత్ కాలేజీలో ఇంటర్మీడియట్, తర్వాత కాచిగూడలోని భద్రుకా కాలేజీలో బీకాం పూర్తి చేశాను. జూనియర్ కాలేజీలో ఉన్నప్పుడు స్టూడెంట్స్ యూనియన్‌కు ప్రెసిడెంట్‌గా పనిచేశాను. కాలేజీ రోజుల్లో రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవాణ్ణి. మా మామయ్య సర్పంచ్ కావడంతో.. వారి ప్రోత్సాహంతో చిన్నప్పటి నుంచే రాజకీయాలవైపు ఆకర్షితుడునయ్యాను. అందుకే నేను అన్నయ్యలా చదవలేకపోయాను. అన్న యాదయ్య డాక్టర్ అయ్యాడు. ఊళ్లో పెద్ద చదువు చదువుకున్న మొదటి వ్యక్తి తనే. నాన్నకు నన్ను కూడా డాక్టర్‌ను చేయాలని ఉండేది. నేను, తమ్ముడు డిగ్రీలు పూర్తిచేశాం.

చిన్నప్పుడు చదువుకోవడానికి మేము పడిన కష్టాలు.. మా గ్రామంలోని పిల్లలు పడకూడదనే ఉద్దేశంతోనే నేను జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు తుక్కుగూడలో ప్రభుత్వ పాఠశాల పెట్టించాను. మంత్రి అయిన తర్వాత మా ఊళ్లో పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవడానికి పక్క ఊళ్లకు వెళ్లే అవసరం లేకుండా నేను నా సొంత డబ్బులతో 'దేవేంద్ర విద్యాలయం' పేరుతో స్కూల్ కట్టించాను. ప్రస్తుతం అందులో దాదాపు 2000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో నాల్గోవంతు మంది పేదవిద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పించడం నాకెంతో సంతృప్తి కలిగిస్తుంది. ఆనాడు మంత్రిగా ఉండి బీసీ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించాను. తుక్కుగూడలో ప్రభుత్వ స్థలం లేకపోవడం వల్ల అది అక్కడి నుంచి వేరే చోటుకు తరలిపోకూడదనే ఉద్దేశంతో నేనే

10 ఎకరాల స్థలం పాఠశాలకు ఇచ్చాను. గ్రామంలో బీసీ హాస్టల్ కూడా కట్టించాను. విద్య, వైద్య సౌకర్యాలు లేక మేము ఇబ్బందిపడిన క్షణాలే ఇప్పటికీ నన్ను వెంటాడుతుంటాయి. అందుకే విద్యకు సంబంధించి ఏ విషయంలోనైనా మా ఊరి పిల్లవాళ్లకు లోటు ఉండకూడదని అనుకుంటాను. రెండోది వైద్యం. ప్రస్తుతం ఊళ్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులున్నా.. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ రావాల్సిందే. ఆ ఇబ్బందిని కూడా పరిష్కరించాలనే సంకల్పం నాలో ఉంది.





చదువుకున్న పాఠశాల


చదివిన హైస్కూల్






చదివిన కాలేజీలు


వ్యవసాయబావి వద్ద పిల్లలతో..






అన్నదమ్ములు, అమ్మతో.. నేను, నా సతీమణి






మేనల్లుడు రవీందర్; బంధువులతో..





పిల్లలతో విహార యాత్ర







ఆట విడుపు : పిల్లలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా

# కుటుంబం

భారత సమాజానికి బలమైన పునాది 'కుటుంబ వ్యవస్థ'. కుటుంబానికి అన్ని విధాలుగా వెన్నుదన్నుగా నిలబడాల్సిన బాధ్యత కుటుంబ పెద్దపై ఉంటుందని నేను నమ్ముతాను. ఆ కారణంగానే నేను రాజకీయాల్లో ప్రవేశించిన నాటికి నా ముగ్గురు మగ పిల్లలు చిన్నవారైనప్పటికీ వారికి తగిన సమయాన్ని కేటాయించి వారి బాగోగులను చూసుకున్నాను. తండ్రిగా నేను వారికి ఉన్నత చదువులు చదివించాను. తదుపరి వారికి వివాహాలు నిర్వహించి నా బాధ్యతలను నెరవేర్చాను. నా సతీమణి సహకారంతో కుటుంబ ఉన్నతికి కృషి చేశాను.



ముగ్గురు కుమారుల వివాహ వేడుక



విజయేందర్, శ్వేత



డా॥ వినయేందర్, డా॥ సమత



వీరేందర్, దివ్యశ్రీ







పెద్ద కుమారుడు విజయేందర్, పెద్ద కోడలు శ్వేత, రెండో కుమారుడు డా॥ వినయేందర్, రెండో కోడలు డా॥ సమత, మూడో కుమారుడు వీరేందర్, మూడో కోడలు దివ్యశ్రీ
మనవళ్లు మనవరాళ్లు : ధీరేందర్, ధృవేందర్, మయూక, వన్షిక, వరలిక, దీప్షిక





నా వ్యక్తిగత జీవితంలోని మూడు ప్రధాన ఘట్టాలు.
ఒకటి - వివాహం.. రెండోది - నా ముగ్గురు కుమారులు, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన మా పాతికేళ్ల వివాహ వార్షికోత్సవం..
మూడు - మా షష్ఠిపూర్తి కార్యక్రమాన్ని కుమారులు, కోడళ్లు, మనవలు, మనవరాళ్లు...
తోబుట్టువులు, సన్నిహిత బంధువులు, స్నేహితుల మధ్య జరుపుకోవడం..
ఇవన్నీ అపురూపం, ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన ఘట్టాలు.
















ఆడపడుచులు మరియు కుటుంబ సభ్యులతో..





ప్రతి నూతన సంవత్సరం తొలిరోజున కుటుంబ సభ్యులు, బంధువులు అందరం స్వగ్రామం తుక్కుగూడలోని నేను పుట్టిన ఇంట్లో కలుసుకొని కొత్త సంవత్సరాన్ని వేడుకగా జరుపుకోవడం అనేక సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ. అనుబంధాలు బలపడడానికి, అన్యోన్యత పెరగడానికి కుటుంబ వేడుకలు దోహదం చేస్తాయి.








కుమారులు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లతో..



పిల్లల ప్రపంచంలో మైమరచిపోయి..




భారత ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు గారి కుటుంబ సభ్యులతో..





ఉపరాష్ట్రపతి నిలయంలో..




కులుమనాలీలో..













థాయ్‌లాండ్‌లో సముద్రగర్భంలో జల చరాలను వీక్షిస్తూ..






ప్రతినిధి బృందంతో చైనా పర్యటన



'గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా' వద్ద సతీసమేతంగా



చైనాలోని వైట్ హార్స్ టెంపుల్ వద్ద





హెూంమంత్రిగా అమెరికా నగరాల పోలీసు వ్యవస్థ పరిశీలన



శ్రీమతి జయప్రదతో వాషింగ్టన్ డి.సి. వద్ద





కాంగ్రెస్ ఎంపీ మధుయాష్కీతో







రోచెస్టర్‌లో తీరిక సమయంలో వివిధ ప్రాంతాల సందర్శన
























అమెరికాలో సహచర నేత దేవేందర్ గౌడ్‌ను పరామర్శించిన సిఎం చంద్రబాబు
















కుటుంబంతో ఫ్లోరిడాలోని డిస్నీలాండ్ సందర్శన..



ఆరోరాలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం సందర్శన





పెద్ద కుమారుడు విజయేందర్ చదువుకొన్న నార్థరన్ ఇల్లినాయిస్ యూనివర్సిటీ సందర్శన

# టర్నింగ్ పాయింట్

## టి. దేవేందర్ గౌడ్



పదేళ్ల క్రితం రాష్ట్రరాజధాని హైదరాబాద్ చుట్టుపక్కల విస్తరించిన రంగారెడ్డి జిల్లాను నేటి రంగారెడ్డి జిల్లాతో పోలిస్తే అక్కడి అభివృద్ధి, ప్రజల జీవన విధానంలో వచ్చిన గణనీయ మార్పు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం వేస్తుంది. పదేళ్ల కాలంలో రంగారెడ్డి జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడం వెనుక మాజీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత 'నవ తెలంగాణ ప్రజా పార్టీ' వ్యవస్థాపకుడు దేవేందర్ గౌడ్ పడ్డ శ్రమ వెలకట్టలేనిది. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ఎన్టీఆర్ ఆశయాలకు ఆకర్షితుడై రాజకీయాల్లోకి వచ్చిన దేవేందర్ తాను నిర్వహించిన పదవుల్లో తనదైన ముద్ర వేసుకోగలిగారు. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు తర్వాత రెండోస్థాయి నాయకుడిగా ఎదిగినా మహాత్ముడు కలలుగన్న ప్రజాస్వామ్యాన్ని ప్రాణంకంటే మిన్నగా భావించాడు. ఆత్మాభిమానం నరనరాన జీర్ణించుకుపోయిన దేవేందర్ తెదేపా నుండి బయటకు వచ్చి ఇటీవలే 'నవ తెలంగాణ ప్రజా పార్టీ'ని స్థాపించారు. అసమానతలు లేనిసమాజం కోసం తపిస్తున్న దేవేందర్ గౌడ్ తన జీవితంలోని టర్నింగ్‌పాయింట్‌ని ఇలా వివరించారు.



కోలేదు.

# టర్నింగ్ పాయింట్

(2వ పేజీ తరువాయి)

ఏనాడూ రాజకీయాల్లో కలుగజేసుకోవడం, నాకు సలహాలివ్వడం చేయలేదు. పిల్లలు కూడా రాజకీయాల్లోకి రాకుండా వారివారి పనుల్లో బిజీగా ఉన్నారు. ఇక మా కుటుంబ విషయానికొస్తే మా అన్న డాక్టర్‌గా స్థిరపడ్డాడు. తమ్ముడు వ్యాపారం నిర్వహిస్తున్నాడు.

**ఆరోగ్య రహస్యం**

ఎన్ని బిజీ షెడ్యూల్స్ ఉన్నా ప్రతిరోజూ గంటసేపు యోగా చేస్తాను. గత 25 ఏళ్లుగా యోగా సాధన చేస్తున్నాను. బహుశా ఇదే నా ఆరోగ్య రహస్యం కావచ్చు. ఈ మధ్య డాక్టర్ సలహా మేరకు వారంలో మూడ్రోజులు యోగా మిగతా రోజుల్లో వాకింగ్ చేస్తున్నాను. ఐదేళ్లుగా మాంసాహారానికి దూరంగా ఉంటున్నాను. వారంలో ఒక్కరోజు మాత్రం చేపల్ని ఆహారంలో తీసుకుంటాను. ఇక రోజువారి మెనూలో ఆకుకూరలు, కొర్రరొట్టెలు ఉండేలా చూసుకుంటాను.

**ఇండియా గ్రేట్...**

ఒక్క రష్యా తప్ప ప్రపంచంలోని అన్ని దేశాల్ని చుట్టివచ్చాను. ఇందులో నన్ను బాగా ఆకట్టుకున్న దేశం మాత్రం చైనా. ఆత్మాభిమానంతో ముందుకు సాగుతొన్న దేశాల్లో యూరోప్ దేశాలు ముందుంటాయి. పేదరికం, అధికజనాభా సమస్యలు అధిగమించి నేడు అగ్రరాజ్యాల్ని సవాలు చేసే స్థాయికి చేరిన చైనా దేశాన్ని చూసి మనం ఎంతో నేర్చుకోవాలి. అలాగని మన దేశం ఎందులోనూ తీసిపోలేదు. మహోన్నత సంస్కృతి, ఉన్నత చరిత్ర, సాంప్రదాయాల్లో మన దేశం సరసన ఏదేశం నిలబడలేదు. భారతదేశం ముందు అన్ని దేశాలు దిగదుడుపే. దురదృష్టవశాత్తూ ప్రస్తుతమున్న దౌర్భాగ్య రాజకీయాలు మన దేశాన్ని ఎదగనీయడం లేదు.

**యువతరం ముందుకు రావాలి**

నేడు మనదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. బంధుప్రీతి, డబ్బు, అధికారానికి దాసోహం అంటూ ప్రజల్ని ప్రజాస్వామ్యం నుండి బలవంతంగా దూరం చేస్తున్నారు. సామాన్యులు రాజకీయాల్లోకి వచ్చే పరిస్థితి నేడు ఏకోశానా లేదు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఓటర్లను కొనే విష సంస్కృతి వ్యాపించింది. ఇప్పుడున్న హీన పరిస్థితిని రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ భారం అంతా యువత చేతుల్లోనే ఉంది. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా శక్తివంచన లేకుండా తమ స్థాయిమేరకు బాధ్యత తెలిసిన పౌరుడిగా సమాజం కోసం పాటుపడాలన్నదే యువతకు నేనిచ్చే సందేశం.

**ప్రతి అక్షరం పకోడిరా...**

విద్యార్థి దశనుండే నాకు పుస్తక పఠనమంటే ఎంతో ఇష్టం. అనాటి నుండి ఈ నాటి వరకు ఖాళీ సమయం దొరికితే పుస్తకాలు చదవడంలో మునిగిపోతాను. ఇంట్లో నాకు ప్రత్యేకంగా ఓ పెద్ద లైబ్రరీయే ఉంది. నా రాజకీయ అనుభవాల్ని రంగరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఓ పుస్తకాన్ని రాసే పనిలో ఉన్నాను. ఇప్పటికే కొంతరాశాను. నా రాజకీయజీవితంలో ఎదురైన ఆసక్తికరమైన విషయాలు ఈ పుస్తకంలో వెల్లడిస్తాను. వీలైనంత త్వరగా దీనిని ప్రజల ముందుకు తీసుకువస్తాను. పుస్తక పఠనం ఎంత ఇష్టమో ప్రకృతి అన్నా అంతే ప్రేమ. పక్షుల కిలకిలారావాలు, జంతువుల సవ్వళ్లు మనల్ని మానసిక ఒత్తిడి నుండి సేదదీరుస్తాయి. అందుకే తీరిక సమయాల్లో వీలైనంత వరకు డిస్కవరీ ఛానెల్ చూస్తూ పచ్చదనంలో మమేకమైపోతాను." అని ముగించారు దేవేందర్ గౌడ్.

పి.రఘువీర్ ఆర్య, ఫొటోలు– ఇ.నర్సింగరావు, ప్రసాద్

# రాజకీయ అనుభవాలతో
# పుస్తకం రాస్తున్నాను

**విద్యార్థి దశలోనే...**

మా స్వగ్రామం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ. అక్కడే నేను పుట్టాను. మూడో తరగతి వరకు నేను అక్కడే చదివాను. అమ్మానాన్నలకు మేం ముగ్గురం మగ సంతానం. నాన్న సాయన్నకు మమ్మల్ని బాగా చదివించాలనే కోరిక ఉండేది. కానీ నేను పుట్టిన ప్రాంతం అరోజుల్లో పెద్దగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో విద్యావసతులు అంతంతమాత్రంగా ఉండేవి. అందుకే నాన్న మమ్మల్ని ఎలాగైనా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పై చదువులకు నన్ను హైదరాబాద్ పంపారు. పాఠశాల చదువు పూర్తయ్యాక చార్మినార్ సమీపంలో ఉన్న ధర్మవంత్ కాలేజీలో ఇంటర్మీడియట్, తర్వాత కాచిగూడలోని భద్రుకా కాలేజీలో బి.కాం పూర్తిచేశాను. కాలేజీ రోజుల్లోనే విద్యార్థి సంఘ రాజకీయాల్లో చురుగ్గాపాల్గొనేవాణ్ని. డిగ్రీ పూర్తయ్యాక 1983లో భారీ సమయంలో డీఆర్‌డీఎల్ రక్షణ సంస్థలో ప్రైవేట్‌గా కొన్ని కాంట్రాక్టు పనుల్ని చేశాను.

**కాంగ్రెస్‌పై వ్యతిరేకతతో....**

కాలేజీ చదివే రోజుల్లోనే నాకు కాస్తో కూస్తో రాజకీయాలపై అవగాహన ఉండేది. అరోజుల్లోనే నాకు కాంగ్రెస్ పార్టీ పాలనపై తీవ్రవ్యతిరేకత ఉండేది. ఆ పార్టీపై ఉన్న వ్యతిరేకతతోనే ఎన్టీఆర్ కొత్తగా స్థాపించిన తెలుగుదేశం పార్టీలోకి వచ్చాను. 1988లో రంగారెడ్డి జిల్లాకు జరిగిన చైర్మన్ పదవి ఎన్నికల్లో తెదేపా తరఫున పోటీ చేసి గెలుపొందాను. జెడ్పీటీసీ చైర్మన్‌గా విస్తృతంగా ప్రజల మధ్య తిరిగి వారి సమస్యల్ని పరిష్కరించాను. అదే నా రాజకీయ పునాది. నేను చక్కగా క్రమంగా పరిష్కరించాను. అదే నా రాజకీయ పునాది. నేను పద్ధ క్రమంగా గుర్తింపుగా అధిష్ఠానం నాకు రాష్ట్ర జిల్లా పరిషత్ చైర్మన్ల సమాఖ్య కర్తగా బాధ్యతల్ని అప్పగించారు. ప్రభుత్వాలకు అతీతంగా స్థానిక సంస్థలకు అధికారాల్ని తగ్గించడానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసి విజయం సాధించాను. పార్టీలో నేను చేసిన సేవలకు గుర్తింపుగా 1994 ఎన్నికల్లో నాకు మేడ్చల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వరుసగా నేను ఆ నియోజకవర్గం నుండి విజయబావుటా ఎగురవేసి హాట్రిక్ సాధించాను.

**రాజకీయాలే...**

రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికైన నాటి నుంచి రాజకీయాల్ని సహాయభ్యాంగా తీసుకున్నాను. జెడ్పీటీసీ చైర్మన్‌గా ఎన్నికవడమే నా జీవితంలో పెద్ద టర్నింగ్‌పాయింట్. కాలేజీ చదివే రోజుల్లోనే నాకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అలా నేను విద్యార్థి దశలోనే మహాత్మాగాంధీ జీవిత చరిత్రను కూలంకషంగా చదివాను. ముఖ్యంగా రాజకీయాల్లో మహాత్ముని ప్రభావం నా జీవితంపై చాలా పడింది. ముఖ్యంగా గాంధీజీ అహింస సాధనకు ఆయనను ఆదర్శంగా తీసుకున్నాను. సేవాభావంలో స్వామిసభగా జిల్లా సాధనకు ఆయనే పోరాటపటిమలో మారెవరిలా. ఎన్టీఆర్ హయాంలో డా.బి.ఆర్ అంబేద్కర్‌లు నాకు ఆదర్శప్రాయులు.

రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు 'మ్యాక్‌పల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఆక్ట్' తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేసి సఫలీకృతుడినయ్యాను. దానివల్ల వచ్చిన సత్ఫలితాల్ని చూసి ఎన్టీఆర్‌గారు నన్ను ప్రత్యేకంగా అభినందించారు. ఇది నా జీవితంలో మరచిపోలేని సంఘటన.

**ప్రజలకోసమే యంత్రాంగం**

తెదేపాలో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో పనిచేశాను. చంద్రబాబు క్యాబినెట్‌లో రెవెన్యూ, హోం మినిస్టర్ పదవుల్ని చేపట్టాను. హోం మంత్రిగా ఉన్నప్పుడు పోలీసులు ప్రజలతో మరింత దగ్గరయ్యేందుకు 'మైత్రి' సంఘాల్ని ఏర్పాటు చేయించాను. దీనికి తోడు 'సన్నిహిత' పేరుతో పోలీసుల్ని ప్రజలకి మరింత సన్నిహితంగా మెలిగేందుకు కృషిచేశాను. కోర్టులు, జైళ్ల మధ్య సమన్వయం సాధించడానికి 'వీడియో లింకేజీ' ఏర్పాటు చేశాను. నేరారోపణలు ఎదుర్కొంటున్న అండర్‌ట్రయల్ ఖైదీలకు సత్వర న్యాయం లభించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎక్కడ ఏశాఖలో పనిచేసినా మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పాటుపడ్డాను. 'అధికార యంత్రాంగం ప్రజల చుట్టూ తిరగాలి తప్ప ప్రజలు యంత్రాంగం చుట్టూ తిరగకూడదనే' ఏకైక లక్ష్యంతో పనిచేశాను. ప్రస్తుతం సమాజంలో ఉన్న అసమానతలు తొలగి సమసమాజ స్థాపన జరగాలని మొదటి నుండి నేను బలంగా కోరుకున్నాను. దానికి అనుగుణంగానే నేను ప్రతిక్షణం శ్రమించాను. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని నేను రాజకీయాల్లో చేరిన కొత్తలోనే నా వాణిని వినిపించాను. కానీ దురదృష్టవశాత్తూ నేడు అన్ని పార్టీలు ప్రజాస్వామ్యానికి తిలోదకాలిచ్చాయి. పార్టీ అంటే ప్రజలు, ప్రజలకోసం పాటుపడాలి కానీ నేడు పార్టీలు వ్యక్తుల గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. ప్రజాస్వామ్య భావాలు, ఆలోచనలు ఉన్న వారిని ఎదగనీయడం లేదు. అలాంటి వారిని తొక్కేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో అదే జరిగింది. గత నాలుగైదు సంవత్సరాల్లో చంద్రబాబులో అభద్రతా భావం పెరిగిపోయింది. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా గొంతెత్తితే చంద్రబాబు సహించలేకపోయాడు. ఇలా రోజురోజుకీ మా మధ్య అగాధం పెరిగిపోవడంతో చేసేది లేక పార్టీ నుండి బయటకి వచ్చేశాను.

**ప్రస్థానం...**

| | | |
|---|---|---|
| పేరు | : | తూళ్ల దేవేందర్‌గౌడ్ |
| పుట్టింది | : | 18 మార్చి 1953 తుక్కుగూడ, రంగారెడ్డి జిల్లా |
| తల్లిదండ్రులు | : | సత్తెమ్మ, సాయన్న |
| కుటుంబం | : | భార్య వినోద, ముగ్గురు అబ్బాయిలు విజయేందర్, వినయ్, వీరేందర్ |
| రాజకీయప్రస్థానం | : | 1988లో తెదేపా తరఫున రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా గెలుపు |
| ముఖ్యపదవులు | : | రెవెన్యూ శాఖ మంత్రి, హోంమినిస్టర్ 'నవ తెలంగాణ ప్రజా పార్టీ' అధ్యక్షుడు |
| ప్రస్తుతం స్ఫూర్తి | : | మహాత్మాగాంధీ |

**దోపిడీకి వ్యతిరేకంగా...**

ఇప్పటి వరకు నాకు భగవంతుడు అంతా మేలేచేశాడు. నాకుంటూ ప్రత్యేక కోరికలు లేవు. సమాజంలో ఉన్న అసమానతల్ని తొలగించి, దోపిడీకి గురౌతున్న పేదల్ని రక్షించడమే ధ్యేయంగా, ప్రజాస్వామ్యయుత పార్టీని నెలకొల్పాలన్న ఏకైక లక్ష్యంతో 'నవ తెలంగాణ ప్రజా పార్టీ'ని స్థాపించాను. ప్రస్తుత ముస్లి అన్ని పార్టీలకు భిన్నంగా ఈ పార్టీలో నవతరానికి ముఖ్యంగా యువతరానికి పెద్దపీట వేశాను. ప్రస్తుతం యువకుల్లో అద్భుత స్పందన ఉంది. నేను ఎటువెళ్లినా వేలాది యువకులు హాజరౌతున్నారు. ఇక్కడి వనరులు, సంపదతో తెలంగాణను మరింత అభివృద్ధి చేయాలనేది నా లక్ష్యం. తెలుగు మాట్లాడే ప్రజలు తగాదాలు లేకుండా అన్నదమ్ముల్లా విడిపోయి తెలుగువారు రెండు రాష్ట్రాలుగా అభివృద్ధి చెందాలని నేను కోరుకుంటున్నాను.

**హేపీ లైఫ్**


1978లో నా మేనమరదలు వినోదతో నా పెళ్లి జరిగింది. మాకు ముగ్గురు అబ్బాయిలు. పెద్దబ్బాయి విజయేందర్, చిన్నవాడు వీరేందర్‌లు ఎంబీఏ పూర్తి చేశారు. రెండో అబ్బాయి వినయ్ మెడిసిన్ పూర్తి చేసి రేడియాలజిస్టుగా పనిచేస్తున్నాడు. భార్య వినోద పిల్లల పెంపకం, ఇంటిపనులకే పరిమితమయింది.



కుటుంబ సభ్యులతో దేవేందర్ గౌడ్



రంగారెడ్డి జడ్పీ ఛైర్మన్ అభ్యర్థిగా శ్రీ దేవేందర్ గౌడ్ గెలుపునకు తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు గారు చైతన్య రథంపై నుండి ప్రచారం




# రాజకీయ ప్రస్థానం

## ప్రజా జీవితంలో తొలి అడుగు

విరామం ఎరుగని పయనంలా సాగుతున్న నా రాజకీయ జీవితంలో పడిన తొలి అడుగులు నాకు ఇప్పటికీ మధురస్మృతులే! నేను పుట్టిన 'తుక్కుగూడ' హైదరాబాద్‌కు అతిసమీపంలో ఉన్నప్పటికీ.. మాగ్రామంలోగానీ చుట్టుపక్కల ప్రాంతాలలోగానీ చెప్పుకోదగ్గ రాజకీయ చైతన్యం కన్పించేది కాదు.

కొన్ని కులాలవారు, వర్గాలవారు పెత్తందారీ మనస్థత్వంతో.. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధంగా తమకు తామే పాలక వర్గాలుగా భావిస్తూ.. మిగతావారిని రాజకీయంగా అణచివేస్తూ.. సమాజంలోని అన్ని రంగాల్లోకి విస్తరించి వారే ఆధిపత్యం వహిస్తున్న పరిస్థితుల్లో.. ఫ్యూడల్ శక్తులకు ఎదురుచెప్పే ధైర్యంలేక అన్యాయాలను మౌనంగా భరిస్తున్న వర్గాల నుండి ఓ సామాన్య కుటుంబ వ్యక్తి రాజకీయాల్లోకి రావడం నిజంగా ఓ అసాధారణ పరిణామమే!

ఆనాటి పరిస్థితులలో.. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురు లేదు. ప్రతిపక్ష పాత్ర కూడా కాంగ్రెస్‌లోని వర్గాలే పోషించేవి. కాంగ్రెస్‌పార్టీ పెంచి పోషిస్తున్న కలుషిత రాజకీయాలను గమనించి.. ఆ వాతావరణానికి సంబంధంలేని రంగాలలో ప్రవేశించాలని.. ముఖ్యంగా ఏదైనా వ్యాపారంగానీ లేదా ప్రభుత్వోద్యోగంలోగానీ చేరాలనుకొన్నాను. అయితే ఆ సందర్భంలో రాష్ట్ర రాజకీయాలు అనూహ్యంగా మారాయి.



1982లో ప్రఖ్యాత సినీనటులు శ్రీ నందమూరి తారకరామారావుగారు 'తెలుగుదేశం' పార్టీ ఏర్పాటు చేశారు. ఉన్నతమైన సిద్ధాంతాలను, విధానాలను ప్రకటించి ప్రజల ఆదరణతో.. 1983లో అధికారంలోకి వచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఆయన అంకిత భావంతో పేద ప్రజల సంక్షేమానికి సామాజిక న్యాయం చేయడానికి కృషి చేస్తున్న తీరును చూసి రెండో ఆలోచన చేయకుండా నేను 'తెలుగుదేశం'లో చేరాను. స్వల్ప వ్యవధిలోనే నేను ఎన్.టి.రామారావు దృష్టిని ఆకర్షించడం; ఎన్నో రాజకీయ ఒత్తిళ్లు వచ్చినప్పటికీ ఆయన 1988లో రంగారెడ్డి జిల్లా జడ్పీఛైర్మన్‌గా పోటీ చేయడానికి నాకు అవకాశం కల్పించి పార్టీ టిక్కెట్ ఇవ్వడం జరిగాయి. ఎన్నికల్లో నా గెలుపునకు ఎన్టీఆర్ చైతన్య రథంపై తిరిగి ప్రచారం చేశారు.



ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్
నిర్వహించిన ఉన్నతాధికారుల
సమావేశంలో క్యాబినెట్ మంత్రులు
శ్రీ చంద్రబాబునాయుడు,
శ్రీ దేవేందర్‌గౌడ్



సహచర నేత, మిత్రుడు ఇంద్రారెడ్డితో..




సైకిల్‌పై ప్రచార యాత్ర



# జడ్పీ చైర్మన్‌గా అభివృద్ధికి అంకురార్పణ

మొట్టమొదటిసారిగా ప్రత్యక్ష విధానంలో జరిగిన జడ్పీ ఎన్నికలలో నేను భారీ మెజార్టీతో గెలిచాను. జడ్పీ చైర్మన్‌గా నేను రంగారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామానికి వెళ్లాను. అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా చూశాను, ప్రజలను అడిగి తెలుసుకున్నాను. గ్రామాల్లో ఎన్నో సమస్యలున్నా.. ముఖ్యంగా విద్య ఎంత నిర్లక్ష్యానికి గురైందో కళ్లారా చూశాను. ఒక పట్టుదలతో, దీక్షతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చి విద్యార్థుల అటెండెన్స్‌ను పెంచడానికి కృషి చేశాను. ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇబ్బందులను కూడా పరిష్కరించడానికి కృషి చేయడం వల్ల జిల్లాలో విద్యారంగం గణనీయంగా మెరుగుపడింది. నేను జడ్పీ చైర్మన్‌గా గెలిచిన కొంతకాలానికే రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీరాగానే, అత్యధిక జడ్పీ చైర్మన్లు ఉన్న తెలుగుదేశం పార్టీని దెబ్బతీయడానికి అనేక పేచీలు పెట్టుకొన్నారు. నిధులు, విధులు, అధికారాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడాల్సి వచ్చింది. హక్కుల పరిరక్షణ కోసం జడ్పీ చైర్మన్లు అందరూ సంఘటితం కావాలనే ఉద్దేశంతో.. జడ్పీ చైర్మన్లుగా వయస్సులో, అనుభవంలో నాకంటే పెద్దవారు ఉన్నప్పటికీ.. వారందరూ నన్ను జడ్పీ చైర్మన్ల కన్వీనర్‌గా ఎన్నుకోవడం జరిగింది. నా రాజకీయ జీవితంలో అదొక ప్రధాన మలుపు.







జడ్.పికి 20 నామినేషన్లు

నగరప్రభ

ప్రజలకు మరింత చేరువగా మండల వ్యవ

రంగారెడ్డి జడ్.పి.పి 'దేశం' కైవసం

జడ్‌పిపి రంగంలో 9 మంది అభ్యర్థులు

దేవేంద్రగౌడ్ నామినేషన్ దాఖలు

వెనుకబడిన జిల్లాలో పార్టీ ప్రతిష్టల మధ్య


రంగారెడ్డి జడ్.పికి 20 నామినేషన్లు

ప్రజలకు మరింత చేరువగా మండల

రంగారెడ్డి జడ్పీకి జరిగిన ఎన్నికల సందర్భంగా పత్రికా వార్తలు








ఓటు హక్కును వినియోగించుకుంటున్న
దేవేందర్ గౌడ్ దంపతులు






రాష్ట్ర జడ్పీ ఛైర్మన్‌ల కన్వీనర్ హెూదాలో పంచాయితీరాజ్ ప్రాంతీయ సదస్సులో







కేంద్రమంత్రిగా ఉన్న పి. ఉపేంద్రతో ఇంద్ర కరణ్‌రెడ్డి, దేవేందర్ గౌడ్ తదితరులు..

## జడ్పీ ఛైర్మన్ల కన్వీనర్‌గా హక్కులకై పోరాటం


జడ్పీ ఛైర్మన్ల కన్వీనర్‌గా నాకు లభించిన అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాను. ప్రజా సమస్యలను, స్థానిక ప్రభుత్వాలకున్న విధులను పూర్తిస్థాయిలో అధ్యయనం చేశాను. జడ్పీ ఛైర్మన్ల కన్వీనర్ హెూదాలో 3 ప్రాంతాలలో నిర్వహించిన సదస్సుల్లో పాల్గొని ఆనాటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెత్తనంపై తగిన కార్యాచరణతో పోరాడాము. ప్రజల మద్దతును కూడగట్టాము. ఫలితంగానే, 1994లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి మేము చేసిన పోరాటం కూడా దోహదపడింది.




జడ్పీ చైర్మన్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం




తుక్కుగూడలో ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభోత్సవం-స్థానికుల సంతోషం





శ్రీ చంద్రబాబునాయుడుతో
కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలో



మంత్రులుగా ఉన్న
డా॥ దగ్గుబాటి వెంకటేశ్వరరావు,
జానారెడ్డి, ఇంద్రారెడ్డిలతో..

శ్రీ రావుగోపాల రావు, ఇంద్రారెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, అల్లాడి రాజ్‌కుమార్, సర్వే సత్యనారాయణ తదితరులతో..



ప్రజా జీవితంలో నిజాయితీతో నిర్భయంగా నిబద్ధతతో పని చేయగలిగే అవకాశం లభించడం నా అదృష్టం. ప్రజాసేవను ఓ దైవకార్యంగానే భావించాను. ఎన్నడూ ఎక్కడా రాజీ పడలేదు. స్థానిక ప్రజా ప్రతినిధుల్ని, అధికారుల్ని సమన్వయం చేసుకొంటూ ప్రజలకు చేరువకాగలిగాను. క్లిష్టమైనవిగా భావించిన ఎన్నో సమస్యల్ని పట్టుదలతో కృషి చేసి అందరి సహకారంతో పరిష్కరించడం నాకు తృప్తినిచ్చే అంశాల్లో ఒకటి. ప్రారంభంలో ఎన్టీఆర్, ఆ తర్వాత చంద్రబాబునాయుడులు అందించిన సహకారం.. పార్టీ సహచరుల తోడ్పాటు అమూల్యమైనవి. కష్టపడితే సామాన్యులు సైతం జీవితంలో ఏదైనా సాధించవచ్చునని నిరూపితమైంది.



ఆత్మీయులు, సహచర నేతలతో..



సీనియర్ నేత, ఎంపిగా ఉన్న శ్రీ ధర్మభిక్షం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులతో



స్థానిక ప్రజా ప్రతినిధులతో..



తెలుగు యువత నిర్వహించిన కార్యక్రమంలో..




ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణస్వీకారం

# క్యాబినెట్ మంత్రిగా..

## పరిపాలనలో సొంత ముద్ర

'పరిపాలన' అన్నది ఓ సాధారణ ప్రక్రియ కాదు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహించడం ఓ గొప్ప 'కళ'. సమర్థవంతమైన నాయకత్వమే ప్రభుత్వ యంత్రాంగానికి దశ, దిశ నిర్దేశం చేయగలుగుతుంది. ఏ ప్రభుత్వమైనా స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత క్రమాన్ని ఏర్పర్చుకోవాలి. అందుబాటులో ఉన్న వనరుల్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రభుత్వ సిబ్బంది నైపుణ్యాలను ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి సమర్థవంతంగా వినియోగించుకోగలగాలి. పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ప్రజలపై భారం పడకుండా కొత్త వనరులను సృష్టించుకోగలగాలి. భవిష్యత్తు తరాల అవసరాలను కూడా గమనంలోకి తీసుకొని  దూరదృష్టితో నిర్ణయాలు చేయాలి. ముఖ్యంగా, ప్రజలను వీలైనచోట్ల భాగస్వాముల్ని చేయగలగాలి. నిరంతరంగా లోటుపాట్లపై సమీక్ష జరగాలి. నేను రెవెన్యూ శాఖామంత్రి, తదుపరి హోంమంత్రిగా దాదాపు 10 సంవత్సరాలు పనిచేసిన కాలంలో రెండు శాఖల్లో అనేక కీలక సంస్కరణలకు అంకురార్పణ చేశాము. సరికొత్త పని సంస్కృతిని నెలకొల్పి మేము తెచ్చిన మార్పులు, ఏర్పరిచిన విధానాలు దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలిచాయి. చక్కని ఫలితాలు అందించాయి.



రాజ్యాంగంపై ప్రమాణం



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ శ్రీ కృష్ణకాంత్



1999లో హోంమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ శ్రీ రంగరాజన్

## సహకారరంగంలో 'మాక్స్' చట్టానికి రూపకల్పన:

సహకార మంత్రిగా ఉండగా.. కోపరేటివ్ చట్టాలను కూలంకుషంగా అధ్యయనం చేసి 'మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్' (మాక్స్) చట్టం తీసుకురావడం జరిగింది. దీనికి అన్ని వర్గాల నుండి సానుకూల స్పందన రావడమే కాకుండా ఈ చట్టాన్ని మనదేశంలోని కొన్ని రాష్ట్రాలే కాకుండా శ్రీలంక, మలేషియా దేశాలు కూడా ఈ చట్టాన్ని తీసుకురావడం విశేషం.



జూబ్లీహాల్‌లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం




భూరికార్డుల కంప్యూటరీకరణ సందర్భంగా ఉన్నతాధికారులతో..



# రెవెన్యూ సంస్కరణలు

రైతులకు తమ భూమిపై హక్కు ఉండేవిధంగా పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేశాం. తద్వారా పాస్ పుస్తకాల ఆధారంగా రైతులు ఋణాలు పొందటానికి అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలో ఉన్న భూములన్నింటిని కంప్యూటర్లలో భద్రపర్చడం ద్వారా భూవివాదాలను తగ్గించాము.

రెవెన్యూశాఖను ప్రజలకు మరింత చేరువ చేశాం. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్లలో రూపకల్పన చేసిన కార్డు ప్రాజెక్టు పలువురి ప్రశంసలు అందుకుంది. రెవెన్యూ కోడ్‌లకు రూపకల్పన చేశాం.

రెవెన్యూ పన్ను వసూళ్లను, భూమి శిస్తు వసూళ్లను సులభతరం చేయడం జరిగింది. రెవెన్యూశాఖను మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాము. పరిపాలనా సంస్కరణల ద్వారా ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వాన్ని తీసుకువెళ్లవచ్చని ఆచరణలో చూపాము. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్ని నిర్వహించడం జరిగింది. రెవెన్యూ మంత్రిగా నేను తీసుకున్న కొన్ని సాహసోపేత నిర్ణయాలు ప్రజల ప్రశంసలు పొందాయి.

రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రిగా రెవెన్యూ మాన్యువల్ రూపొందించడానికి చొరవ చూపడం జరిగింది. రెవెన్యూ రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచే విధానాన్ని ప్రవేశపెట్టాము. నిరుపేదల ముంగిట్లోకి రెవెన్యూ పాలనను తీసుకురావడం జరిగింది. రెవెన్యూ ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలని ఇచ్చిన పిలుపు మేరకు ఉద్యోగులు మరింత అంకితభావంతో బాధ్యతాయుతంగా పనిచేసి, రెవెన్యూశాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు.

కుల ధృవీకరణ పత్రాలను ఒకేసారి జారీ చేసే విధంగా చర్యలు తీసుకున్నాము. గీత కార్మికులకు మరియు ఇతర వృత్తిదారులకు 5 ఎకరాల వరకు భూములను అందించేందుకు జీవోలను జారీ చేయడం జరిగింది.



అమెరికా తెలుగు సంఘం (ఆటా)లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా సందేశం ఇస్తూ..




ప్రభుత్వ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో..



హోంమంత్రిగా అసెంబ్లీలో జవాబు ఇస్తూ..



లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణతో..



రాష్ట్రంలో జరిగిన
అధికారమార్పిడి సందర్భంగా..



శ్రీ చంద్రబాబునాయుడు,
దగ్గుబాటి తదితరులతో..



శంకుస్థాపన కార్యక్రమంలో


శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో..


జన్మభూమి కార్యక్రమంలో శ్రమదానం


జన్మభూమి కార్యక్రమంలో శ్రమదానం


మంత్రిగా కాలనీల్లో పర్యటన


మంత్రిగా రంగారెడ్డి జిల్లాలో పర్యటన


ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరిస్తూ..



ఆసుపత్రిలో సిఎం చంద్రబాబు, సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, డాక్టర్లతో..





ఆఫ్రో ఏసియన్ గేమ్స్ సందర్భంగా ఐఒఏ అధ్యక్షుడు సురేష్ కల్మాడి, సిఎం చంద్రబాబు, మంత్రి రాములు తదితరులతో..



ప్రభుత్వ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిజిపి రాములు ఇతర ఉన్నతాధికారులతో..



మిత్రుడు, సహచర మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డితో





పోలీసు వందన స్వీకరణ



హెూంమంత్రి దేవేందర్ గౌడ్‌కు పోలీసు ఉన్నతాధికారుల స్వాగతం. అప్పటి డీజీపీ హెచ్‌జె దొర

# హెూంశాఖలో సంస్కరణలు

నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన పలు విప్లవాత్మక చర్యలు, సంస్కరణలు పరిపాలనాగతిని మార్చడానికి దోహదం చేశాయి. అప్పటివరకూ నిత్యం నక్సలైట్ల హింస, తీవ్రవాదుల అరాచకాలు, హింసతో రాష్ట్రంలో అశాంతి నెలకొన్న నేపథ్యం. ప్రజలు, పోలీసులు, నక్సలైట్ల మధ్య అంతరాలుండేవి. రాష్ట్ర హెూంశాఖామంత్రిగా పోలీసుశాఖలో చేపట్టిన సంస్కరణలు పోలీసు శాఖకు ప్రజలకు మరింత చేరువ చేశాయి.

సామాజిక, ఆర్థిక అసమానతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా అశాంతి, ఆందోళనలను నివారించగలిగాము. ముందుచూపుతో, పోలీసుశాఖలో చేపట్టిన సంస్కరణల వల్ల నక్సలైట్ల లొంగుబాట్లు పెరగడం జరిగింది. పెద్ద సంఖ్యలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిసారు. లొంగిపోయిన నక్సలైట్ల పునరావాసానికి చర్యలు చేపట్టి, వారు నూతన జీవితాలలో స్థిరపడటానికి దోహదం చేయగలిగాము. ఐ.ఎస్.ఐ లాంటి తీవ్రవాద సంస్థల కార్యకలాపాల్ని పోలీసుశాఖ అణచివేసింది.

పోలీసులు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు, సామాజిక, సేవా కార్యక్రమాల్లో, సమాజహితం కొరకు పలు కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారు ప్రజలకు మరింత చేరువయ్యారు.

ఆ సమయంలో ఐ.ఎస్.ఐ కార్యకలాపాలను నిరోధించడంలో రాష్ట్ర పోలీసులు అభినందనీయమైన పాత్ర పోషించారు. శాంతిభద్రతలను సమర్థవంతంగా పరిరక్షించడం వల్ల; జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను చిత్తశుద్ధితో అమలు చేయడం వల్ల ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆ 5 ఏళ్ల (1999-2004)ల్లో తీవ్రవాదుల హింస సుమారు 50% తగ్గుముఖం పట్టింది.

ఆ 5 ఏళ్లు హత్యలు, ఘర్షణలు, దోపిడీలు, దొంగతనాలు రాష్ట్రంలో గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

రాష్ట్రంలో రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో ముఠా కక్షలు తగ్గుముఖం పట్టాయి. రాష్ట్రంలో పోలీసుశాఖ ఆధునికీకరణకు చర్యలు చేపట్టాము. పోలీసులకు ఆధునిక ఆయుధాలను సమకూర్చడం, కమ్యూనికేషన్, రవాణా సదుపాయం, కల్పనతోపాటు పోలీసులకు శిక్షణను ఇప్పించడంలో ప్రగతి సాధించింది. పోలీసుల నైతికప్రవర్తనను పెంపొందింపజేసేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టాము.

జనాభా, పోలీసు నిష్పత్తిలో మన రాష్ట్రం పక్క రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నా, శాంతి భద్రతల అదుపులో సమర్థవంతంగా వ్యవహరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో నేరాల నిష్పత్తి 1999-2004 మధ్య కేవలం 4.9 మాత్రమే ఉంది.

కంప్యూటరీకరణలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ ముందంజ వేసింది. రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్ల వరకు కంప్యూటరీకరణ పూర్తి చేశాము. ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల మంది నేరస్తుల వేలిముద్రలను భద్రపరిచాము.

రాష్ట్రంలోని 8 కేంద్రాల్లో అత్యంత ఆధునాతన ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశాము. ఇ-కాప్స్ కార్యక్రమాన్ని తొలుత నాలుగు జిల్లాల్లో అమలు చేశాము. మిగతా జిల్లాలకు ఇ-కాప్స్‌ను విస్తరించేందుకు కృషి చేశాము.



విధినిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు చూపిన వారికి పురస్కారాలు

# ప్రజల భాగస్వామ్యంతో మైత్రి కమిటీలు

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలను భాగస్వాములను చేస్తూ పటిష్టమైన మైత్రీ కమిటీలను ఏర్పాటు చేయడం ఓ వినూత్న ప్రయోగం. మైత్రి కమిటీల ఏర్పాటు ద్వారా ట్రాఫిక్ నిర్వహణ, వరకట్న వేధింపు, ఇతర సమస్యల పరిష్కారం, ఫ్యామిలీ కౌన్సిలింగ్, మత ఘర్షణల అదుపు, ముఠాకక్షలు, తీవ్రవాదుల హింస, ఈవ్ టీజింగ్, రౌడీయిజం లాంటి సమస్యలకు పరిష్కారం లభించింది.

సహకారంతో హెూంశాఖ ఎన్నో ముఖ్యమైన కేసులను దర్యాప్తు చేయగలిగింది. రాష్ట్రంలో మొత్తం 1444 పోలీస్ స్టేషన్లుంటే, 10,734 మైత్రీ కమిటీలు ఏర్పాటయ్యాయి.



హైటెక్‌సిటీ నమూనా పరిశీలించి ఆమోదించిన చంద్రబాబు, దేవేందర్ గౌడ్..



మంత్రిగా కాలనీల్లో పర్యటన

# సిటిజన్స్ చార్టర్

రాష్ట్రంలోని ప్రజలను మర్యాదపూర్వకంగా పలకరించి, స్నేహ పూర్వకమైన సహాయం అందించి వారి సమస్యల పరిష్కారానికి తోడ్పడేలా అన్ని పోలీసుస్టేషన్లలో సిటిజన్ చార్టర్‌లు ఏర్పాటు చేశాము. ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేయించి.. ఫిర్యాదు చేయడానికి ఎవరొచ్చినా వారిని కూర్చోబెట్టి వారి నుండి ఫిర్యాదులను స్వీకరించే విధానాన్ని మొదలు పెట్టడం జరిగింది. దీనికి పెద్దఎత్తున ప్రజల నుండి ఆమోదం లభించింది. నేరాల అదుపు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నమోదు, ప్రాసిక్యూషన్, ట్రాఫిక్ నిబంధనలు, నిర్వహణ, సహాయచర్యలు, మానవహక్కుల పరిరక్షణలాంటి అంశాలపై పోలీసులు అందజేసే సేవలను ఈ సిటిజన్ చార్టర్ అందించింది.



భోజన సమయంలోనూ విధినిర్వహణ..

హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా అప్పటి గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా పురస్కారం స్వీకరణ







ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో..




శ్రీ చంద్రబాబునాయుడితో కలిసి స్వయం సహాయక బృందాల స్టాల్స్ ప్రారంభం



సీఎం చంద్రబాబు, హెూంశాఖ కార్యదర్శి మీనాతో హెూంమంత్రి దేవేందర్ గౌడ్

# ఇ-కాప్స్ ప్రాజెక్టు

సమాచార విశ్లేషణ, సమర్థవంతమైన ప్రణాళిక, సహకారం, త్వరితగతిన నేరాలను పసిగట్టడం, ప్రాసిక్యూషన్ నిర్వహణ వంటి కీలక పనుల ద్వారా పోలీసు శాఖ సామర్థ్యాన్ని మరింత ఇనుమడింపచేయడానికి 'ఇ-కాప్స్' వ్యవస్థను ప్రవేశపెట్టాము.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) సహాయంతో పోలీసు వ్యవస్థ ఆధునికతను సంతరించుకున్న తీరు రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచింది. ఇ-కాప్స్ ప్రాజెక్టు (పోలీసు సర్వీసులకు ఇ-కంప్యూటరైజ్డ్ ఆపరేషన్స్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నెట్‌వర్క్‌ను అనుసంధానం చేసిన రాష్ట్రం అప్పట్లో దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని పోలీసు స్టేషన్లను మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవకాశం ఏర్పడింది. తగిన సమయంలో అత్యంత



వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబుతో క్యాబినెట్ సహచరులు అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, తదితరులు

వేగంగా అన్ని పోలీసు స్టేషన్లకు సమాచారాన్ని చేరవేసే ఆధునిక వ్యవస్థ ఏర్పడింది. దీంతో నేరాలను అదుపు చేయడం పోలీసులకు సులువయింది. ఆనాటి పరిమిత వనరుల దృష్ట్యా ఇ-కాప్స్ వ్యవస్థ తొలుత మూడు నగరాల్లోని 225 పోలీసు స్టేషన్లలో అమలు చేయడం జరిగింది. హైదరాబాద్‌లో 63 పోలీసు స్టేషన్లలో, విశాఖపట్నంలో 35, విజయవాడలో 29, శ్రీకాకుళం జిల్లాలో 43 పోలీసు స్టేషన్లలో, రంగారెడ్డి జిల్లాలో 55 పోలీసు స్టేషన్లలో అమలు జరిగింది. ఈ వ్యవస్థను ట్రాఫిక్ పోలీసు విభాగానికి కూడా విస్తరించడం జరిగింది.



నేషనల్ పోలీస్ అకాడమీ (అప్పా) ఆవరణలో కొత్తగా నిర్మాణమైన ఆడిటోరియం ప్రారంభం సందర్భంగా

## పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్

రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం పనితీరును ఎప్పటికప్పుడు విశ్లేషించడానికి, సామర్థ్యాన్ని, పనితనాన్ని అంచనా వేయడానికి పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ 'ఇంటలిజెన్స్ మెసెంజర్స్' ఏర్పాటు చేశారు. అన్ని జిల్లాలకు చెందిన పోలీసుస్టేషన్ల నుంచి రాష్ట్ర కేంద్రానికి తక్షణం డేటాను పంపే ఈ కొత్త నెట్‌వర్క్ వల్ల పోలీసుల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించడానికి వీలయింది.


శ్రీమతి జయప్రద, బుచ్చయ్య చౌదరిలతో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం

## కుటుంబ సలహా కేంద్రాలు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు (కుటుంబ సలహా కేంద్రాలు) ఏర్పాటు చేయించాము. వివాహ సంబంధమైన సమస్యల పరిష్కారం కోసం కౌన్సెలింగ్ చేసేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశాము. తొలుత 153 కేంద్రాలు పనిచేశాయి.



ఐపియస్ అధికారుల శిక్షణ శిబిరం ప్రారంభం సందర్భంగా ..మహేందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు

# పోలీసులకు శిక్షణ – ప్రజా బంధువులుగా పోలీసులు

ప్రజలకు పోలీసులు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని, పోలీసు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశాము. పోలీసుశాఖ బడ్జెట్‌లో 2% నిధులు పోలీసుల శిక్షణకోసం వెచ్చించాము. పోలీసులకు నిరంతర శిక్షణ ఇవ్వడం మూలంగా మంచి ఫలితాలు కనిపించాయి.

శిక్షణ ప్రభావం పోలీసులను ప్రజాబంధువులుగా మార్చింది. పోలీసు అకాడమీలో 36,000 మంది ఆఫీసర్లకు శిక్షణనిచ్చాము.

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో, ఇంగ్లాండ్‌లోని లండన్ నగరంలో ఏవిధంగానైతే పోలీసులకు పెట్రోలింగ్‌ను నిర్వహిస్తున్నారో.. ఆ తరహాలో పోలీస్ పెట్రోలింగ్‌ను 'రక్షక్' (Rakshak) అనే పేరుతో వివిధ వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగింది.

# గ్రే హౌండ్స్

'గ్రే హౌండ్స్' ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడం దేశంలోనే ప్రప్రథమం. గ్రేహౌండ్స్ ఒక ప్రత్యేక కమెండో యూనిట్. గ్రే హౌండ్స్‌కు గెరిల్లా ఆపరేషన్లలో, అటవీ ప్రాంతాల సంచారంలో శిక్షణనివ్వడంతోపాటు అధునాతన పరికరాలను రాష్ట్రం హెూంమంత్రిత్వశాఖ సమకూర్చింది. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైన సందర్భాల్లో మత ఘర్షణలు తలెత్తిన సమయాల్లో కూడా గ్రే హౌండ్స్ దళాలను వినియోగించడం జరిగింది. రాష్ట్రంలో వరదలు, తదితర ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సమయంలో కూడా గ్రే హౌండ్స్ దళాలను వినియోగించాము.



సీనియర్ పోలీసు అధికారులకు సూచనలు



గ్రేహౌండ్స్‌తో

# స్వచ్ఛమైన న్యాయం – సత్వర పరిష్కారం

ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ (ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్.) అంతర్జాతీయ అక్రిడిటేషన్ సంపాదించిన దేశంలోని మొట్టమొదటి ఫోరెన్సిక్ లేబరేటరీ. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, గోవా రాష్ట్రాలలో జరిగిన సంచలనాత్మక కేసుల పరిష్కారానికి ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్ పరిశీలనకు పంపారు.

బ్రిటన్, ఇటాలియన్ రాయబార కార్యాలయాలు కూడా తమ వద్దనున్న ముఖ్యమైన కేసులను ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్. పరిశీలనకు పంపటం జరిగింది.

## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

ఐటి రంగంలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి సాధించి పెద్ద పెద్ద ఐటి సంస్థలకు కేంద్రంగా నిలిచిన నేపథ్యంలో 2003 డిసెంబర్ 23న రాష్ట్రంలో ఒక సైబర్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఇక్కడ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతోపాటు ఇన్వెస్టిగేటింగ్ అధికారులకు అధునాతన పరికరాలను సమకూర్చడం జరిగింది.

## జైళ్లు


పోలీస్ ఉన్నతాధికారులతో వైజాగ్ తీరప్రాంత పరిశీలన ..

నేరస్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలోని జైళ్లు ప్రత్యేక చొరవను చూపడానికి జైళ్లలో పలు సదుపాయాలను కల్పించడం జరిగింది. నేరస్థులకు న్యాయం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ కోర్టులు, జైళ్ల మధ్య వీడియో లింకేజి 2001 జనవరి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. కోర్టులకు జైళ్లకు మధ్య వీడియో లింకేజిని అమలులోకి తేవడం దేశంలోనే ప్రపథమం. దీంతో ఏళ్లకొద్ది విచారణకు నోచుకోకుండా జైళ్లలో మగ్గే ఖైదీల కేసులు సత్వరం పరిష్కారమయ్యాయి. వీడియో లింకేజి పథకం విజయవంతం కావడంతో రాష్ట్రంలోని అన్ని సెంట్రల్ జైళ్లు, జిల్లా జైళ్లు, మండల జైళ్లు ముఖ్యమైన సబ్‌జైళ్లను కూడా విస్తరించడం జరిగింది.

అంతర్జాతీయ ప్రమాణాలతో 60 కోట్ల రూపాయలతో చర్లపల్లి, విశాఖ పట్టణాల్లో రెండు సెంట్రల్ జైళ్లను తీర్చిదిద్దాము. జైలు నుండి విడుదలైన అనంతరం  ఖైదీలు.. వివిధ వృత్తులలో ప్రావీణ్యత సంపాదించి జీవనం సాగించడానికి.. శిక్ష కాలంలోనే వారి అభిరుచికి అనుగుణ్యంగా అనేక వృత్తులలో శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ఖైదీలకు విద్య, యోగ

జైళ్లలో ఖైదీలకు ధ్యానం, యోగ, అక్షరాస్యత కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది. కరస్పాండెన్స్ కోర్సుల ద్వారా ఖైదీలకు ఉన్నత విద్యను అందించాము. బ్రహ్మకుమారీస్ సంస్థ,  రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, ప్రజా, అస్మిత, బాలరక్షణ సమితి వంటి అనేక స్వచ్ఛంద సంస్థలచే మహిళా ఖైదీలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగింది.


పోలీసు అధికారులతో ముచ్చటిస్తూ..




విశాఖ మహానాడు వేదికపై పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడుతో సమాలోచనలు..

# తెలుగుదేశం సంస్థాగతవ్యవహారాలలో ప్రధాన భూమిక

నిర్దిష్టమైన సిద్ధాంతాలతో, విధానాలతో ప్రాంతీయ పార్టీగా స్వర్గీయ ఎన్.టి. రామారావు స్థాపించిన 'తెలుగుదేశం'.. రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ వస్తోంది. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీకి దిశ, దశను నిర్ణయించే బాధ్యతను పార్టీ రాజ్యాంగం.. 'పోలిట్‌బ్యూరో'కు అప్పగించింది. పార్టీలోగానీ, ప్రభుత్వంలో ఉన్నప్పుడు గానీ ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. ముందుగా పోలిట్‌బ్యూరోలో చర్చించిన తర్వాత, సభ్యులందరి అభిప్రాయాలను స్వీకరించిన తర్వాతనే నిర్ణయాలు తీసుకోవడం ఆనవాయితీ. వేలాదిమంది నాయకులు ఉన్న పార్టీలో అత్యున్నత విధాన నిర్ణయాలను తీసుకొనే 'పోలిట్‌బ్యూరో'లో స్థానం లభించడం ఓ గొప్ప అవకాశం. అటువంటి అవకాశం నాకు 1992లోనే దక్కింది.





చిన్న వయస్సులోనే పార్టీ పోలిట్‌బ్యూరోలో సభ్యునిగా పని చేయడానికి వచ్చిన అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగాను. ముఖ్యంగా.. పేద, అణగారిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు లభించిన ప్రతి అవకాశాన్ని నేను సద్వినియోగం చేయగలిగాను. పార్టీలో అన్ని వర్గాలకు న్యాయం జరగడానికి నావంతు కృషి చేశాను. జాతీయ స్థాయిలోగానీ, రాష్ట్ర స్థాయిలోగానీ 'తెలుగుదేశం' నిర్వహించాల్సిన పాత్రను నిర్ణయించడంలో నా అభిప్రాయాలను చాలా స్పష్టంగా చెప్పేవాణ్ణి. శ్రీ నారా చంద్రబాబునాయుడు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా నాకు పోలిట్‌బ్యూరోలో సభ్యునిగా కొనసాగే అవకాశం లభించింది. ప్రభుత్వంలో ఉన్నప్పుడు.. వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూపొందించాల్సిన పథకాలను ముందుగా పార్టీలో చర్చించి ప్రభుత్వానికి నివేదించే సంప్రదాయాన్ని తెలుగుదేశం మొదట్నుంచి కొనసాగిస్తోంది. వివిధ వర్గాల ప్రజల ఇబ్బందులను, ఈతి బాధలను దృష్టిలో పెట్టుకొని, ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకొని ఆయా వర్గాలకు వీలైనంత ఎక్కువగా మేలు చేసే కార్యక్రమాల రూపకల్పనకు పార్టీపరంగా సూచనలు, సలహాలు, మార్గదర్శకం చేసే అవకాశాన్ని నేనెప్పుడూ వదులుకోలేదు. కొన్ని సందర్భాలలో పార్టీ భిన్నమైన విధానం తీసుకున్నప్పటికీ.. ప్రజల ఆకాంక్షలను తెలియపర్చడంలో నా బాధ్యతను ఎన్నడూ విస్మరించలేదు.



గవర్నర్ శ్రీ కృష్ణకాంత్‌తో చంద్రబాబునాయుడు, దగ్గుబాటి, అశోక్‌గజపతిరాజు, లాల్‌జాన్ బాషా, బి.వి.మోహన్‌రెడ్డి, భూమానాగిరెడ్డి, కోడెల శివప్రసాద్‌రావు, హరీశ్వర్‌రెడ్డి, వేణుగోపాలాచారి, ఎసి సుబ్బారెడ్డిలతో దేవేందర్ గౌడ్







తీర్మానాలపై సమాలోచనలు.. పార్టీ నేతలతో..

పార్టీ ప్రతినిధులు, పార్టీ ప్రజాప్రతినిధులు హాజరయ్యే మహానాడులో ప్రజా సమస్యలను, పార్టీ వ్యవహారాలను చర్చించడం జరుగుతుంది. ముసాయిదా తీర్మానాలను ఆమోదించిన తర్వాత వాటిని ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది. ఆ తీర్మానాలే ప్రభుత్వ విధానాల రూపంలో అమలు జరుగుతాయి. ఈ మొత్తం ప్రక్రియలో పోలిట్‌బ్యూరో సభ్యుడిగా నేను ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నాను. ముసాయిదా తీర్మానాల రూపకల్పన, వాటిని ప్రవేశపెట్టడం, ఆమోదించడం మొదలైన పార్టీ అంతర్గత వ్యవహారాలలో పార్టీ అధ్యక్షుడికి చేదోడువాదోడుగా నిలిచి.. పార్టీ సంస్థాగత వ్యవహారాలలో ప్రధాన భూమికను పోషించాను. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి, పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేశాను.



మహానాడు వేదికపై చంద్రబాబు, అశోక్ గజపతిరాజులతో



రక్తదాన శిబిరంలో..



నేత్ర పరీక్షల శిబిరంలో పాల్గొన్న సహచర నేత, మిత్రుడు ఎర్రం నాయుడుతో...



పార్టీ ఆధ్వర్యంలో పేదల పట్టాలకై జరిగిన ఉద్యమం సందర్భంగా..





పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో సమాలోచన..










పార్టీ చేపట్టిన ప్రజాందోళన కార్యక్రమాల్లో..



జాతీయస్థాయిలో మూడవ కూటమి ఏర్పాటు సందర్భంలో చంద్రబాబునాయుడు, జయలలిత, ములాయమ్‌సింగ్, అమర్‌సింగ్, బంగారప్ప, వైకో, చౌతాల, దేవేందర్‌గౌడ్



జాతీయ తృతీయ కూటమి నేతల సమావేశం: మూలయం సింగ్ యాదవ్, డా॥ ఫరూక్ అబ్దుల్లా, చౌతాల, అమర్‌సింగ్, గోస్వామి తదితరులతో చంద్రబాబు, ఎర్రం నాయుడు, దేవేందర్‌గౌడ్



ఢిల్లీ కిసాన్ ర్యాలీకి బయలుదేరిన అఖిలపక్ష రైతు నేతలకు రైల్వే స్టేషన్‌లో వీడ్కోలు.. కె. రామకృష్ణ, ఎర్రం నాయుడు, బండారు దత్తాత్రేయలతో దేవేందర్ గౌడ్



సహచర నేతలతో సంతోషకర సందర్భం



చంద్రబాబు, మురళీమోహన్‌లతో..



ఢిల్లీ కిసాన్ ర్యాలీలో..



అన్న ఎన్టీఆర్‌కు నివాళి..





చేవేళ్ల లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేసిన తూళ్ల వీరేందర్ గౌడ్ ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు, దేవేందర్ గౌడ్, తదితరులు..



# ప్రధాన ప్రతిపక్ష నేతగా
# ప్రజా ఉద్యమాలు – పోరాటాలు

2004-09 మధ్య కాలంలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం ఉపనేతగా ఉన్నప్పుడు. ప్రజా సమస్యలపై నేను అసెంబ్లీలో, బయట పాలకపక్షంతో అనేక సార్లు తలపడవలసి వచ్చింది. ప్రజల ప్రయోజనాల్ని, ముఖ్యంగా బడుగుబలహీన వర్గాల హితాన్ని విస్మరించి ఏకపక్షంగా, వివక్షతో ఒంటెత్తుపోకడలతో నిర్ణయాలు తీసుకొంటున్న పాలక పక్షంపై రాజీలేని పోరాటాలు చేయవలసి వచ్చింది. ఆ సమయంలో ఎదురైన ఇబ్బందులను, సమస్యలను ప్రజా మద్దతుతో అధిగమించడం జరిగింది. నా రాజకీయ జీవితంలో ఇదొక ప్రధాన అధ్యాయం. నేను చేసిన ఉద్యమాలలో కొన్నింటిని మాత్రమే ఇక్కడ ప్రస్తావించడం జరిగింది.



ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీసినప్పటికీ న్యాయం జరగనప్పుడు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ఉద్యమాలు చేయడం జరిగింది. 'గోదావరి జల సాధన యాత్ర' పేరిట సాగిన పాదయాత్ర.. అప్పటి ప్రభుత్వంపై ఎంతో ఒత్తిడి పెంచడానికి దోహదపడింది. దానివల్ల సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతల క్రమాన్ని ప్రభుత్వం మార్చుకోవడానికి ఇతరత్రా లోపాలను సరిచేసుకోవడానికి దోహదపడింది. అలాగే, తెలంగాణ ప్రాంతానికి వరప్రదాయని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఎగువన అక్రమంగా గోదావరిపై బాబ్లీ ప్రాజెక్టు కడుతున్నప్పుడు దానిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిన పరిస్థితుల్లో.. మేమే స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి..ప్రాజెక్టును అడ్డుకొనే యత్నం చేశాం. ఆ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పోలీసుల లాఠీ దెబ్బలు చవిచూడాల్సి వచ్చింది. అరెస్ట్‌లు అయ్యాం. ఆ తర్వాత ఆ అంశంపై సుదీర్ఘ పోరాటమే చేయాల్సి వచ్చింది. బాబ్లీ ప్రాజెక్టు సమస్యలను కేంద్రం దృష్టికి, జాతీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లాం. అప్పుడు అధికారంలో ఉన్నవారిని నిద్రలేపాం. ప్రజల సాగునీటి, త్రాగునీటి కష్టాలను, ఇబ్బందులను తెలియజెప్పగలిగాం. తద్వారా.. తెలంగాణలోని 7 జిల్లాల ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా మావంతు ప్రయత్నం, కృషి చేశాం.




ఆ తర్వాత చెప్పకోదగ్గది- సంక్షేమ హాస్టళ్లయాత్ర - అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష కోట్లు పైబడి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో.. బడుగు, బలహీన వర్గాలవారి పిల్లలు నివాసం ఉండే సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వానికి ప్రాధాన్యతలు తెలియజెప్పి పేద విద్యార్థులకు న్యాయం చేయడానికి.. ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులు, మరుగు దొడ్లకు నోచని హాస్టళ్లల్లోని విద్యార్థులు.. బహిర్భూమికి వెళితే అక్కడ పాముకాట్లకు, తేళ్ల కాట్లకు గురై ప్రాణాలు కోల్పోయిన హృదయ విదారక సంఘటనల్ని సభ్యసమాజానికి తెలియజెప్పాము. సమాజ సంపద సృష్టికర్తలైనప్పటికీ.. దేశంలో అవలంబించిన ఆర్థిక విధానాల వల్ల పేదలుగా మిగిలిపోయిన పిల్లలు ప్రభుత్వ హాస్టళ్లలో పడుతున్న కడగండ్లను సభ్య సమాజం దృష్టికి తెచ్చేందుకు, అలాగే ప్రభుత్వంలో కదలిక తెచ్చేందుకు 'సంక్షేమ హాస్టళ్ల'లో అక్కడి విద్యార్థులతో కలిసి కటికనేలపై నిద్రించాము. హాస్టళ్ల విద్యార్థుల్లో మనో ధైర్యం నింపాం.

ఇక.. నిలువనీడ, గూడు లేని పేదలకు కనీసం 60 గజాల స్థలం కేటాయించకుండా.. సెజ్‌ల పేరుతో, పారిశ్రామిక కారిడార్‌ల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పాలకపక్షం ఇష్టానుసారం సంతర్పణ కావిస్తుంటే.. ప్రభుత్వ చర్యలను నిలదీశాము, ఎండగట్టాము. ప్రజలకు వాస్తవిక పరిస్థితులను వివరించాము. పేదల కాలనీలకు వెళ్లి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఉద్యమించాం. పేదల బాధల్ని, సమస్యల్ని నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా ప్రజలకు సహజన్యాయం జరిగేందుకు కృషి చేయడం జరిగింది.





నదిలో పూజలు చేసి జలాలను శిరస్సుపై జల్లుకుంటున్న దేవేంద్రన్న, ఇతర నేతలు

# గోదావరి జలసాధన యాత్ర

2004లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో తొలుత 26 భారీ, మధ్యతరహా నీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో దాదాపు 50% నిధులను సాగునీటి రంగంపై ఖర్చు చేయడానికి ప్రతిపాదించారు. అయితే, తెలంగాణ ప్రజల అవసరాలు తీర్చే భారీ ప్రాజెక్టులు అందులో లేవు. తెలంగాణ ప్రాంత మధ్యతరహా ప్రాజెక్టులకు నామమాత్రపు నిధులు కేటాయించారు. పైగా, తెలంగాణ ప్రాంతంలో ఉపయోగించాల్సిన జలాలను వేరే ప్రాంతాలకు మళ్లించడానికి సంకల్పించారు. జలయజ్ఞం పేరుతో నిధులు, నీళ్ల దోపిడీకి రంగం సిద్ధమైన ఆ సమయంలో ప్రధానప్రతిపక్ష ఉపనేతగా, తెలంగాణ ప్రతినిధిగా ఈ ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతను నేను స్వీకరించాను. తెలంగాణకు కూడా మిగతా ప్రాంతాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఇచ్చి.. అభివృద్ధి పర్చాలని, ముఖ్యంగా తెలంగాణాలో సాగునీటి రంగానికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని అప్పటి ముఖ్యమంత్రిని పలు వేదికల నుంచి కోరడం జరిగింది. గోదావరి జలాలను వినియోగంలోకి తెచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (స్టేజి-2), ఎల్లంపల్లి, దేవాదుల ఎత్తిపోతల, ప్రాణహిత-చేవెళ్ల మొదలైన ప్రాజెక్టులను చేపట్టినట్లయితే దాదాపు 120 టీఎంసీల జలాలు అందుబాటులోకి వచ్చి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో సాగునీరు, త్రాగునీరు అందించగలగడమే కాకుండా జంట నగరాలకు త్రాగునీరు అందించే అవకాశం లభిస్తుందని, తెలంగాణలో శాశ్వతంగా కరువు నివారణ జరుగుతుందని అసెంబ్లీలో, బయట అనేక వేదికల ద్వారా తెలియజేయడం జరిగింది.



ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ముందుగా చేపట్టాలని, దేవాదులను పూర్తి సామర్థ్యంతో చేపట్టాలని డిమాండ్ చేశాము. స్థానిక అవసరాలు తీరిన తర్వాతనే మిగిలిన జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలన్న న్యాయమైన కోరికను ప్రభుత్వానికి నివేదించాము. అయినప్పటికీ.. ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదు. అనేక సాకులు, సాంకేతిక కారణాలు చూపి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని తేల్చేసింది. అయితే, అదే సమయంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా సాధ్యమో తెలియజేస్తూ 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, హైదరాబాద్' ఒక సమగ్ర నివేదికను రూపొందించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి సవివరంగా తెలియజేశారు. ఆ సమావేశంలో నేను కూడా పాల్గొన్నాను. వారు అందించిన నివేదికను అందరూ చదివి వాస్తవాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో స్వయంగా నేనే చొరవ తీసుకొని దానిని ఒక పుస్తకంగా ప్రచురించి శాసనసభ్యులందరికీ పంపించాను. అసెంబ్లీలో ఆ అంశాన్ని ప్రత్యేకంగా చర్చకు తీసుకురావడం జరిగింది. ఆ పుస్తకాన్ని అసెంబ్లీ స్పీకర్‌గారి ద్వారా ముఖ్యమంత్రికి అందజేశాం.



ప్రతిపక్ష నేతగా, వెనుకబడిన తెలంగాణాప్రాంత ప్రతినిధిగా జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ సహించలేకపోయాను. నిజానికి, తెలంగాణలో ప్రతీది పోరాటాల ద్వారానే సమకూరాయి. ఏదీ అయాచితంగా రాలేదు. తెలంగాణా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే తప్ప ప్రభుత్వం దిగిరాదని తేలిపోవడంతో.. పార్టీ సహచరులతో, నాయకత్వంతో చర్చించి 'గోదావరి జలసాధన యాత్ర' పేరుతో ఉద్యమించాలని నిర్ణయం తీసుకున్నాము. అందుకు సహచర నాయకులందరూ నాకు మద్దతు తెలిపారు. ఈ ఉద్యమం ప్రారంభించడానికి ఎంతో కసరత్తు చేశాము. జిల్లా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం జరిగింది. జిల్లాలవారీగా కలెక్టరేట్ల ముందు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాము. తెలంగాణకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని చివరి క్షణం వరకు ఒప్పించడానికి ప్రయత్నించాము. కానీ, ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదు.

ప్రభుత్వ మొండివైఖరితో విసిగి ఇక ప్రజల్లోనే తేల్చుకోవాలనే ఉద్దేశంతో జనవరి 28, 2006న ఆదిలాబాద్‌జిల్లా, మంచిర్యాల సమీపంలోని పాలవాగు నుంచి గోదావరి జలసాధన యాత్ర మొదలైంది. 24 రోజుల పాటు ఏకబిగిన 8 జిల్లాల్లో సుమారు 500 కి.మీ పాటు ఈ పాదయాత్ర సాగింది. అప్పటి ప్రభుత్వం ఈ ఉద్యమానికి రాజకీయ దురుద్దేశాలను ఆపాదించింది. అస్థిత్వం కోసం చేస్తున్న ఉద్యమంగా చిత్రీకరించింది. రాజకీయ రాద్ధాంతంగా అభివర్ణించింది. మేము ఉద్యమం ప్రారంభించిన ప్రాంతంలో కాంగ్రెస్‌నేతలు శుద్ధి యాత్ర నిర్వహించారు. మా దిష్టిబొమ్మలు కాల్చారు. జలయజ్ఞాన్ని అడ్డుకుంటున్న దుర్మార్గులమని నిందించారు. వారి వెనకనే ప్రాణహిత నీళ్లు వచ్చేస్తున్నాయంటూ నమ్మబలికారు.



గోదావరి సాక్షిగా చేయిచేయి కలుపుదాం.. అన్యాయాలు సరిచేద్దామంటూ దేవేందర్ గౌడ్ పాదయాత్ర విజయానికి చేతులు కలిపిన నేతలు

నేను చేసిన పాదయాత్రలో తెలంగాణకు చెందిన అన్ని జిల్లాల తెలుగుదేశంపార్టీ నేతలు నాతోపాటు పాల్గొన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో మద్దతు తెలిపారు. ముఖ్యంగా రైతులు, మహిళలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఎక్కడికక్కడ ప్రజలు తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ఈ యాత్రలో అనేక సమస్యలు ఎదురైనప్పటికీ ప్రజల మద్దతుతో వాటిని అధిగమించాము. 'గోదావరి జలసాధన యాత్ర'ను విజయవంతంగా పూర్తి చేయగలిగాము. తెలంగాణ చరిత్రలో.. ఈ ఉద్యమానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా, తెలంగాణాలో ప్రాజెక్టులు కట్టకుండా గోదావరి జలాలను తరలించుకువెళ్లాలన్న అప్పటి ప్రభుత్వ ప్రయత్నానికి గండిపడింది. ప్రాంతాల మధ్య అసమానతలను ప్రభుత్వం ఏవిధంగా పెంచి పోషిస్తున్నదో ప్రజలకు అర్థం అయింది. ప్రభుత్వ వివక్ష వల్ల అప్పటికే బలపడుతున్న తెలంగాణవాదంలో.. 'నదీజలాలపై ప్రజల హక్కులు అన్నది' అంతర్భాగమైంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ చైతన్యంతో సంఘటితమై తమ హక్కుల కోసం ఉద్యమించేందుకు గోదావరి జలసాధనయాత్ర నాంది ప్రస్తావనగా ఉపయోగపడింది.

మా కృషి ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపడతామని ప్రకటించింది. అయితే, తదనంతర పరిణామాలలో..అధికారంలో ఉన్నవారు ఆ ప్రాజెక్టును ఒక అవినీతి వనరుగా ఉపయోగించుకున్నారే తప్ప ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కడగండ్లను తీర్చాలనే చిత్తశుద్ధిని చూపలేదు. ప్రాజెక్టును ప్యాకేజీలుగా విడగొట్టి క్రాంటాక్టర్లకు అప్పజెప్పి మొబిలైజేషన్ అడ్వాన్సులు అప్పజెప్పారు. హెడ్‌వర్క్స్ చేపట్టకుండానే కాలువలు తవ్వారు. ఆ విధంగా ఆ ప్రాజెక్టులో కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతి జరిగింది. 10 వేల కోట్ల అంచానాతో మొదలై.. ఆ తర్వాత 32 వేల కోట్లకు చేరింది. కాగా, ప్రజల అవసరాలకోసం ఉపయోగపడాల్సిన ప్రాజెక్టు అధికార పార్టీ నేతల ఎన్నికల అవసరాలకు సొమ్ము సమకూర్చే కాంట్రాక్టర్ల పరమై ఎటువంటి పురోగతి లేకుండా నిలిచిపోయింది.



హైదరాబాద్ సెక్రటరియేట్‌లో సీనియర్ నేతలు..


ప్రజల హక్కులకై నినదించిన గళాలు.. చంద్రబాబుతో నేతలు


మన నీటిని మనమే కాపాడుకుందాం అంటూ దారిపొడవునా ఉత్తేజభరిత ప్రసంగాలు



దేవేందర్ గౌడ్ సాగించిన పాదయాత్రలో ప్రముఖ నేతలు..



ప్రజల అభినందనలు స్వీకరిస్తూ.. అభివాదాలు చేస్తూ సహచర నేతలతో,
కార్యకర్తలతో ఉత్సాహంగా అడుగులు వేస్తున్న గోదావరి జలసాధన సారథి





బంజారా బాలికలతో ఉద్యమ సారథి, అవధుల్లేని ఆనందంతో
నృత్యాలు చేస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు



చేతుల్లో చెయ్యి వేసి ఆప్యాయంగా దీవిస్తున్న అవ్వ



బస్సు ప్రయాణికులకు విజయచిహ్నాన్ని చూపిస్తూ అభివాదం




అప్పర్ మానేరు ప్రాజెక్టు నీటి వివరాలు పరీక్షిస్తున్న ఉద్యమ సారథి



అగ్రనేతలు సి.హెచ్. రాజేశ్వరరావు, కడియం శ్రీహరి, పెద్దిరెడ్డిలతో కలిసి..
నీళ్లు లేక ఎండిపోతున్న ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉద్యమసారథి దేవేందర్ గౌడ్



పాదయాత్ర పొడవునా.. ప్రజల్ని చైతన్యపరచడానికి అలుపెరగని
అనర్గళ ప్రసంగాలు







పాదయాత్ర ముగించుకొని బహిరంగ సభాస్థలికి వచ్చిన దేవేందర్ గౌడ్‌కు చంద్రబాబునాయుడి ఆత్మీయ ఆలింగనం



రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్న మహారాష్ట్ర దుర్మార్గంపై కేంద్రం స్పందించాలంటూ  మీడియా ద్వారా డిమాండ్ చేస్తున్న దేవేందర్ గౌడ్



బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లిన దేవేందర్ గౌడ్ నేతృత్వంలో తెదేపా బృందాన్ని అడ్డుకున్న మహారాష్ట్ర పోలీసులు



లాఠీలతో విరుచుకుపడిన మహారాష్ట్ర పోలీసులు.. పలువురికి తీవ్ర గాయాలు, ఉద్రిక్తత



టిడిపి అగ్రనేతలతో పోలీసుల వాగ్వాదం..

# 'బాబ్లీ' ఉద్యమం

తెలంగాణ చరిత్రలో 'బాబ్లీ' ఉద్యమం ఒక ప్రధాన అధ్యాయం. తెలంగాణ ప్రాంతంలో ప్రధాన ప్రాజెక్టు అయిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు గర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వం.. దొంగచాటుగా, నియమనిబంధనలకు విరుద్ధంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. 2005 మే లో ఈ అక్రమకట్టడం ఉదంతాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తెలుగుదేశం పార్టీ తరఫున మేము తీసుకువెళ్లాము. శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్న నేను బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వానికి వివరించాను. నిర్మాణం జరుగుతున్న తీరుతెన్నులకు సంబంధించిన ఫోటోలను స్పీకర్‌కు, ప్రభుత్వానికి అందించాను. అయినప్పటికీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది. మహారాష్ట్ర నిర్మిస్తున్నది చెక్‌డ్యామ్ మాత్రమేనని ఒక టిఎంసీ సామర్థ్యం నీళ్లు కూడా పోవని కొందరు వాదించారు. అయితే, తెలుగుదేశం శాసనసభాపక్షం తరఫున నాతోపాటు తెలంగాణ నేతలందరం బాబ్లీని సందర్శించాము. తిరిగొచ్చాక అక్కడి పరిస్థితులపై ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చాము. ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఆ తర్వాత పార్లమెంట్‌లో ఈ అంశాన్ని తెలుగుదేశం ఎంపీలు లేవనెత్తడం జరిగింది. తదనంతర పరిణామాల్లో ప్రధానిని అఖిలపక్షంగా మేమంతా ఇతరపార్టీలతో కలిసి వినతి పత్రం ఇచ్చాము. తెలుగుదేశం శాసనసభాపక్షం బాబ్లీని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా.. మహారాష్ట్ర పోలీసులు అనుచితంగా వ్యవహరించి విచక్షణారహితంగా జరిపిన లాఠీచార్జిలో అనేకమంది నాయకులు గాయపడ్డారు. దానిపై తెలంగాణలోని 7 జిల్లాలు భగ్గుమన్నాయి. ప్రజాగ్రహం పెల్లుబికింది. ఎస్సారెస్పీ ఆయకట్టును పరిరక్షించుకోవాలన్న ఆకాంక్ష ప్రజల్లో వ్యక్తం అయింది.






బాబ్లీ అంశాన్ని లేవనెత్తిన తెలుగుదేశం శాసనసభ పక్షం



బాబ్లీ నిర్మాణపు పనుల ఫోటోలను అసెంబ్లీ లాబీలో ప్రదర్శిస్తున్న టిడిపి నేతలు



బాబ్లీ నిర్మాణం నిలుపుదల చేసేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేసిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు..



మహారాష్ట్ర పోలీసుల క్రౌర్యాన్ని నిరసిస్తూ దీక్షకు దిగిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు



బాబ్లీతో సహా 14 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణపు పనుల ఫోటోలను వీక్షిస్తున్న అఖిలపక్ష నేతలు







మహారాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా.. నదీ గర్భంలో అక్రమంగా బాబ్లీ నిర్మాణం చేస్తున్నదని నిర్ధారణకు వచ్చిన చంద్రబాబు, దేవేందర్ గౌడ్, ఇతర నేతలు..





బాబ్లీ వల్ల తెలంగాణ ప్రాంతానికి ఏర్పడిన ముప్పుపై ఉదాసీనత చూపిన కేంద్ర వైఖరిని నిరసిస్తూ.. దేశ రాజధానిలో కదంతొక్కిన తెదేపా అగ్రనాయకత్వం.



అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన సభలో చంద్రబాబునాయుడు,
చాడా వెంకటరెడ్డి, తదితరులతో దేవేందర్ గౌడ్.



నాటి ప్రధాని డా॥ మన్మోహన్‌సింగ్‌కు వినతిపత్రం.. చంద్రబాబునాయుడు, ఎర్రం నాయుడు, నాగం జనార్ధన్‌రెడ్డిలతో దేవేందర్ గౌడ్.



బాబ్లీని ఆపండి
ప్రధానికి అఖిలపక్షం వినతి
చర్యకు మన్మోహన్ హామీ
వదిలిపెట్టం!
Invoke Article 256: Naidu
BJP wants all-party team to go to site
బాబ్లీపై టిడిపికి ప్రధాని షాక్
ఇదేం రాజకీయం!
ఇక మహా సంగ్రామమే
సోనియా జోక్యం అవశ్యం



సంక్షేమయాత్రకు స్వీకారం : దేవేందర్ గౌడ్, కడియం శ్రీహరి, మోత్కుపల్లి, శ్రీమతి ప్రతిభా భారతి, మందా జగన్నాధం, జెఆర్ పుష్పరాజ్, రమేష్ రాథోడ్ తదితరులు..





రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు.



సంక్షేమ హాస్టల్ సందర్శన



# బడుగువర్గాల సంక్షేమ యాత్ర


సంక్షేమ రాజ్యస్థాపన ప్రభుత్వాల లక్ష్యం కావాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు స్పష్టం చేస్తున్నాయి. జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న పేదలు, బడుగు బలహీనవర్గాల వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పుడు మాత్రమే ఆర్థిక అంతరాలు, అసమానతలు తగ్గుతాయి. ముఖ్యంగా సమాజ సంపద సృష్టిలో భాగస్వాములుగా ఉన్న కార్మికులు, పేదల పిల్లలకు విద్యావకాశాలు కల్పించాలి. తరతరాలుగా ఈ వర్గాల వారు విద్యకు దూరమవుతున్నారు. చదువుకుంటున్న కొద్దిశాతం మంది పట్ల కొన్ని ప్రభుత్వాలు చూపుతున్న ఉదాసీనత, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలా మంది విద్యకు దూరమవుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఒకప్పుడు పేదలు, బడుగు బలహీనవర్గాల వారి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దిన సంక్షేమ వసతి గృహాలు రానురాను నిధుల సమస్యతో ఇతరత్రా కారణాలతో మురికికూపాలుగా మారిపోయాయి.

ప్రభుత్వాల ప్రాధాన్యతలు మారిపోయి ఆర్థికాభివృద్ధి పేరుతో పరిశ్రమలకు వేలకోట్ల రూపాయల రాయితీలు, వసతులు కల్పిస్తూ.. సంక్షేమ హాస్టళ్ల బడ్జెట్‌ను తగ్గించడం ఆనవాయితీగా మారింది. పేరుకే సంక్షేమం తప్ప ఆ వసతి గృహాల్లోని పిల్లలకు సరియైన ఆహారం, ఇతర సదుపాయాలు లేకపోవటం అన్నది పరిపాటిగా మారింది. వందలాది మంది విద్యార్థినులు నాలుగే నాలుగు మరుగుదొడ్లతో సరిపెట్టుకోవాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నిచోట్ల స్నానం చేయడానికి నీళ్లు లేక... విద్యార్థులు చెరువులు, కుంటలకు వెళ్లి అందులో దిగి ప్రాణాలు పోగొట్టుకున్న విషాద సంఘటనలు జరిగాయి.


సంక్షేమ హాస్టళ్ల పట్ల ఉదాసీనంగా వ్యవహరించటంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి.. సంక్షేమ హాస్టళ్ల వసతులను మెరుగుపర్చడానికై.. 2004-09 మధ్య కాలంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఉపనేతగా ఉన్న నేను చేసిన 'సంక్షేమ హాస్టళ్ల యాత్ర'.. రాష్ట్రంలో పెను దుమారం రేపింది. హాస్టళ్ల విద్యార్థులతోపాటు నిద్రపోవడం, అక్కడి సమస్యలను బాహ్య ప్రపంచానికి తెలియజెప్పడం జరిగింది. దాంతో, ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీశాయి. హైకోర్టు, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ వంటి సంస్థలు స్పందించి ప్రభుత్వానికి దిశానిర్దేశం చేశాయి.


సంక్షేమయాత్రలో ప్రజలకు అభివాదాలు















రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లను సందర్శించినపుడు అనేక దారుణ పరిస్థితులు కన్పించాయి.

ప్రతి హాస్టల్‌లో పారిశుద్ధ్యలేమి, దుర్గంధ వాతావరణం.

వసతి గృహాల్లో అందుతున్న సౌకర్యాల గురించి అడిగనపుడు విద్యార్థులు చెప్పిన విషయాలు మనసును కలచివేశాయి.

ఉడికీఉడకని అన్నం తింటున్నారు. స్నానం చేయడానికి, దుస్తులు ఉతుక్కోవడానికి నీళ్లు రావు.

కనీస వైద్య సదుపాయాలు లేక రోగాలపాలై కొందరు మృత్యువాత పడ్డారని తెలిసింది.

కాళ్లు చాపుకోవడానికి కూడా స్థలం లేని ఇరుకు గదిలో పదుల సంఖ్యలో నిద్రిస్తున్న అభాగ్యులు కనిపించారు.

హాస్టళ్లలోనే రాత్రి వేళల్లో పడుకొన్నాం. విద్యార్థులకు మనోధైర్యం కల్పించాం.







పేదల హక్కుల పరిరక్షణలో రాజీలేని పోరాటం చేస్తామని బహిరంగ సభ సాక్షిగా స్పష్టం

# పేదల ఇళ్ల స్థలాలకై పోరాటం

సృష్టిలోని ప్రతి మనిషికి అనుభూతులు, అవసరాలు ఒకే విధంగా ఉంటాయి. ప్రకృతి ధర్మాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి. సూర్యోదయంతో పనులకు ఉపక్రమించి సూర్యాస్తమయం తర్వాత నిద్రపోవడానికి గూడుకు చేరుకుంటారు. అయితే, తరతరాలుగా భారత సమాజంలో వ్రేళ్లూనుకొని పోయిన ఆర్థిక సామాజిక అంతరాలు కారణంగా కొద్దిమంది వద్ద మితిమీరిన సంపద పోగుపడగా, కోట్లాది మందికి కనీసం తలదాచుకోవడానికి ఇంత స్థలం దొరికే పరిస్థితి లేదు. కొన్ని ప్రభుత్వాలు స్వార్థంతో, అవినీతితో కొందరికి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను ధారాదత్తం చేస్తూ.. పేదలకు 60 గజాల జాగాలను కూడా ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. దీనివల్ల గూడులేని పేద కుటుంబాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది.



నివేశన స్థలాలు లేక రోడ్డుపక్కనే గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్న పేదలు..



ఇళ్ల స్థలాల ఉద్యమానికి మహిళల మద్దతు



పాదయాత్ర పొడవునా అర్జీలు సమర్పించిన పేదలు..



తమ గూడును ప్రభుత్వం ఉంచుతుందో లేదోనన్న భయాన్ని వ్యక్తం చేస్తున్న బాధితులు.

ఇంకోపక్క ఆర్థిక సంస్కరణల పేరుతో పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది ఎకరాలను పేరు, ఊరు లేని సంస్థలకు కట్టబెడుతూ.. పేదలు నివసిస్తున్న స్థలాల్లోని గుడిసెలను బలవంతంగా కూలదోస్తున్నారు. వారిని రోడ్డున పడేస్తున్నారు. సామాజిక అశాంతి ఏర్పడుతున్నది. 2004లో ప్రధాన ప్రతిపక్ష ఉపనాయకుడిగా ఉన్న నేను ప్రభుత్వ విధానాలను దుయ్యబడుతూ.. పేదలపక్షాన నిలబడి వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ఉద్యమించడం జరిగింది. ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్లను బలవంతంగా ఖాళీ చేయించే దుర్మార్గాన్ని ప్రశ్నించాము. చట్టంలో మార్పు తెచ్చి ఇంటి జాగా పొందటం అన్నది ప్రతిఒక్కరికి జన్మహక్కుగా సంక్రమించే రోజు రావాలన్నది నా ఆశయం.



దేవేంద్రన్న చేస్తున్న భూ పోరాటానికి మద్ధతు పలికిన మైనార్టీ సోదరులు, సోదరీమణులు



ఆశీర్వదించిన ఆడపడుచులు





పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూముల వేలం తక్షణమే నిలిపివేయాలని, ప్రాణాలైనా అర్పించి పేదలను కాపాడుతామని ప్రభుత్వానికి అల్టిమేటం

# వ్యవసాయ మద్దతు ధరలపై ఉద్యమం

వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పులపాలై పెద్దఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో.. రైతులకు అండగా నిలబడి వారు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సాగించిన ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించడం జరిగింది. ఈ సమస్య తీవ్రతను తెలియజేయడానికి అసెంబ్లీలో ఆనాడు తెలుగుదేశం లెజిస్లేచర్‌పార్టీ ధర్నా చేపట్టింది. ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఆ ఉద్యమాల ఫలితంగా రైతులకు చాలావరకు న్యాయం జరిగింది.



అసెంబ్లీలో తెలుగుదేశం నేతల బైఠాయింపు



నిరసనగా అసెంబ్లీ లాబీలో నేతల నిద్ర



అర్ధరాత్రి వేళ నేతల తరలింపు







ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు - పోలీసుల దమనకాండకు వెరవని వైనం






THE HINDU

HOME NEWS OPINION BUSINESS SPORT SCIENCE ENTERTAINMENT LIFE & STYLE SOCIETY THREAD

TODAY'S PAPER SPORT OPINION NATIONAL INTERNATIONAL BUSINESS LIFE FEATURES MISCELLANEOUS IN SCHOOL

TODAY'S PAPER

# Devender Goud quits Telugu Desam Party

JUNE 24, 2008 00:00 IST
UPDATED: OCTOBER 09, 2016 10:00 IST

Turning point: T. Devender Goud, senior Telugu Desam Party leader, seeks his mother's blessings at his Banjara Hills residence in Hyderabad on Monday. | Photo Credit: - Photo: Mohd. Yousuf

Special Correspondent

HYDERABAD: The crisis in Telugu Desam over Telangana deepened on Monday when two senior leaders from the region, T. Devender Goud and E. Peddi Reddy, resigned from the party.

Mr. Goud who is considered number two in the party, a polit bureau member and Deputy Leader of the Telugu Desam Legislature Party, went a step further and resigned from the Assembly too saying he would now devote his time and energy to the formation of a separate Telangana state.

Other senior leaders, Kadiam Srihari and Ch. Rajeswara Rao who openly supported Mr. Goud were expected to follow suit but deferred their decision to a later date.

Though Mr. Goud did not spell out his future course of action, his supporters and Mr. Peddi Reddy threw enough hints to the effect that they could float a new political party for achieving Telangana. The party would be all-encompassing having pan-Telangana appeal and take all sections into its fold.

Clearly, the objective appears to be to capitalise on the perceived loss of credibility of Telangana Rashtra Samiti (TRS) leadership and failure of Congress and Telugu Desam to take a separate Telangana stand.

Mr. Goud kept the media and his supporters waiting for over five hours at his Banjara Hills residence before emerging out at around 4 p.m to make a brief speech. Amidst slogan shouting by his supporters, he declared that he would henceforth fight for the cause of Telangana and that in a democracy one has to respect the wishes and sentiments of the people.

‘Second rate citizens’

He said he had to leave TDP with a heavy heart, a party that gave birth to his long political career. He had joined the party with the blessings of its founder NTR and the people. He would seek the people’s blessings again for achieving separate Telangana. “I cannot be oblivious to the injustice meted to the region and the people’s aspirations and the way they are reduced to second rate citizens,” he said. Mr. Peddi Reddy too spoke on similar lines.

But Telugu Desam president N. Chandrababu Naidu who is on “Mee Kosam yatra” in Srikakulam remained unfazed when he stated that the party was more important than individuals. He is believed to have spoken to Mr. Goud not to press for his resignation but the latter appeared unrelenting. Other TDP leaders too followed in his footsteps, making light of the two leaders quitting the party.



Outlook
Goud declares Telangana as separate stat
Top TDP leader quits for Telangana caus
Telangana issue Sonia's top priority: NTP
Devender Goud proposes 'self-rule'
Devender Goud strengthens hopes for Telangana state
ew party may boost Telangana
mand
తెలంగాణకు ప్రాధాన్యమిస్తా
Telangana Movement Gains Momentum




నవ తెలంగాణ ప్రజా పార్టీ లోగో ఆవిష్కరణ..




# ప్రజాభీష్టానికి అనుగుణంగా కఠిన నిర్ణయాలు


రాజకీయాలెప్పుడూ యథాతథస్థితిలో ఉండవన్నది ఓ కఠోర వాస్తవం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయాలు నిత్యం మారుతూ ఉంటాయి. నిజానికి, అన్ని వ్యవస్థలు ప్రజల అవసరాలను తీర్చడానికి తమనుతాము తీర్చిదిద్దుకోవాలి. రాజకీయవ్యవస్థసైతం ఈ అంశాన్ని అనివార్యంగా గుర్తించాలి, గౌరవించాలి, తదనుగుణంగా మార్పులు చేసుకోవాలి. మొదట్నుంచీ నేను చెబుతున్నది కూడా ఇదే! ప్రజల మనోభావాలను గుర్తెరిగి, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయడం అలవాటు చేసుకున్న నేను నా రాజకీయ జీవితంలో.. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఏనాడు వ్యక్తిగత లాభనష్టాలను బేరీజు వేసుకోలేదు.

'గోదావరి జలసాధన యాత్ర' సందర్భంగా అనేక గ్రామాలు పర్యటించినపుడు.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి మనోభావాలు నాకు అర్థమయ్యాయి. తెలంగాణ సొంత రాష్ట్రంగా ఏర్పడాలన్న బలమైన ఆకాంక్ష ప్రజల్లో ఉండటం నేను గమనించాను. నిజానికి, పరిపాలన వికేంద్రీకరణ జరగాలని, దానివల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నది నా ప్రగాఢ విశ్వాసం. ఈ విషయాన్ని పార్టీ వేదికపైన ఎన్నోసార్లు చర్చించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల వల్ల అది సాధ్యం కాలేదు. భౌగోళికంగా తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయి, అన్నదమ్ముల్లా












ప్రచార రథంలో ప్రజల చెంతకు



సహకరించుకుంటే అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తారని చెప్పాను. ప్రజలు కోరుకున్నదీ, ఇప్పుడు జరుగుతున్నదీ అదే! రాజకీయాల్లోకి యువత రావాలని, అన్ని స్థాయిల్లో నూతన నాయకత్వం రాగలిగితే, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వారు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తారని ఆశించాను. రాజకీయ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకురావాలని, ప్రజాస్వామిక వ్యవస్థ నిండుదనంతో పనిచేయాలని భావించాను. ఈ ఆలోచనా విధానాన్ని ఆచరణలో పెట్టాలని నాలో బలంగా ఉండేది. ఆ నేపథ్యంలోనే ఆనాటి పరిస్థితులు, ప్రజల అభీష్టం మేరకే 'నవతెలంగాణ పార్టీ' ని స్థాపించడం జరిగింది. నవతెలంగాణ పార్టీ ఏర్పాటుచేశాక 'తెలంగాణ ఆత్మగౌరవయాత్ర' చేపట్టి తెలంగాణలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను సందర్శించడం జరిగింది. ఆ సమయంలో నాకు అనేక అంశాలు గమనంలోకి వచ్చాయి. మంత్రిగా పలు బాధ్యతలలో తలమునకలుగా ఉన్నప్పుడుకంటే ఎక్కువ విషయాలు ఆ సమయంలో నాకు క్షుణ్ణంగా తెలుసుకొనే అవకాశం లభించింది. పార్టీ ఏర్పాటు తర్వాత ఢిల్లీ వెళ్లి జాతీయ పార్టీల ముఖ్యనేతలను, శ్రీమతి సోనియాగాంధీగారిని, అద్వానీగారిని, మిగతా ముఖ్యనేతలను కలుసుకొని ఇక్కడి పరిస్థితులను వారికి వివరించి తెలంగాణ ఏర్పాటునకు సహకరించమని కోరడం జరిగింది. కొంతకాలానికే ప్రముఖ సినీనటులు శ్రీ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటుచేయడం, యువతలో కొత్త ఆశలు చిగురించడం గమనించాను. యువతకు పుష్కలంగా అవకాశాలు వస్తాయన్న అంచనా వేయడంతో 'నవతెలంగాణ'ను 'ప్రజారాజ్యం'లోకి విలీనం చేయడం జరిగింది. ఇదంతా ప్రజల సంక్షేమం; భవిష్యత్తులో రాజకీయ వ్యవస్థ మంచివారితో ముందుకు సాగాలనే సదుద్దేశంతోనే చేయడం జరిగింది. అయితే, కొన్నిసార్లు మనం అన్నీ అనుకున్నట్లు జరగవు. కారణాలు ఏవైనా నేను ఆశించిన ఫలితాలు రాలేదు. అయితే, తెలంగాణవాదం బలపడటానికి, అంతిమంగా తెలంగాణ ఏర్పడటానికి నేను తీసుకున్న నిర్ణయాలు చాలా దోహదపడ్డాయి.










తెలంగాణ ఐటీ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ విద్రోహ దినం–
మీడియాతో మాటాడుతున్న కొండా లక్ష్మణ్ బాపూజీ, దేవేందర్ గౌడ్ తదితరులు..
తన పర్యటనలో వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ, వారి ఇబ్బందులను తెలుసుకుంటూ..





తెలంగాణ అమర వీరులకు నివాళి.



దేవేందర్ గౌడ్‌తో గద్దర్ తదితరులు..


తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు పరామర్శ










దేవేందర్ గౌడ్ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపిన నేతలు.. కొండా లక్ష్మణ్ బాపూజీ, డా॥ లక్ష్మణ్, పెద్దిరెడ్డి, ప్రొ. హరగోపాల్ తదితరులు



సిపిఐ నారాయణతో..



శ్రీమతి విజయశాంతితో..



దేవేందర్ గౌడ్ దీక్షకు సంఘీభావం తెలిపిన నేతలు.. గద్దర్, శ్రీమతి విజయశాంతి, పెద్దిరెడ్డి తదితరులు..















జిల్లాల పర్యటనలో సంఘీభావం ప్రకటించిన నేతలు, పోటెత్తిన ప్రజలు.. విరామం ఎరుగని ప్రయాణం సందర్భంగా దేవేందర్ గౌడ్‌కు ఆరోగ్య పరీక్షలు, కుటుంబ సభ్యుల పరామర్శ..



ప్రొఫెసర్ జయశంకర్, విద్యాసాగర్ రావులతో..



టీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో, దత్తాత్రేయ తదితరులు



గోదావరి నదీ తీరాన సహచర నేతలతో...



గోదావరిపై ఎగువున అక్రమంగా నిర్మించిన ప్రాజెక్టుల కారణంగా తగ్గుతున్న జలాలను పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర నేతలు..



మసకబారిన బడుగుల జీవితాలకు భరోసా.. వృత్తిదారులతో దేవేందర్ గౌడ్ మమేకం..



యాదవులు, గీత కార్మికులు, చేనేతలు, మత్స్యకారులు, గోండ్లు, వికలాంగులు, వడ్రంగులు,
కుమ్మరులు, వడ్డెరులు, క్షురకులు, బీడీ మహిళా కార్మికులు, డోలు వాయిద్య కారులు, మైనార్టీలు, సిక్కులు, సింగరేణి కార్మికులు, రైతులు ఇంకా పలు వృత్తిదారులతో..







తెలంగాణ వాదానికి జాతీయ పార్టీల మద్దతు కూడగట్టేందుకు ఢిల్లీ పర్యటన..శరద్ యాదవ్, అజిత్ సింగ్, జార్జ్‌ఫెర్నాండేజ్ లతో సమావేశం



సిపిఐ నేతలు ఏబి బర్ధన్, డి.రాజా, సురవరం సుధాకర్‌రెడ్డి తదితరులతో..





ప్రత్యేకరాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటునకు
మద్ధతు ఇవ్వాలని ప్రత్యేక రైల్‌లో ఢిల్లీ వెళ్లి
బీజేపీ అగ్రనేత ఎల్.కె. అద్వానీని
కలిసిన దేవేందర్ గౌడ్, సంఘీభావాన్ని
తెలిపిన అద్వానీ..









ప్రత్యేక రాష్ట్రంగా 'తెలంగాణ' ఏర్పాటు కొరకు ప్రత్యేక రాష్ట్ర బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడానికి తాత్సారం జరుగుతున్న సమయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు నవ తెలంగాణ పార్టీ అధినేత దేవేందర్ గౌడ్ నేతృత్వంలోని బృందం 10- జన్‌పథ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీతో భేటీ అయింది. ఆ సందర్భంగా దేవేందర్ గౌడ్ దాదాపు 30 ని॥ల పాటు శ్రీమతి సోనియా గాంధీకి 1953 నుండి జరిగిన చరిత్ర క్రమాన్ని వివరించి ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాల్సిన అవసరాన్ని తెలియజెప్పారు. "సరైన సమయంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామని మీరు చెప్పారు. దానికి ఇంతకంటే సరైన సమయం ఉండదు. అన్ని పార్టీలు తెలంగాణను కోరుకుంటున్నాయి. బిల్లు పెట్టండి మద్ధతు ఇస్తామంటున్నాయి. మీరే చొరవ చూపాలి" అని దేవేందర్ గౌడ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.



శ్రీమతి సోనియాగాంధీకి వినతి పత్రం అందిస్తున్న దేవేందర్ గౌడ్, పెద్దిరెడ్డి తదితరులు..






ప్రజలకు అభివాదం.. పీఆర్పీ అధినేత చిరంజీవితో దేవేందర్ గౌడ్..










తన నివాసానికి వచ్చిన పవన్‌కళ్యాణ్‌తో ముచ్చటిస్తున్న సందర్భం.







వేదికపై నేతలు.. చిరంజీవి, శివశంకర్, పి. ఉపేంద్ర తదితరులు..



ప్రచార వేదికపై పవన్ కళ్యాణ్‌తో




## రాజ్యసభ సభ్యునిగా..

నా రాజకీయ జీవితంలో రాజ్యసభ సభ్యునిగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలపాత్ర పోషించడం ఓ ప్రధాన అధ్యాయం. 2012లో నేను రాజ్యసభకు ఎంపికయ్యాను. ఆ సమయంలో.. తెలంగాణ మలిదశ ఉద్యమం తీవ్రంగా ఉంది. ఆ నేపథ్యంలో నేను.. రాజ్యసభను వేదికను చేసుకొని ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు కావల్సిన ఆవశ్యకతను వివరిస్తూ సమగ్రంగా అన్ని విషయాలను ప్రస్తావించాను. ఒకవిధంగా చెప్పాలంటే.. తెలంగాణ సమస్యను, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను  దేశ ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆవిష్కరించగలిగానని భావిస్తాను. తెలంగాణపై జాతీయస్థాయిలో దాదాపుగా ఏకాభిప్రాయం రావడానికి నా ప్రసంగం నాంది పలకడం నాకు సంతృప్తిని కలిగించే అంశాలలో ఒకటి. రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన 6 సంవత్సరాలలో నాకు అనేక మంది జాతీయ పార్టీల నేతలు మరియు ప్రాంతీయ పార్టీ నేతలతో చక్కటి స్నేహ సంబంధాలు ఏర్పడ్డాయి. వారితో  దేశానికి సంబంధించిన అనేక అంశాలపై పరస్పరం చర్చించుకోవడం నాకు మరిచిపోలేని అనుభూతులు.

రాజ్యసభ సభ్యునిగా నాకు లభించిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగ పర్చుకొన్నాను. ముఖ్యంగా.. రక్షణ, రైల్వే, ఓబీసీ, ఎథిక్స్, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి మొదలైన కీలక పార్లమెంటరీ కమిటీల్లో సభ్యుడిగా ఉండి దేశంలోని అనేక ప్రాంతాలలో పర్యటించి అక్కడి స్థితిగతులను, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం లభించింది. ఓబీసీ కమిటీకి సభ్యుడిగా నేను చేసిన సూచనల్లో కొన్నింటిని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. అదేవిధంగా.. రాష్ట్రం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి నా వంతు కృషి చేశాను. నాకు కేటాయించిన నిధులను పూర్తిగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాను.










ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్‌లో 'బిసిసిఇ' 'కానిస్టిట్యూషనల్ గోల్స్' (రాజ్యాంగ లక్ష్యాలు) అనే అంశంపై నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, కేంద్ర విదేశాంగ సహాయమంత్రి ఎంజె. అక్బర్, జెపి(యు) అధినేత శరద్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు టి.దేవేందర్ గౌడ్, ఆనంద భాస్కర్, కేంద్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ మాడభూషి శ్రీధర్, మాజీ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ హెచ్.ఎస్. బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో వక్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలను 'బిసిసిఇ' పుస్తక రూపంలో ప్రచురించింది.




రాజ్యసభలో 'తెలంగాణ' అంశాన్ని ప్రస్తావించి, ప్రత్యేక రాష్ట్రంగా ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజెప్పిన సందర్భం





వివిధ ప్రజా సమస్యలపై పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసిన టీడీపీ ఎంపీలకు సంఘీభావం తెలిపిన జాతీయ పార్టీల నాయకులు తదితరులు..







నాటి విమానయాన శాఖామంత్రి ప్రఫుల్ పటేల్ తో..



తెలగాణ సమస్యలపై వినతి పత్రం అందిస్తున్న దేవేందర్ గౌడ్, పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్, సారయ్య, తదితరులు




చేనేత రంగం సంక్షోభంపై జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో రాపోలు ఆనంద భాస్కర్ తదితరులతో...



ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడితో..




వివిధ పార్లమెంటరీ కమిటీలలో సభ్యునిగా టి. దేవేందర్ గౌడ్ కేంద్ర మంత్రి ప్రకాశ్‌జవదేకర్ తదితరులతో...



ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీకి సాదర కరచాలనం



పార్టీ సీనియర్ సహచరులు కేంద్రమంత్రి
అశోక్ గజపతిరాజుతో ఆత్మీయంగా..!







కుటుంబ సభ్యులతో కలిసి గణతంత్ర వేడుకల్ని వీక్షిస్తూ..!







రాష్ట్రపతి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక విమానంలో పయనించిన సందర్భంగా.. కుమారులు డా॥ వినయేందర్, వీరేందర్ గౌడ్‌లతో...



ఢిల్లీ నివాసంలో.. సహచర టీడీపీ పార్లమెంట్ సభ్యులతో..
ఎడమ నుండి : కె.రామ్మోహన్ నాయుడు, కేశినేని నాని, మురళీ మోహన్, గల్లా జయదేశ్ దేవ్, తోట నర్సింహం, సుజనా చౌదరి, నిమ్మల కిష్టప్ప, అవంతి శ్రీనివాస్, కొనకళ్ల నారాయణ.



# RAJYA SABHA
# 2012 - 2014



(Sitting First Row from L to R) : Shri S. Bal Shekar (Secretary-General, Lok Sabha), Dr. Gyan Prakash Pilania, Dr. Prabha Thakur, Shri Sitaram Yechury, Dr. V. Maitreyan, Shri Satish Chandra Misra, Shri Ravi Shankar Prasad, Dr. Karan Singh, Shri Prasanta Chatterjee, Dr. Mahendra Prasad, Dr. Najma A. Heptulla, Dr. K.P. Ramalingam, Shri Prakash Javadekar, Shri Jairam Ramesh (Minister), Shri D. Raja, Shri G.K. Vasan (Minister), Shri Vayalar Ravi (Minister), Shri K. Rahman Khan (Minister), Prof. P.J. Kurien (Hon'ble Deputy Chairman), Shri Sushil Kumar Shinde (Minister and Leader of the House, Lok Sabha), Dr. Manmohan Singh (Hon'ble Prime Minister and Leader of the House), Shri M. Hamid Ansari (Hon'ble Chairman), Smt. Meira Kumar (Hon'ble Speaker, Lok Sabha), Shri Arun Jaitley (Hon'ble Leader of Opposition, Rajya Sabha), Shri Kariya Munda (Hon'ble Deputy Speaker, Lok Sabha), Shri A.K. Antony (Minister), Shri Ghulam Nabi Azad (Minister), Shri Anand Sharma (Minister), Shri Rajeev Shukla (Minister of State), Shri Jesudasu Seelam (Minister of State), Shri Birendra Prasad Baishya, Dr. E.M. Sudarsana Natchiappan (Minister of State), Shri Motilal Vora, Shri Shanta Kumar,Dr. T. Subbarami Reddy, Shri Pramod Tiwari, Shri Naresh Agrawal, Shri Shashi Bhusan Behera, Shri Sukhendu Sekhar Roy, Prof. Ram Gopal Yadav, Shri Shivanand Tiwari, Shri Rishang Keishing, Shri Shumsher K. Sheriff (Secretary-General, Rajya Sabha).

(Standing First Row from L to R) : Shri Devender Goud T. Shri C.P. Narayanan, Dr. C.P. Thakur, Shri Murli Deora, Shri Thaawar Chand Gehlot, Dr. Barun Mukherji, Shri Raghunandan Sharma, Shri Joy Abraham, Shri Shantaram Naik, Shri Arvind Kumar Singh, Shri Alok Tiwari, Shri P. Rajeeve, Shri M.P. Achuthan, Shri Vinay Katiyar, Prof. Saif-ud-Din Soz, Shri Birender Singh, Shri Balwinder Singh Bhunder, Shri Ishwar Singh Dr. Ram Prakash, Shri Mohd. Ali Khan, Shri N. Balaganga, Dr. M.S. Gill, Dr. Vijaylaxmi Sadho, Prof. Alka Balram Kshatriya, Smt. Rajani Patil, Smt. Vasanthi Stanley, Shri A.A. Jinnah, Shri S. Thangavelu, Shri Husain Dalwai, Dr. Bharatkumar Raut, Shri Ananda Bhaskar Rapolu, Dr. Janardhan Waghmare, Smt. Wansuk Syiem, Dr. Prabhakar Kore, Smt. Naznin Faruque, Shri Basawaraj Patil, Shri D.P. Tripathi Shri Mahendra Singh Mahra, Shri Palvai Govardhan Reddy, Dr. M. Rama Jois, Shri Tapan Kumar Sen, Shri Vijay Jawaharlal Darda, Shri Avinash Rai Khanna, Smt. Smriti Zubin Irani, Shri Narendra Kumar Kashyap.

(Standing Second Row From L to R) : Smt. Jaya Bachchan, Ms. Anu Aga, Shri K.C. Tyagi, Shri Ram Vilas Paswan, Shri H.K. Dua, Shri Ram Kripal Yadav, Shri N.K. Singh, Smt. Kanak Lata Singh, Shri Rangasayee Ramakrishna, Shri Tarini Kanta Roy, Shri A.V. Swamy, Shri Sabir Ali, Dr. Bhushan Lal Jangde, Dr. Anil Kumar Sahani, Dr. Kanwar Deep Singh, Shri Shadi Lal Batra, Shri P. Bhattacharya, Shri A.W. Rabi Bernard, Shri Salim Ansari Shri Narendra Budania, Shri Ashk Ali Tak, Shri G.N. Ratanpuri, Dr. Pradeep Kumar Balmuchu ,Shri Veer Singh, Shri Avtar Singh Karimpuri, Shri Santiuse Kujur, Shri Shyamal Chakraborty, Shri Biswajit Daimary, Shri Rama Chandra Khuntia, Shri Aayanur Manjunatha, Shri Bharatsinh Prabhatsinh Parmar, Shri Rabinarayan Mohapatra, Dr. R. Lakshmanan, Shri K.R. Arjunan, Shri Ali Anwar Ansari Shri Bhagat Singh Koshyari, Shri T. Rathinavel, Shri Mangala Kisan, Shri Shivpratap Singh, Shri Ram Jethmalani, Shri Pankaj Bora.

(Standing Third Row From L to R) : Shri C.M. Ramesh, Shri Brajesh Pathak, Shri Dharmendra Pradhan, Prof. S.P. Singh Baghel, Shri T.M. Selvaganapathi, Dr. Rajeev Chandrasekhar, Shri Jugul Kishore, Shri Darshan Singh Yadav, Shri Praveen Rashtrapal, Dr. T.N. Seema, Smt. Jharna Das Baidya, Shri Kaptan Singh Solanki, Dr. K.V.P. Ramachandra Rao, Shri K.N. Balagopal, Shri Rajiv Pratap Rudy, Shri Amar Singh, Shri Lalhming Liana Dr. Bhalchandra Mungekar, Smt. T. Ratna Bai, Chaudhary Munavver Saleem, Shri Md. Nadimul Haque, Smt. Vandana Chavan, Smt. Renubala Pradhan, Shri Jaiprakash Narayan Singh, Shri Balbir Punj, Shri Sanjay Raut, Shri Anil Desai, Shri Naresh Gujral, Shri Dilip Kumar Tirkey, Shri Bhubaneswar Kalita, Shri Natuji Halaji Thakor, Shri Mukut Mithi, Shri Derek O' Brien, Shri Srinjoy Bose, Prof. Rajpal Singh Saini, Shri D. Bandyopadhyay, Shri Piyush Goyal, Dr. Chandan Mitra.

(Standing Fourth Row From L to R) : Shri Dhiraj Prasad Sahu, Shri Vivek Gupta, Shri Tarun Vijay.

A.R.Dutt & Son
Mob. 9310174704



# Rajya Sabha 2014 - 2016




**Sitting First Row from L to R** : Shri Anoop Mishra (Secretary-General, Lok Sabha), Shri Rajiv Pratap Rudy (Minister), Shri R.K. Sinha, Shri Dilip Kumar Tirkey, Dr. Mahendra Prasad, Shri A. Navaneethakrishnan, Shri Devender Goud T., Shri Tiruchi Siva, Shri T.K. Rangarajan, Dr. E.M. Sudarsana Natchiappan, Dr. K.P. Ramalingam, Shri D. Raja, Shri Piyush Goyal (Minister), Shri Prakash Javadekar (Minister), Smt. Smriti Zubin Irani (Minister), Shri Thaawar Chand Gehlot (Minister), Shri Suresh Prabhu (Minister), Smt. Sonia Gandhi (Chairperson, UPA), Shri Arun Jaitley (Minister and Leader of the House, Rajya Sabha), Shri Narendra Modi (Hon'ble Prime Minister), Shri M. Hamid Ansari (Hon'ble Chairman, Rajya Sabha), Smt. Sumitra Mahajan (Hon'ble Speaker, Lok Sabha),Prof. P.J. Kurien (Hon'ble Deputy Chairman, Rajya Sabha), Shri Ghulam Nabi Azad (Leader of Opposition, Rajya Sabha), Dr. Manmohan Singh (Ex-Prime Minister), Shri M. Venkaiah Naidu (Minister), Shri Manohar Parrikar (Minister), Dr. Najma A. Heptulla (Minister), Shri Jagat Prakash Nadda (Minister), Shri Birender Singh (Minister), Shri Mukhtar Abbas Naqvi (Minister), Shri C.M. Ramesh, Shri Sanjay Raut, Shri V.P. Singh Badnore, Dr. Satyanarayan Jatiya, Shri Sukhendu Sekhar Roy, Prof. Ram Gopal Yadav, Shri Sharad Yadav, Shri Sitaram Yechury, Shri Sharad Pawar, Dr. Karan Singh, Shri Shumsher K. Sheriff (Secretary-General, Rajya Sabha).

**Standing First Row from L to R** : Dr. Chandan Mitra, Shri M.J. Akbar, Shri Rangasayee Ramakrishna, Shri D.P. Tripathi, Shri Aayanur Manjunatha, Shri Mani Shankar Aiyar, Shri Motilal Vora, Smt. Wansuk Syiem, Kumari Selja, Shri Balwinder Singh Bhunder, Shri Bhupinder Singh, Shri P.L. Punia, Shri Husain Dalwai, Dr. Bhalchandra Mungekar, Shri Shantaram Naik, Shri Bashistha Narain Singh,Shri Ram Nath Thakur, Shri Jesudasu Seelam, Shri V. Hanumantha Rao, Shri P. Bhattacharya, Smt. B. Jayashree, Dr. Vijaylaxmi Sadho, Dr. V. Maitreyan, Shri Paul Manoj Pandian, Smt. Sasikala Pushpa, Shri Tarun Vijay, Shri Veer Singh, Dr. Bhushan Lal Jangde, Smt. Naznin Faruque, Shri S. Thangavelu, Shri Joy Abraham, Shri Nazir Ahmed Laway, Mir Mohammad Fayaz, Smt. Rajani Patil, Shri A.K. Selvaraj, Dr. M.S. Gill, Shri Abdul Wahab, Shri Mukut Mithi, Smt. Kanak Lata Singh, Shri Vishambhar Prasad Nishad,Shri Javed Ali Khan, Dr. Chandrapal Singh Yadav, Shri Neeraj Shekhar, Shri Alok Tiwari, Shri Arvind Kumar Singh, Shri Naresh Agrawal, Shri Palvai Govardhan Reddy,Shri Vijay Jawaharlal Darda.

**Standing Second Row From L to R** : Dr. K.V.P. Ramachandra Rao, Shri K. Rahman Khan, Shri K.K. Ragesh, Shri C.P. Narayanan, Shri K.N. Balagopal, Shri K.C. Tyagi, Smt. Bimla Kashyap Sood, Shri Anil Madhav Dave, Shri Rajeev Chandrasekhar, Shri Chunibhai Kanjibhai Gohel, Shri Dhiraj Prasad Sahu, Dr. K. Keshava Rao, Dr. Anil Kumar Sahani, Smt. Thota Seetharama Lakshmi, Smt. Kahkashan Perween,Dr. T.N. Seema, Shri Garikapati Mohan Rao, Shri Mahendra Singh Mahra,Dr. Pradeep Kumar Balmuchu, Shri T. Rathinavel, Smt. Vijila Sathyananth, Shri Parimal Nathwani, Shri Majeed Memon, Dr. R. Lakshmanan, Shri K.R. Arjunan, Shri Rajpal Singh Saini, Shri Ram Kumar Kashyap, Shri Rajaram, Shri Madhusudan Mistry, Shri Ananda Bhaskar Rapolu, Shri A.W. Rabi Bernard Shri Jugul Kishore. Dr. Sanjay Sinh, Shri Narendra Kumar Kashyap, Shri Salim Ansari, Shri Santiuse Kujur, Shri Dilipbhai Pandya, Shri Meghraj Jain,Shri Bhupender Yadav, Shri Shamsher Singh Manhas, Shri Ajay Sancheti, Shri Harivansh, Shri Avinash Rai Khanna, Shri Ravi Prakash Verma. Prof. M.V. Rajeev Gowda, Shri Rajeev Shukla.

**Standing Fourth Row From L to R)** : Shri K.T.S. Tulsi, Shri Avinash Pande, Smt. Vandana Chavan, Shri Vayalar Ravi, Shri Narendra Kumar Swain, Dr. C.P. Thakur, Shri Ram Narain Dudi, Shri Lal Sinh Vadodia, Shri Basawaraj Patil, Shri Ranvijay Singh Judev, Shri Ashk Ali Tak, Shri Amar Shankar Sable, Shri Munquad Ali, Shri Narendra Budania, Shri Narayan Lal Panchariya, Shri Ritabrata Banerjee, Shri Md. Nadimul Haque,Shri Shankarbhai N. Vegad, Mahant Shambhuprasadji Tundiya, Shri Mansukh L. Mandaviya, Shri Anil Desai, Shri Anubhav Mohanty, Shri S. Muthukaruppan, Shri Pavan Kumar Varma, Shri Ambeth Rajan, Shri Vivek Gupta

Photo by : Anuj datt



mentary panel sought
k into defections
Governor K. Rosaiah and former Home Minister Devender Goud
k launch in the city on Monday. — PHOTO: K.V.S. GIRI
ఎంపీ నిధులతో దత్తత గ్రామ అభివృద్ధి: దేవేందర్‌గౌడ్
వ్యక్తుల చుట్టూ తిరిగే వ్యవస్థ వ
సంసద్ ఆదర్శ్ గ్రామాల అభివృద్ధికి
ప్రధానికి ఎంపి గౌడ్ లేఖ
మహేశ్వరం, మే 23: సంసద్ ఆదర్శ గ్రామాల కేంద్ర సహకారం లేకపోవడంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించడం లేదని కేవలం ఎంపిల కోటా నిధులతోనే దత్తత తీసుకున్న గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, విషయంపై త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని రాజ్యసభ సభ్యుడు టి.దేవేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో తన ఎంపి కోటా నిధులు
హైదరాబాద్-శ్రీశైలం
రహదారి విస్తరణ నా కృషి ఫలితమే..
ప్రధానికి ఎంపీ దేవేందర్ గౌడ్ లే
హైదరాబాద్,ఆంధ్రప్రభ : ప్రధాన నరేంద్రమోడికి టీడీపీ సీనియర్ నేత, రా సభ్యుడు టి. దేవేందర్‌గౌడ్ శనివారం లేఖ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మ భోజన పథకం మరింత సమర్థవంతంగా య్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాన రాసిన లేఖలో పేర్కొన్నారు.
మధ్యాహ్న భోజనం పథకం ద్వా పిల్లలు పాఠశాలలో చేరడానికి మార్గం ఏర
ఈ విషయాన్ని తాను సమైక్యాంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు అవకాశం తనకు దక్కిందన్నారు. ఈ పథకం అమలుకు ప్రత్యేక తీసుకోవాలని ఆయన కోరారు.
తం.. రావిర్యాల చెరువు
నియంతృత్వానికి దారితీస్తున్నది
రాజ్యసభ సభ్యుడు దేవేందర్‌గౌడ్
'రాజకీయాలకతీతంగా గ్రామాలాభివృద్ధికి సహకరించాలి'
మధ్యాహ్న భోజనం పథకానికి కేంద్ర నిధులు పెంచండి
గత పాలకులవల్లే తెలంగాణ వెనుకబాటు
జలు కోరిన పాలనేనా ఇది?
చట్ట సభల్లో చర్చలకు పరిణతి రావాలి
ప్రజల ఆకాంక్షలను గౌర





బ్రిటన్ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో

# దేశ, విదేశీనేతలతో.. ప్రముఖులతో

నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో అధికారికంగా వివిధ దేశాలు పర్యటించే అవకాశం లభించింది. అధికారిక పర్యటనలతోపాటు, కొన్ని సందర్భాల్లో పలు దేశాలను వ్యక్తిగత హోదాలో పర్యటించడం జరిగింది. ఎవరైనా, తమ విదేశీ పర్యటనల్లో ఎక్కువ భాగం చారిత్రక, పర్యాటక స్థలాలను సందర్శించడానికి ఉత్సాహం చూపడం సర్వసాధారణం. అయితే, నాకు చిన్నతనం నుంచి ఆయా దేశాల భౌగోళిక, చారిత్రక పరిస్థితులతోపాటు అక్కడి పాలనావ్యవస్థలు పనిచేసే తీరును తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువ. ప్రపంచంలో దాదాపు 3 వేల సంవత్సరాలపాటు కొనసాగిన రాచరికాలు కుప్పకూలడం, సైనిక నియంతృత్వాలు అంతం కావడం, సోషలిస్ట్, కమ్యూనిస్ట్  వ్యవస్థలు ప్రజాగ్రహానికి గురికావడం మొదలైన రాజకీయ, సామాజిక మార్పులు ఏవిధంగా చోటుచేసుకున్నాయో పుస్తకాల ద్వారా ఇతరత్రా మార్గాల ద్వారా తెలుసుకున్నప్పటికీ.. స్వయంగా వెళ్లి పరిశీలించే అవకాశం లభిస్తే బాగుంటుందని అనుకునేవాణ్ణి. అటువంటి అవకాశం యాదృచ్ఛికంగా లభించినందుకు ఎంతో సంతోషంగా ఉంటుంది. అధికార పర్యటనల నిమిత్తం ఆయా దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి పర్యాటక స్థలాలలతోపాటు ఆ ప్రాంతంలోని పాలనావ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తున్నాయో, సామాజిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి ఆ పర్యటనలు నాకు ఉపయోగపడ్డాయి.

నేను రాష్ట్ర హోంమంత్రిగా ఉన్నప్పుడు అమెరికాలోని ప్రధాన నగరమైన న్యూయార్క్‌ను సందర్శించాను. అతిపెద్ద వాణిజ్యనగరమైన న్యూయార్క్‌లో సహజంగానే శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యతాంశంగా ఉంటుంది. ఇంత పెద్ద నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి అక్కడి పోలీసు యంత్రాంగం ఏవిధంగా పనిచేస్తున్నది, వారు ఉపయోగిస్తున్న పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల భాగస్వామ్యం మొదలైన అనేక అంశాలను అడిగి తెలుసుకున్నాను. న్యూయార్క్ పోలీసు చీఫ్‌ను కలుసుకున్నప్పుడు అక్కడి 'పోలీసింగ్'లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని దీటుగా ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు వారు చేపడుతున్నటువంటి మార్పులు, తదితర విషయాలను చర్చించుకోవడం జరిగింది. ప్రత్యేకంగా చెప్పుకోవల్సింది అక్కడి జైళ్ల వ్యవస్థ. నేరస్థుల్లో పరివర్తన తేవడానికి, జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు.. విడుదల అనంతరం సాధారణ జీవితం గడపడానికి అవసరమైన వివిధ వృత్తులలో వారికి శిక్షణ అందించడం నన్ను ఆకర్షించింది. ఇంకా అక్కడ అమలు జరుగుతున్న పలు సంస్కరణలు ఆకట్టుకున్నాయి. లండన్‌లో పర్యటించినప్పుడు కూడా బ్రిటీష్ పోలీస్, స్కాట్‌లాండ్ పోలీస్ వ్యవస్థల పనితీరును పరిశీలించడం జరిగింది. పూర్తిగా కాకపోయినా, చాలా వరకు పోలీసు శాఖలో, జైళ్ల వ్యవస్థలో ఆ తరహా విధానాలు అమలు జరగడానికి నావంతు కృషి చేశాను.



అమెరికా ఉపాధ్యక్షుడు జాన్‌కెర్రీతో.. సహచర నేతలు, సిఎం చంద్రబాబుతో

నేను జరిపిన విదేశీ పర్యటనల్లో 'పీపుల్స్ రిపబ్లిక్  చైనా' సందర్శన ప్రత్యేకమైనది. 2000 సంవత్సరంలో చైనా నుంచి వచ్చిన అధికారిక ఆహ్వానం మేరకు అక్కడి రాజకీయ, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ బృందానికి నేను నేతృత్వం వహించాను. ఇప్పుడంటే చైనాకు సంబంధించిన అనేక విశేషాలు మనకు తెలుస్తున్నాయి. కానీ, ఆనాటికి.. చైనా ఎవరికీ అర్థం కాని ఓ బ్రహ్మ పదార్థం. అతిపెద్ద దేశమైన చైనా.. ఇంచుమించుగా మనతోపాటు ఒకేసారి స్వతంత్రం సాధించుకుంది. వారసత్వంగా అనేక సమస్యలతో ముఖ్యంగా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో సతమతమైన చైనా స్వల్పకాలంలోనే  ఏవిధంగా ఆర్థికంగా పురోగమించింది? ఇతర దేశాల సహాయ సహకారాలు లేకుండా.. సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి పర్చుకొని నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు మొదలైన రంగాల్లో అనూహ్యమైన ప్రగతిని ఏవిధంగా సాకారం చేయగలిగింది? ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా ఏవిధంగా అవతరించింది? అందుకు దోహదం చేసిన అంశాలేమిటి? మొదలైన వాటిని తెలుసుకోవాలన్న ఉత్సుకత నాలో ఎంతో ఉండేది. 15 రోజులపాటు చైనాలో మేము చేసిన పర్యటనలో అనేక అబ్బురపరిచే సంఘటనలను, సన్నివేశాలను చూడటం జరిగింది. క్షణం వృథా చేయకుండా అక్కడి ప్రజలు కష్టపడుతున్న తీరు, పనిపట్ల శ్రద్ధ, ఎనలేని దేశభక్తి మొదలైన వాటిని గ్రహించగలిగాను. బీజింగ్‌తోపాటు అనేక నగరాలను సందర్శించాము. గ్రేట్‌వాల్ ఆఫ్ చైనాను చూసినపుడు కలిగిన అనుభూతి, స్వేచ్ఛ కోసం కాలేజీ విద్యార్థులు ఉద్యమించి ప్రాణాలర్పించిన తియాన్‌మన్ స్క్వేర్‌ను సందర్శించినపుడు కలిగిన ఉద్వేగాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ముఖ్యంగా, ఆధునిక చైనా వైతాళికుడిగా పేర్కొనదగ్గ 'మావో' యొక్క భౌతిక కాయాన్ని భద్రపర్చిన మ్యూజియంను సందర్శించి ఆ మహానేతకు అంజలి ఘటించడం మర్చిపోలేని అనుభూతి. ఆ విధంగా చైనా పర్యటనలో అనేక అనుభవాలు కలిగాయి. వివిధ స్థాయిల నేతలతో జరిపిన చర్చలు, సమావేశాల సందర్భంగా అక్కడి వ్యవస్థల పనితీరుపై అవగాహన కలిగింది. చైనాలో జరిపిన 15 రోజుల పర్యటన నా జీవితంలో ఓ అరుదైన అనుభూతి, అనుభవంగా మిగిలిపోయింది.

హైదరాబాద్‌లో 'జాతీయ క్రీడలు' నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం లభించినపుడు, క్రీడల నిర్వహణ కమిటీకి నన్ను అధ్యక్షుడిగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నియమించారు. అప్పుడు దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఆసియా క్రీడలు జరుగుతుండటంతో.. ఆ క్రీడల నిర్వహణను అధ్యయనం చేయడానికి సియోల్ వెళ్లాను. ఆ సందర్భంలోనే మలేషియా, థాయిలాండ్, సింగపూర్, హాంకాంగ్, జపాన్ మొదలగు దేశాల్లో పర్యటించాను. అక్కడి అధునాతన రవాణా, మౌలిక సదుపాయాలను తెలుసుకోగలిగాను. వ్యక్తిగత పర్యటనలలో భాగంగా నేను ఎక్కువగా యూరప్ దేశాలలో పర్యటించాను. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్, బెల్జియం.. ఇంచుమించుగా అన్ని దేశాలు వెళ్లాను. ప్రపంచ నాగరికతకు, అభివృద్ధికి దోహదం చేసిన ఫ్రెంచి విప్లవం మొదలుకొని అనేక అంశాలను చరిత్ర పుస్తకాల్లో చదువుకున్న నేను.. స్వయంగా అక్కడి అభివృద్ధిని, సంస్కృతిని ప్రత్యక్షంగా చూడటం జరిగింది.



ప్రతిష్టాత్మక సైబర్ టవర్ ప్రాంగణంలో





నాటి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు డా॥ ఉల్ఫెన్‌సన్, సిఎం చంద్రబాబులతో దేవేందర్ గౌడ్

నాటి కేంద్ర ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా, అసోం సిఎం ప్రఫుల్లకుమార్ మహంతలతో..





చైనాలో జరిపిన అధికార పర్యటనలో.. జ్ఞాపిక అందజేత..
సహచర పార్టీ నేతలు నిమ్మకాయల చినరాజప్ప, పయ్యావుల కేశవ్, తదితరులు..



నాటి భారత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్‌తో



నాటి ప్రధాని వాజ్‌పేయికి రాష్ట్ర సమస్యలపై వినతిపత్రం అందిస్తూ..

పది ఏళ్లపాటు, 1994 నుండి 2004 వరకూ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్న నాకు.. ప్రపంచంలోని అనేక దేశాల నుండి హైదరాబాద్‌కు అధికారిక పర్యటనల నిమిత్తం వచ్చిన విదేశీ ప్రముఖులను కలుసుకొని వారితో వివిధ అంశాలు చర్చించే అవకాశం లభించింది. ఆయా నాయకులతో పరస్పరం అనేక విషయాలను, అనుభవాలను పంచుకోవడం జరిగింది. హైదరాబాద్ వచ్చిన ప్రముఖుల్లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, బ్రిటన్ ప్రధాని టోని బ్లేయర్, చైనా ప్రీమియర్, సింగపూర్ ప్రధాని ఇంకా అమెరికా ఉపాధ్యక్షుడు అల్ గోరే తదితరులను కలుసుకునే అవకాశం లభించింది.

నా అధికారిక విధుల్లో భాగంగా విదేశీ ప్రముఖులతోపాటు దేశ ప్రముఖులను కూడా అధికారిక సమావేశాలలో కలుసుకోవడం, ఆయా అంశాలపై చర్చించడం జరిగేవి. పలు రంగాల్లో విశేష అనుభవం కలిగిన వ్యక్తులను కలుసుకోవడం, వారి అనుభవాలను తెలుసుకోవడం వెలకట్టలేని జ్ఞాన సంపద. ఆ అనుభవం నాకు పరిపాలనా రంగంలో మెరుగైన మార్పులు, నిర్ణయాలు చేయడానికి; ప్రపంచంలోని వివిధ వ్యవస్థలను శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవడానికి ఉపయోగపడింది.





కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ యశ్వంత్ సిన్హాతో..



జె.డి(యు) అగ్రనేత శరద్‌యాదవ్‌తో..



జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాతో..



కర్ణాటక సిఎంగా పనిచేసిన సిద్ధరామయ్యతో..



ఎజిపి నేతలు బృందావన్ గోస్వామి, హితేన్ గోస్వామిలతో....




నాటి భారత రాష్ట్రపతి డా॥ ఎపిజె అబ్దుల్ కలాంతో..



నాటి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్  గెహ్లోట్‌తో..



నాటి భారత రాష్ట్రపతి డా॥ ఎపిజె అబ్దుల్ కలాంతో..



నాటి నేపాల్ ప్రధాని కోయిరాలకు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ రంగరాజన్,
సిఎం చంద్రబాబునాయుడులతో కలసి సాదర స్వాగతం..



కేంద్రమంత్రి రాంవిలాస్ పాశ్వాన్‌తో..



కేంద్ర హెూంమంత్రి ఎల్.కె. అద్వానీతో..



చంద్రబాబునాయుడు సహా పార్టీ సహచరులతో కలిసి నాటి రాష్ట్ర గవర్నర్ సుర్జీత్‌సింగ్ బర్నాలాకు వినతిపత్రం సమర్పణ



నాటి కేంద్రమంత్రి ఏ.కె.అంటోనితో..



బీజేపీ నేతలు ప్రమోద్ మహాజన్, ఇంద్రసేన్‌రెడ్డి, డా॥లక్ష్మణ్, టీడీపీ సహచరనేత ఎర్రం నాయుడుతో..



పార్టీ సహచరులతో కలసి ప్రధానమంత్రి ఐ.కె.గుజ్రాల్‌తో సమావేశం..



భారత రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌తో



ఆప్త మిత్రుడు, లోక్‌సభ స్పీకర్ జిఎంసి.బాలయోగితో..



పార్లమెంట్ ఆవరణలో ఆచార్య ఎన్‌జీ రంగా విగ్రహావిష్కరణ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి, సహచర నేతలతో..



వియత్నాం దేశ పర్యటన సందర్భంలో భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ దంపతులతో..



నేపాల్ దేశ పర్యావరణ, అటవీశాఖామంత్రి శ్రీమతి కమలా దేవి శర్మతో..

హిందూ దినపత్రిక ఎడిటర్ ఎన్. రామ్‌తో..



సింగపూర్ దేశ ప్రధాని లీ క్వాన్ క్యూ తో..





ఈనాడు దినపత్రిక అధినేత రామోజీరావుతో..

డా॥ వైయస్ రాజశేఖర్ రెడ్డితో






తమిళ నేత డా॥ రాందాస్ తో..




"విజ్ఞానం శక్తినిస్తుంది.
కుల మతవర్గాలతో నిమిత్తం
లేకుండా విద్య జ్ఞానాన్ని అందిస్తుంది.
ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా చుదువుకోవాలి.
అది నా స్వప్నం"

# సామాజిక కార్యక్రమాలలో మమేకం

వ్యక్తిగతంగా సంతృప్తినిచ్చేవి సామాజిక కార్యక్రమాలే. మొదట్నుంచీ సామాజిక కార్యక్రమాలపై నాకు ఆసక్తి ఎక్కువ. మేము మా చిన్నతనంలో ఎదుర్కొన్న ఇబ్బందులు.. ముఖ్యంగా, చదువుకోవడానికి మా తుక్కుగూడ గ్రామంలో ఉన్నత పాఠశాల లేకపోవడం వల్ల మేము నాల్గవ తరగతి చదువుకోవడానికి గ్రామం విడిచి హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చింది. మేము ఎదుర్కొన్న ఇబ్బందులు మరొకరు పడకూడదనే ఉద్దేశంతో.. 'దేవేంద్ర ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుక్కుగూడలో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఒక స్కూల్‌ను ఏర్పాటుచేసి విజయవంతంగా గత దశాబ్దకాలానికి పైగా నిర్వహించడం జరుగుతున్నది. ప్రస్తుతం దేవేంద్ర స్కూల్‌లో దాదాపు 2000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో 3వ వంతు విద్యార్థులకు ఉచితంగా విద్యతోపాటు పుస్తకాలు, దుస్తులు, స్కాలర్‌షిప్‌లు మొదలైనవి కల్పించడం జరుగుతున్నది. నేను రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు.. మా తుక్కుగూడలో రెసిడెన్షియల్ హాస్టల్‌ను ఏర్పాటు చేయడానికి.. నా సొంత ఆస్థి నుంచి 10 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలోనే రెసిడెన్షియల్ హాస్టల్ నిర్మాణం జరిగింది. పేదరికాన్ని, పేదరికం వల్ల ఉత్పన్నమయ్యే అనేక సమస్యలకు పరిష్కారం విద్య మాత్రమే అని నమ్మే నేను మా గ్రామంలో హాస్టల్ ఏర్పాటుచేయించడానికి విలువైన భూమిని అందించి దాని ద్వారా ప్రతియేటా వందలాదిమంది విద్యార్థులు చదువుకోవడానికి దోహదం చేయడం నాకు ఎంతో తృప్తి కలిగిస్తుంది.














**'దేవేంద్ర విద్యాలయ' వార్షికోత్సవం :** వివిధ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం, విద్యార్థుల వందన స్వీకరణ, విద్యార్థులకు సిబ్బందికి సందేశం



‘దేవేంద్ర విద్యాలయ’ను ప్రారంభిస్తున్న దేవేందర్ గౌడ్ మాతృమూర్తి శ్రీమతి సత్తెమ్మ, సోదరుడు డా॥యాదయ్య, ఇతర కుటుంబ సభ్యులతో..











‘దేవేంద్ర విద్యాలయ’ వార్షికోత్సవ వేడుకలు : సావనీర్ ఆవిష్కరణ, చైర్మన్ సందేశం



'ఉద్యమబాట' పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీ వెంకయ్యనాయుడు



దేవేందర్ గౌడ్ నేతృత్వంలోని
'వెనుకబడిన తరగతుల సాధికారత'
సంస్థ కార్యాలయం




'సాధికారత' సంస్థ కార్యాలయంను
ప్రారంభిస్తున్న జేడి(యు)
అధ్యక్షులు శరద్ యాదవ్,
పాల్గొన్న దత్తాత్రేయ, విహెచ్ తదితరులు



'వెనుకబడిన తరగతుల సాధికారత' సంస్థ
ప్రారంభోత్సవ కార్యక్రమంలో
పాల్గొన్న జేడి(యు) అధ్యక్షులు శరద్ యాదవ్,
జస్టిస్ ఈశ్వరయ్య, దత్తాత్రేయ,
విహెచ్ తదితరులు




ప్రతిపక్షనేతగా దేవేందర్ గౌడ్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాల సంకలం రెండు భాగాలను ఆవిష్కరించిన తమిళనాడు గవర్నర్ శ్రీ రోశయ్య, తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్, స్పీకర్ మధుసూధనాచారి, ఏపీ కౌన్సిల్ చైర్మన్ చక్రపాణి, మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి తదితరులు..




బిసిసిఇ తొలి వార్షికోత్సవ సభలో ప్రముఖ హేతువాది డా. వీరమణికి సన్మానం :
పాల్గొన్న జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, విహెచ్, మధు యాష్కీ తదితరులు



బిసిసిఇ బ్రోచర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ ఈశ్వరయ్య, శరద్ యాదవ్, జస్టిస్ ఎంఎన్ రావు, దత్తాత్రేయ, విహెచ్, ప్రొఫెసర్ మురళీ మనోహర్ రావు, పితాని సత్యనారాయణ తదితరులతో దేవేందర్ గౌడ్



“జ్ఞానం, శీలము, కరుణ, ఆచరణ ఎంతో ముఖ్యం..” గౌతమ బుద్ధుడు

# మతం... ఆధ్యాత్మికత

నేను విద్యార్థి దశ నుంచి అనేక మత గ్రంథాలు చదివాను. అందులో అన్ని మతాలకు చెందినవి ఉన్నాయి. దేశ విదేశాలలో ఉన్న కొన్ని ప్రముఖ పుణ్యక్షేత్రాల్ని సందర్శించే అవకాశం నాకు లభించింది. ఆచారాలు, నమ్మకాలు, పూజాదికాలు వేరువేరైనా అన్ని మతాల సారం ఒక్కటేనని నాకు అర్థం అయింది. అన్నిచోట్ల నాకు అనుభవంలోకి వచ్చింది, కన్పించింది ఒక్కటే! మతం అంటే ఓ ఆత్మ జ్ఞానం, ఓ ప్రశాంత స్థితి. ఏ మతమైనా మనిషికి కొన్ని ధర్మాలను తెలుపుతుంది. అవి.. ప్రేమ, ఆప్యాయత, కరుణ, దయాగుణం, సత్యం. సాటి మనుషుల మధ్య సామరస్యం పరస్పర సహకారం పెంపొందటానికి అవి మార్గాలను చూపుతాయి. అన్ని మత గ్రంథాలలో మహానుభావులు ప్రవచించిన 'సత్యం' ఇదే. ప్రపంచంలోని వివిధ మతాలకు చెందిన కొన్ని పుణ్యక్షేత్రాలను సందర్శించినపుడు నాకు గోచరించిన దైవత్వం పరిపూర్ణ మానవత్వమే.

పతి మతం స్వచ్ఛమైనది, విశాలమైనది. మతాలు ఏర్పడిన కాలమాన పరిస్థితుల ప్రకారం ఆ ప్రాంత స్థితిగతులు, పరిసరాల ప్రభావం నాకు కనిపించాయి. అయితే, మనిషిలో ఉండే మితిమీరిన కోరికలు, అర్థంలేని భయాలు ఆధిపత్య ధోరణిని ప్రేరేపించడం వల్లనే కొందరు మతస్వరూపాన్ని మార్చారు. మానవాళి దుఖాన్ని నివారించి వారికి ఆధ్యాత్మిక ఔషధంగా ఉపయోగపడే మతాలను కొందరు తమ స్వలాభానికి, స్వార్థానికి ఆధిపత్యం కోసం వాడుకుంటున్నారు. ఏ మతం పరమార్థమైనా మానవ కళ్యాణమే. మతం.. ఎల్లప్పుడూ మనిషి పురోభివృద్ధికి దోహదం చేయాలే తప్ప అభివృద్ధికి ఆటంకంగా పరిణమించరాదు. మనస్సు నిశ్చలంగా, నిలకడగా ఉంచుకోగలిగి మనిషిగా ఎదిగి  ఆలోచించగలిగితే అన్నీ అర్థం అవుతాయి.

## నేను సందర్శించిన కొన్ని పుణ్య క్షేత్రాలు



సెయింట్. పీటర్స్ బసిలికా – వాటికన్ సిటీ



బాలాజీ టెంపుల్ – తిరుపతి



అజ్మీర్ షరీఫ్ దర్గా – రాజస్థాన్







## నేను సందర్శించిన కొన్ని పుణ్య క్షేత్రాలు

- బాలాజీ టెంపుల్ — తిరుపతి
- శ్రీ భ్రమరాంబ మల్లికార్జున టెంపుల్ — శ్రీశైలం
- లక్ష్మి నరసింహ టెంపుల్ — యాదగిరిగుట్ట
- శివగిరి మట్/శ్రీ నారాయణగురు — కేరళ
- బ్రహ్మాకుమారీస్ ఆశ్రమ్ — మౌంట్అబు, రాజస్థాన్
- భోద్ గయ — బీహార్
- పహాడి షరీఫ్ దర్గా — హైదరాబాద్
- గోల్డెన్ టెంపుల్ — అమృత్సర్
- కురుక్షేత్ర — హర్యానా
- కాశీ విశ్వనాథ్ టెంపుల్ — వారణాసి
- అజ్మీర్ షరీఫ్ దర్గా — రాజస్థాన్
- ద్వారకా టెంపుల్ — గుజరాత్
- మధుర మీనాక్షి టెంపుల్ — మధురై
- రామనాథస్వామి టెంపుల్ — రామేశ్వరం
- సాయిబాబా టెంపుల్ — షిరిడి
- మానసదేవి టెంపుల్ — హరిద్వార్
- సోమనాథ్ జ్యోతిలింగ టెంపుల్ — గుజరాత్
- సూర్య టెంపుల్ — కోణార్క్
- వైట్ హార్స్ టెంపుల్ — చైనా
- వాట్ ప్రా క్యూ (ఎమరాల్డ్ బుద్ధ టెంపుల్) — థాయిలాండ్
- సెయింట్. పీటర్స్ బసిలికా — వాటికన్ సిటి
- మెదక్ కేథడ్రల్ — మెదక్
- విరుపాక్ష టెంపుల్ — హంపి
- త్రయంబకేశ్వర్ టెంపుల్ — నాసిక్
- శబరిమల అయ్యప్ప టెంపుల్ — కేరళ

# నా మాట..



కాలగమనానికి ఎవరితోను ప్రమేయం లేదు. అదొక నిరంతర ప్రవాహం. కాలం ముందుకు సాగుతూనే ఉంటుంది. కాలమాన పరిస్థితులకు అనుగుణ్యంగా తనను తాను తీర్చిదిద్దుకొంటూ సమాజాభివృద్ధిలో మనిషి ఏ విధంగా భాగస్వామ్యం కాగలిగాడన్నదే ముఖ్యం. తన సొంత అభివృద్ధికి, కుటుంబ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ.. దానికి మించిన బాధ్యతలు ప్రతి మనిషికి  ఉంటాయి. ఏ వ్యక్తికి సరిహద్దులు లేవు. ఏ ఒక్కరూ గిరిగీసుకొని బ్రతక్కూడదు. మానవాళి శ్రేయస్సు కొరకు తమ జీవితాల్ని అంకితం చేసిన మహనీయులు అన్ని రంగాల్లో కనిపిస్తారు. మానవాళిని కబళించిన అనేక జబ్బుల్ని నిరోధించడం మొదలుకొని రోదసీ రహస్యాలను చేధించడం మరియు శాస్త్ర, సాంకేతిక రంగాలలో వారు అలుపెరగని పరిశోధనలు సాగిన ఫలితంగానే నేడు సమాజంలో గతంలో ఎన్నడూ ఊహించనటువంటి అభివృద్ధి సాధ్యపడింది. అనేక సౌకర్యాలు సమాజానికి అందుబాటులోకి వచ్చాయి.

ప్రపంచ జానాభాలో 6వ వంతు.. 125 కోట్ల మంది ప్రజలు.. అందులో అధికశాతం యువత ఉండటం భారతదేశానికి ఓ సువర్ణావకాశం. అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తే.. భారతీయుల శక్తి సామర్థ్యాలు దేశానికి, మొత్తంగా ప్రపంచ మానవాళికి ఉపయోగపడగలవు. గతంలో భారతదేశం పారిశ్రామిక విప్లవాన్ని అందిపుచ్చుకోలేక అభివృద్ధిలో ఎంతో వెనుకబడింది. ఇపుడు అందుబాటులో ఉన్న సాంకేతిక విప్లవాన్ని  సద్వినియోగం చేసుకోవాలి. వీటి ప్రయోజనాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలి. దేశంలో అపారంగా  సంపద సృష్టి జరుగుతున్నది. అయితే, సృష్టించబడుతున్న సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల ధనిక, పేదల మధ్య అంతరం అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా.. పేదరిక నిర్మూలన ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ఇది మంచిది కాదు. దీనివల్ల భవిష్యత్తులో అనేక సామాజిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. సమ్మిళిత ఆర్థికాభివృద్ధి (ఇన్‌క్లూజివ్‌గ్రోత్)కి దోహదం చేసే విధానాల్ని అమలు చేస్తేనే.. ఆర్థిక అసమానతలు తగ్గుతాయి.

అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన భారతదేశంలో వ్యవస్థాగతమైన లోపాలు అనేకం ఉన్నాయి. నిరక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం, ఉపాధిలేమి వంటి సమస్యల్ని పరిష్కరించే సమర్థవంతమైన విధానాలు, ప్రణాళికలు గతంలో అరకొరగానే అమలు జరిగాయి. ప్రజల తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు తదితర పాధాన్యతలను ఏర్పచుకోవడంలో లోపభూయిష్టమైన కార్యాచరణ వల్ల సమస్యలు అంతకంతకూ పెరిగాయి. పేదలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యసేవలు, ఉపాధికల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత తగ్గింది. మానవీయకోణంలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గంలో కాకుండా ప్రజలను ఓటర్లుగా పరిగణిస్తూ ఓట్లురాల్చే కార్యక్రమాలకు, వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకొనే పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రాజకీయ వ్యవస్థను కొన్ని రాజకీయ పార్టీలు, కుటుంబాలు శాసించే స్థాయికి చేరి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నాయి. కులాన్ని, మతాన్ని ఉపయోగించుకోవడానికి, రకరకాల సెంటిమెంట్లను ప్రేరేపించడానికి రాజకీయ పార్టీలు ఏమాత్రం సంకోచించడం లేదు. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు రాజకీయ పార్టీలు తిలోదకాలు ఇస్తున్నాయి. మన ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు ఉండటం వల్ల.. ఎన్నికల సమయంలో ఆ ఓట్లను కొల్లగొట్టడానికి ఆచరణ సాధ్యంకాని హామీలను ఇవ్వడం; డబ్బులు, మద్యం పంచడం; భయపెట్టడం, ప్రలోభపెట్టడం మొదలైన అరాచక విధానాలకు దిగజారడం సర్వసాధారణంగా మారింది. ఒకసారి అధికారంలోకి వచ్చాక, ప్రజలకు చెందాల్సిన వనరులపై వివిధ మార్గాల ద్వారా ఆధిపత్యం వహిస్తున్నారు. ఎన్నికల్లో తాము చేసిన ఖర్చుకు ఎన్నో రెట్లు రాబట్టుకొనే మార్గాలను అన్వేషిస్తున్నారు. రాజకీయ పార్టీల ఎజెండా మొత్తం ఎన్నికల చుట్టూనే తిరుగుతున్నది. కార్పొరేట్ శక్తులు రాజకీయ పార్టీలను, రాజకీయ వ్యవస్థలను తమ కనుసన్నల్లో నడిపిస్తూ, వాటిని శాసించే స్థాయికి ఎదిగాయి. ఒకప్పుడు కొన్ని రాజకీయ పార్టీలకు సిద్ధాంతకర్తలు వెన్నుదన్నుగా నిలిచే పరిస్థితి ఉంటే, నేడు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చే వారే పెద్దదిక్కుగా తయారయ్యారు. అగ్రకులాల వారితోను, సంపన్నులతోను చట్టసభలు నిండిపోతున్నాయి. ఏ ఒక్క కులం కూడా పాలక వర్గంగా మారకూడదు, ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు ఇది విరుద్ధం. కానీ, వేలాది కులాలున్న మన బహుళ సమాజంలో సామాజికన్యాయం చేయాలన్న కనీస ఆలోచన కొన్ని రాజకీయ పార్టీలలో కనిపించడం లేదు. ఈ విపరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాల్ని దెబ్బతీస్తున్నాయి. ఎన్నికలలో డబ్బుకు ప్రాధాన్యత లేకుండా చేయాలి. రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంచేందుకు, వాటి కార్యకలాపాలపై పారదర్శకత తేవడానికి 'ఎన్నికల కమిషన్' వంటి వ్యవస్థలు నడుం బిగించాలి, సంస్కరణలు తేవాలి. ఇది ప్రజాస్వామ్య మనుగడకు అత్యంత కీలకం.

ప్రపంచంలోని పలు దేశాలలో పర్యటించి అక్కడి స్థితిగతులను పరిశీలించే అవకాశం నాకు లభించింది. అనేక దేశాలతో పోల్చితే మన దేశంలో పుష్కలమైన సహజ సంపద ఉంది. విలువైన నదీ జలాల్ని, అడవుల్ని, ఖనిజాల్ని, సారవంతమైన భూముల్ని ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించగలిగితే.. పేదరికం అన్నది ఈ దేశం దరిదాపుల్లోక్కూడా రాదు. మనతోపాటు కొంచెం అటుఇటుగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు.. ప్రతికూల పరిస్థితులను విజయవంతంగా అధిగమించి అభివృద్ధిపథంలో వడివడిగా ముందుకు సాగాయి. కానీ, మన దేశం మాత్రం అభివృద్ధి చెందాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ముఖ్యంగా మానవ వనరులను సద్వినియోగ పర్చుకోవడంలో మనం వెనుకబడ్డాం. అలాగే, అధికార, వనరుల వికేంద్రీకరణ జరిగాల్సిన అవసరం ఉంది. స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయాలి. అప్పుడే అభివృద్ధి క్రిందిస్థాయి నుండి మొదలవుతుంది. గాంధీజీ ప్రవచించిన గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుంది.

దేశ జనాభాలో ఇప్పటికీ 60% మంది గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. అందులో ఎక్కువ మంది వ్యవసాయం మీద, చేతివృత్తుల మీద ఆధారపడుతున్నారు. ఆహార ధాన్యాల కొరకు దిగుమతులపై ఆధారపడకుండా ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నీటి వనరులను సద్వినియోగపర్చుకొని వ్యవసాయరంగంలో స్వయం సమృద్ధి సాధించాలి. ముఖ్యంగా రైతుల ఆదాయం గణనీయంగా పెరగాలి. చేతి వృత్తులను ఆధునీకరించి.. వారి కుటుంబాల పిల్లలకు

ఉన్నత విద్యావకాశాలు కల్పించాలి. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేకపోవడం ఇంకా అనేక ఇతర కారణాల మూలంగా దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతున్నది. దీనివల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటువంటి సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారమార్గాల్ని అమలు చేయాలి.

జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలను ప్రోత్సహించాలి, అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. చాలా దేశాల్లో లింగవివక్ష లేదు. కానీ, మన దేశంలో మాత్రం జనాభాలో 50%గా ఉన్న మహిళలకు సమాన అవకాశాలు ఎన్నడూ కల్పించలేదు. శతాబ్దాలపాటు కట్టుబాట్లు, ఆచారాల పేరుతో అన్ని రంగాలకూ దూరంగా పెట్టి అన్యాయం చేశారు, అణగదొక్కారు. ఇప్పటికీ దేశంలో మహిళలకు తీరని అన్యాయం జరుగుతున్నది. వారి శక్తిసామర్థ్యాలకు తగిన ప్రతిఫలాన్ని సమాజం పొందలేకపోతోంది. మహిళల భాగస్వామ్యం లేకుండా భారత్ అగ్రస్థానం చేరుకోలేదన్నది వాస్తవం. ఈ పరిస్థితి మారాలి. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలి. మహిళలకు స్వేచ్ఛ అవసరం. చేసే వృత్తికి అనువైన దుస్తులు ధరించడం మొదలుకొని.. నచ్చిన రంగాలలో పనిచేసే అవకాశాలను ఎంచుకొనే స్వేచ్ఛ వారికి ఇవ్వాలి. మహిళా సాధికారత కొరకు సమాజం సంపూర్ణంగా కృషి చేయాలి.

భారతదేశంలోని చాతుర్వర్ణ వ్యవస్థకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. దానివల్ల సమాజానికి అపార నష్టం వాటిల్లింది. అయితే, ఇప్పుడిప్పుడే దాని ప్రభావం తగ్గుతున్నప్పటికీ.. దేశంలో అమలవుతున్న అస్తవ్యస్థ విద్యావిధానం వల్ల మరోరూపంలో సమాజంలో అంతరాలు పెరుగుతున్నాయి. సంపన్నులకు మాత్రమే అందుబాటులో ఉన్న విద్యాసంస్థలు; ఎగువ తరగతి పిల్లలు వెళుతున్న విద్యాసంస్థలు; మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి పిల్లలు వెళుతున్న విద్యాసంస్థల మధ్య మౌలిక సదుపాయాల్లో, విద్యా ప్రమాణాల్లో ఎంతో అంతరం ఉంది. ఇక.. పేదలు, నిరుపేదల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు సైతం వెళ్లే పరిస్థితి లేదు. దీనివల్ల సమాజంలో యువత ఆలోచనల్లోనే ఎంతో వ్యత్యాసం ఏర్పడుతున్నది. సమాజంలో వివిధ వర్గాల మధ్య కనిపించని అడ్డుగోడలు ఏర్పడతాయి. అందరికీ సమానమైన విద్య అందుబాటులోకి వస్తే.. ఒకే సమాజంలో భిన్న ప్రపంచాలు ఏర్పడవు. విద్యను వ్యాపారంగా మార్చకూడదు. అభివృద్ధి చెందిన దేశాలలో అమలు జరుగుతున్న విద్యావిధానాన్ని మనం స్వీకరించాలి. అదేవిధంగా.. వైద్య సదుపాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి రావాలి. ఏ ఒక్కరూ తమ దగ్గర డబ్బులేని కారణంగా చికిత్స చేయించుకోలేని దుస్థితి ఉండకూడదు. ఆధునిక వైద్యం పొందడం అందరికీ హక్కు కావాలి.



న్యాయవ్యవస్థ పట్ల ప్రజల నమ్మకం పెరగాలి. వేగంగా నాణ్యతతో కూడిన న్యాయవ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి రావాలి. చట్టాలు పటిష్టంగా అమలు జరగాలి. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా రాజకీయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థలు ఒకదానికొకటి సమన్వయంతో సమాజ అవసరాలకు ఉపయోగపడేవిధంగా పనిచేయగలగాలి. కాలానుగుణంగా అన్ని వ్యవస్థలను మెరుగుపర్చుకోవడం, ఆధునీకరించడం, ప్రజా ప్రయోజనాలకు, వారి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని వ్యవస్థల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. కులం, మతం, వర్గం వంటి సంకుచిత ధోరణులను, మూఢనమ్మకాలను వదిలిపెట్టి ప్రజలు వివేకంతో, విశాల దృక్పథంతో ఆలోచించాలి.

గతంలో మొదలుపెట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా.. మౌలిక వసతుల కల్పన వల్ల, ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు స్థానిక ప్రభుత్వాలకు కూడా ఇటీవలికాలంలో ఇబ్బడిముబ్బడిగా ఆదాయం సమకూరుతున్నది. ఆర్థిక వనరులను పొదుపుగా ప్రాధాన్యత క్రమంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. అందుబాటులోకి వచ్చిన ఆర్థిక వనరుల్ని దూరదృష్టితో నిజాయితీగా, నిస్వార్థంగా మానవీయ కోణంలో ఉపయోగించుకోగలిగితే.. సమాజంలోని పేదలు, బడుగు బలహీనవర్గాల జీవితాలు మెరుగుపడానికి ఎంతో ఆస్కారం ఉంది. అప్పుడే పరిపాలనలో, అభివృద్ధిలో ఇంక్లూజివ్ గ్రోత్ (సమ్మిళిత వృద్ధి) కనపడుతుంది. అభివృద్ధితోపాటు కొన్ని కొత్తకొత్త సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కానీ, వాటిని పరిష్కరించుకోగలగాలి. జీవన శైలిలో మార్పుల వల్ల ఇటీవల ఆరోగ్యపరమైన సమస్యలు కూడా పెరుగుతున్నాయి. చిన్ననాటి నుండి ఇప్పటివరకు నేను నడక, సైక్లింగ్, యోగా వంటివి అలవాటు చేసుకున్నాను. ఇటీవల నాకు కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చినప్పటికీ.. వాటిని ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమించగలిగాను. అందరూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది.

సాంకేతిక విప్లవం కారణంగా నేడు యావత్ ప్రపంచం ఓ కుగ్రామంగా మారిపోయింది. ప్రపంచీకరణ, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వ్యవస్థల అనుసంధానం తదితర మార్పుల ఫలితంగా గతంలో లేనటువంటి పలు అవకాశాలు లభిస్తున్నాయి. దేశంలో అన్ని మతాల వారు సామరస్యంతో పరస్పర సహకారంతో ముందుకుసాగాలి. శాంతికోసం పాటు పడాలి. సమీప భవిష్యత్తులో పేదరికంలేని, ఆర్థిక అంతరాలులేని అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమసమాజ నిర్మాణం జరగాలని, ప్రజాస్వామిక వ్యవస్థలు బలోపేతం చేస్తూ ప్రజలే పాలకులు కావాలన్నది నా కోరిక. ఈ బాధ్యతలను ప్రజలు తప్పక స్వీకరిస్తారన్న విశ్వాసం నాకుంది. ప్రజాస్వామ్యంలో పరిష్కార కర్తలు మరెవరోకాదు.. ప్రజలే!

(టి. దేవేందర్ గౌడ్)



నా రాజకీయ,వ్యక్తిగత జీవితంలో నాకు చేదోడువాదోడుగా ఉంటూ
అనేక సంవత్సరాలుగా నాతోపాటు ప్రయాణం చేస్తున్న సిబ్బంది.



పొలిటికల్ ఎనలిస్ట్ విక్రమ్ పూల



వ్యక్తిగత కార్యదర్శి సూదగాని హరిశంకర్



వ్యక్తిగత కార్యదర్శి రాచమల్ల ప్రకాష్



వ్యక్తిగత సహాయకుడు పాండు



వ్యక్తిగత వంటమనిషి పరశురామ్



వ్యక్తిగత సహాయకుడు సుదర్శన్



‘మై జర్నీ’ కి సూచనలు.. విజయేందర్‌తో..


**మై జర్నీ - తూళ్ల దేవేందర్ గౌడ్**

తొలి ప్రచురణ - సెప్టెంబర్, 2018

**కూర్పు మరియు ముద్రణ**

తూళ్ల విజయేందర్ గౌడ్

**రచనా సహకారం**

విక్రమ్ పూల

**డిజైన్**

డీకోడ్ క్రియేటివ్ సొల్యూషన్స్

**ఫోటో కర్టసి**

ఈనాడు దినపత్రిక
బండారు భాస్కర్

**ప్రింటింగ్**

ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్,
హైదరాబాద్.



**సర్వహక్కులు**

తూళ్ల విజయేందర్ గౌడ్
డోర్ నెం.8-4, తుక్కుగూడ గ్రామం,
మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా - 501359

ఇందులోని డిజైన్లు, ఫోటోలు,
అంశాలను ముందస్తు అనుమతి లేకుండా
ఏవిధంగానూ ఉపయోగించరాదు.

ప్రతులు అమ్మకానికి కాదు.



"స్వేచ్ఛతో జీవించాలి"

మార్చి 18, 1953న రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో శ్రీ సాయన్న గౌడ్, శ్రీమతి సత్తెమ్మ దంపతులకు జన్మించిన టి. దేవేందర్‌గౌడ్ ధర్మవంత్ కాలేజీ ప్రెసిడెంట్‌గా విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని 'బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్' నుంచి పట్టా పుచ్చుకున్నారు. సామాజిక సమస్యలపై లోతైన అధ్యయనం, సమకాలీన రాజకీయాలపై సమగ్ర అవగాహన కలిగిన దేవేందర్‌గౌడ్ మంచి వ్యక్తిగా, వక్తగా, మేధావిగా పేరుతెచ్చుకున్నారు. బడుగుబలహీన వర్గాలు, పేదల అభ్యున్నతి కోసం కృషి సల్పారు. 1988-1993 మధ్యకాలంలో రంగారెడ్డిజిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్రంలోని జిల్లా పరిషత్ చైర్మన్‌ల కన్వీనర్‌గా స్థానిక సంస్థల బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. తదుపరి 1994,1999, 2004లలో వరుసగా 3 సార్లు శాసనసభ్యునిగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రాష్ట్ర క్యాబినెట్‌లలో వెనుకబడిన కులాల సంక్షేమం, ప్రొహిబిషన్ - ఎక్సైజ్, కోఆపరేటివ్; రెవెన్యూ మరియు పునరావాసం; హోం మరియు సినిమాటోగ్రఫీ శాఖలను 10 సంవత్సరాల పాటు సమర్థవంతంగా నిర్వహించారు. ఆ సమయంలో పలు క్యాబినెట్ సబ్ కమిటీలకు చైర్మన్‌గా, సభ్యునిగా ఉన్నారు. ముఖ్యంగా పరిపాలన సంస్కరణల కమిటీకి అధ్యక్షునిగా ఉండి, పరిపాలనలో అనేక సంస్కరణలకు మార్పులకు నాంది పలికారు. 2004-2009 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలుగుదేశంపార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ లీడర్‌గా వ్యవహరించి... ప్రజా సమస్యలను సూటిగా, స్పష్టంగా లేవనెత్తి అందరి ప్రశంసలు అందుకొన్నారు. '2012 మే' లో శ్రీ దేవేందర్‌గౌడ్ రాజ్యసభకు ఎన్నికయ్యారు.